ప్రజాశక్తి
మంగళవారం 1 జులై 2025 5 అనంతపురం

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర వినోద్‌కుమార్

# అనంతకు తాడిపత్రి హీట్

## జిల్లా ఎస్పీకి వైసిపి వినతిపత్రం - నేడు అనంతలో ప్రభాకర్‌రెడ్డి మీడియా సమావేశం

**ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి**

తాడిపత్రిలో రాజకీయ వేడి అనంతపురాన్ని తాకుతోంది. వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి తాడిపత్రి పట్టణంలోకి అనుమతించకపోవడంపై వైసిపి జిల్లా నాయకులు సోమవారం నాడు ఎస్పీ జగదీశ్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. దీనికి ప్రతిగా జెసి.ప్రభాకర్‌రెడ్డి మంగళవారం నాడు అనంతపురం నగరంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. ఇద్దరి మధ్య మాటల యుద్ధం తారా స్థాయికి చేరుతోంది. జిల్లా ఎస్పీవి వినతిపత్రం ఇచ్చిన తరువాత పెద్దారెడ్డి బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. ఎవరు ఏమి చేసామన్న దానిపై నేరుగా తనతో చర్చకు రావాలని జెసి.ప్రభాకర్‌రెడ్డికి సవాల్ విసిరారు. మున్సిపల్ ఛైర్మన్ చెబితే తమను అడ్డుకుంటారా అంటూ వైసిపి నాయకులు విమర్శిస్తున్నారు. ఈ విమర్శలకు జెసి.ప్రభాకర్‌రెడ్డి మంగళవారం నిర్వహించే విలేకరుల సమావేశంలో ఏ రకంగా స్పందిస్తారన్నది చూడాల్సి ఉంది.

అనంతలో విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

**సిఐ గన్ ఎక్కుపెట్టారంటూ ఆరోపణలు**

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని సోమవారం నాడు తాడిపత్రి ఇంటి నుంచి బయటకు పంపించే సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై వైసిపి నాయకులు మండిపడుతున్నారు. పెద్దారెడ్డి వెంట వైసిపి నాయకులు రావొద్దంటూ సిఐ సాయిప్రసాద్ తన వద్దనున్న సర్వీసు రివాల్వర్‌ను ఎక్కుపెట్టారంటూ ఆరోపించడమే కాకుండా వారు తీసిన వీడియోను సోషియల్ మీడియాలో పెట్టడం చర్చనీయాంశం అవుతోంది. పోలీసులు మాత్రం దాన్ని బెదిరించేందుకు పెట్టలేదని, చేతులు మార్చుకునే సమయంలో తీసిన వీడియా అని సమర్థించుకుంటూ ఉండటం గమనార్హం

**వెనక్కు తగ్గమంటున్న ఇద్దరు**

వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్‌రెడ్డిలు ఇద్దరిలో ఎవరూ వెనక్కు తగ్గమంటున్నారు. తాడిపత్రిలోకి అడుగు పెట్టి తీరుతానంటూ పెద్దారెడ్డి సవాల్ విసురుతుండగా, వస్తే అంతుచూస్తామంటూ ప్రభాకర్‌రెడ్డి హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఆయనకు మద్దతుగా వచ్చిన వారినీ వదలబోమని హెచ్చరిస్తున్నారు. ఈ ఇద్దరి మధ్య ఏడాది కాలంగా తాడిపత్రిలో ఘర్షణ వాతావరణమే నెలకొంది. ఈ నేపథ్యంలో పెద్దారెడ్డి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తగిన భద్రతతో తాడిపత్రిలో అనుమతించాలని కోర్టు ఆదేశించింది. ఈ ఉత్తర్వుల మేరకు తాను తాడిపత్రిలోకి వెలుతానని పెద్దారెడ్డి రెండు, మూడు నెలలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కాని పోలీసులు వివిధ కారణాలతో వాయిదాలు వేస్తూ వస్తున్నారు. దీనిపై కంటెప్టుకు కూడా పెద్దారెడ్డి వెళ్లారు. ఈ క్రమంలోనే పోలీసులకు సమాచారం లేకుండానే సోమవారం తాడిపత్రిలోకి వెళ్లారు. పోలీసులు మాత్రం ఇక్కడికి వస్తే జెసి వర్గీయుల నుంచి దాడి జరిగే అవకాశముందన్న ఉద్ధేశంతో పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి వెళ్లే విషయంలో వాయిదాలు వేస్తూ వస్తున్నట్టు సమాచారం. వైసిపి నాయకులు మాత్రం సొంత ఇంటికి అనుమతించాలని కోరుతున్నారు. ఇద్దరి మధ్య ఏమి జరుగుతుందో ఉత్కంఠ ప్రజల్లో నెలకొంది.

# పిజిఆర్ఎస్‌కు 660 అర్జీలు

◆ వినతులను పరిశీలించి పరిష్కరించండి

◆ కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో వివిధ సమస్యలపై ప్రజలు 660 అర్జీలను అందజేశారు. కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్, డిఆర్ఒ మాలోల, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, ఆనంద్, జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ తదితర జిల్లా అధికారులు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో ప్రజలు అందజేసిన సమస్యల పరిష్కారంపై సంబంధిత అధికారులు స్పందించాలన్నారు. వెంటనే సమస్యను గుర్తించి దానికి పరిష్కారం మార్గం చూపించాలని తెలియజేశారు.

సచివాలయ సిబ్బందికి నిర్వహిస్తున్న కౌన్సిలింగ్ ప్రాంతంలో తాగు నీరు, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. కౌన్సిలింగ్ నిర్వహణలో ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. పింఛన్లు, రేషన్ పంపిణీ ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చేపట్టాలని సూచించారు.

జులై 1 నుంచి నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా డెంగీ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ డెంగీ మాసోత్సవాల పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు డెంగి బారిన పడకుండా చూడవలసిన బాధ్యత వైద్య ఆరోగ్య సిబ్బందిపై ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా నివారణ అధికారి ఓబులు, ఆరోగ్య విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.

# 'దుర్గం'లో తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

## అంబేద్కర్ సర్కిల్‌లో ఖాళీ బిందెలతో ధర్నా - ఆర్డీవో కార్యాలయం ముట్టడి

**ప్రజాశక్తి-కళ్యాణదుర్గంటౌన్**

కళ్యాణదుర్గం పట్టణంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మహిళలు చేపడుతున్న ఆందోళనలు ఆగడం లేదు. గత వారం స్థానిక టీ సర్కిల్‌లో ధర్నా చేయగా సోమవారం వందలాది మంది మహిళలు మరోసారి అంబేద్కర్ సర్కిల్‌లో రాస్తారోకో చేపట్టారు. ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. వీరికి సిపిఐ తాలుకా కార్యదర్శి గోపాల్, నాయకులు ఓంకార్, బుడేన్, ఎఐఎస్ఎఫ్ హనుమంతరాయుడ మద్దతు తెలిపారు. సుమారు గంటకు పైగా ధర్నా చేయడంతో రాకపోకలు స్తంభించాయి. పార్వతీనగర్, మారెంపల్లి, ఎస్సీ కాలనీ, కుమ్మర వీధి, తదితర ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీరే కాదు కనీస అవసరాలకూ నీరందక ఇబ్బంది పడుతున్నా ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. మున్సిపాలిటీ నీటి ట్యాంకులు వచ్చినా సంబంధిత సిబ్బంది బడాబాబులకే నీరు వదులుతున్నారని, సాధారణ ప్రజల నుంచి డబ్బులు గుంజుతున్నారని వాపోయారు. 3 నెలలుగా నీరందకపోతే కనీస అవసరాలు ఎలా తీర్చుకోవాలని నిలదీశారు.

అంబేద్కర్ విగ్రమం వద్ద ఖాళీ బిందెలతో నిరసన కళ్యాణదుర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలు

విషయం తెలిసిన వెంటనే సిఐ యువరాజు సంఘటనా స్థలానికి చేరుకుని ధర్నాను విరమింప చేయించేందుకు యత్నించినా వారు ససేమీరా అన్నారు. ఎంత సేపటికీ అధికారులు అక్కడికి రాకపోవడంతో మహిళలు, నాయకులు ఖాళీ బిందెలతో ప్రదర్శనగా ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. తాగునీటి సమస్య, శ్రీరామిరెడ్డి తాగునీటి నిర్వహణ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై ఆర్డీవో వసంతబాబు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణభార్గవ్‌లను నిలదీశారు. సమస్య పరిష్కారం కాకపోతే ప్రజావేదికను ముట్టడిస్తామని హెచ్చరించారు. స్పందించిన ఆర్డీవో, కమిషనర్ రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

## పూర్తిస్థాయిలో అందని విద్యాసామగ్రి

**ప్రజాశక్తి-బొమ్మనహాల్**

మండలంలోని నేమకల్లు గ్రామ ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5 వరకూ తరగతులు నిర్వహిస్తున్నారు. 250 మంది విద్యార్థులు ఉండగా నలుగురు ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. అయితే ఈ పాఠశాలలో చాలా మంది విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాలు, విద్యామిత్ర కిట్లు పంపిణీ చేయలేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఇదే విషయమై ఓ విద్యార్థిని తండ్రి హనుమంతు మాట్లాడుతూ 5వ తరగతి చదువున్న తన కూతురికి ఒకే ఒక్క పాఠ్య పుస్తకం తప్ప నోటు పుస్తకాలు, యూనిఫారం, బ్యాగు, బూట్లు, మరే ఇతర విద్యాసామగ్రి ఇవ్వలేదని మండిపడ్డారు. తన కూతురు 1వ తరగతి నుంచి ఇదే పాఠశాలలో చదువుతున్నా ఒకే ఒక్క పాఠ్య పుస్తకం ఇవ్వడం ఏంటని ఇన్‌ఛార్జి హెచ్ఎం నిలదీశారు. స్పందించిన ఉపాధ్యాయులు తమకు ఈ విషయాలు ఏవీ తెలియవు.. హెచ్ఎం సెలవులో ఉన్నారని సమాధానం ఇచ్చారు. ఇదే విషయంపై ఎంఇఒ వీరన్నను వివరణ కోరగా తక్కువ వచ్చిన విద్యార్థుల కోసం ఇప్పటికే ఇండెంట్ పంపాం. వచ్చిన తర్వాత అందరికీ అన్నీ సమకూరుస్తామని తెలిపారు.

## ఈవోఆర్డీ గూడెన్న ఉద్యోగ విరమణ

గూడెన్నను సత్కరిస్తున్న ప్రజాప్రతనిధులు, అధికారులు

**ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్**

కంబదూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈవోఆర్డీగా (ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా) పనిచేస్తున్న గూడెన్న సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. దీంతో కార్యాలయంలో ఎంపిడిఒ సూర్యనారాయణ అధ్యక్షతన గూడెన్నను కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది సన్మానించారు. ఎంపిపి కురుబ లక్ష్మీదేవమ్మ ముఖ్య అతిథిగా హాజరై గూడెన్నను పూలమాల, శాలువాతో సత్కరించారు. కార్యమ్రకంలో భీమేశ్, గంగాధర్, వినియోగదారుల సంఘం రాష్ట్ర నాయకులు చల్లా కిషోర్, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులపై ఎందుకింత నిర్లక్ష్యం

◆ తాగునీటి సరఫరా కార్మికుల పెండింగ్ వేతనాలు, పిఎఫ్ బకాయిలు చెల్లించాలి

◆ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్

◆ కలెక్టరేట్ వద్ద ధర్నా

కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న తాగునీటి సరఫరా కార్మికులు

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

పెండింగ్ వేతనాలు, పిఎఫ్ బకాయిలు చెల్లించాలని కోరుతూ శ్రీరామ్ రెడ్డి తాగునీటి సరఫరా కార్మికులు 85వ రోజులుగా సమ్మె చేస్తున్నా, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎందుకింత నిర్లక్ష్యం చేస్తోందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ ప్రశ్నించారు. వేతనాలు, పిఎఫ్ సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో తాగునీటి సరఫరా కార్మికులు సోమవారం ఉదయం కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాగేంద్రకుమార్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ఉదాసీన వైఖరి సరికాదన్నారు. కార్మికుల బకాయి వేతనాల కోసం ప్రతి 4 నెలలకు ఒక్కసారి ఆందోళనలు, సమ్మె చేయాల్సిన పరిస్థితిని ప్రభుత్వం సృష్టిస్తోందన్నారు. మూడు నెలలుగా సమ్మె చేస్తున్నా కార్మికుల గురించి అధికారులు, ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. పిఎబిఆర్ నుంచి హిందూపురం వరకు ట్రంక్ లైన్ కార్మికులకు 6 నెలల జీతాలు, 26 నెలల పిఎఫ్, ఫేస్-4 కళ్యాణదుర్గం, రాయదుర్గం, మడకశిర కార్మికులకు 2 నెలల జీతాలు, 18 నెలల పిఎఫ్, మడకశిర కార్మికులకు 3 నెలల జీతాలు, 36 నెలల పిఎఫ్, హిందూపురం కార్మికులకు 16 నెలల జీతాలు, 16 నెలల పిఎఫ్ బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. తక్షణం అధికారులు స్పందించి ఈ నగదును కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మికుల ఆందోళనకు ఆటో, మున్సిపల్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కార్మికులు, హమాలీలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గోపాల్, ముర్తుజ, వెంకట్ నారాయణ, శ్రీనివాసులు, తిరుమలేష్, ఎర్రిస్వామి, లక్ష్మీనరసింహా, వరలక్ష్మి, ప్రసాద్, నాగరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

**కలెక్టర్ ప్రకటనలో వాస్తవం పాక్షికమే : జి.ఓబులు**

తాగునీటి సరఫరా కార్మికుల వేతనాలు, పిఎఫ్ చెల్లింపులకు సంబంధించి సోమవారం నాడు కలెక్టర్ వినోద్‌కుమార్ విడుదల చేసిన ప్రకటనలో వాస్తవం పాక్షికం మాత్రమే అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు తెలిపారు. కార్మికులకు బకాయి జీతాలు, పిఎఫ్ అందలేదన్నారు. దీనిపై కార్మిక, పీఎఫ్ అధికారులు, ఇద్దరు జర్నలిస్టులు, ఆర్డీవోతో విచారణ కమిటీ వేసి విచారణ చేస్తే కార్మికుల ఇబ్బందులు వెలుగులోకి వస్తాయన్నారు. కలెక్టర్ విడుదల చేసిన ప్రకటనలో ఇప్పటికే కార్మికులకు నిధులు ఇచ్చామని, ఇంకా కొన్ని నిధులు వస్తాయన్నట్టుగా తెలిపారన్నారు. ఇది వాస్తవం కాదన్నారు. ఇప్పటికీ ఫేస్ 1 పీఏబీఆర్ నుంచి కళ్యాణదుర్గం, రాయదుర్గం, మడకశిర, హిందూపురం వరకు ట్రంక్ లైను కార్మికులకు ఆరు నెలల జీతాలు, 26 నెలల పిఎఫ్ బకాయి ఉందన్నారు. కలెక్టర్ చెప్పినట్లు డబ్బులు విడుదల అయివుంటే ఎందుకు కార్మికుల ఖాతాలో వేయలేదని ప్రశ్నించారు. ఫేస్-4 కార్మికుల కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాల్లో 2023 నవంబర్ జీతం 2024 డిసెంబర్ జీతం, 18 నెల పిఎఫ్ చెల్లించాల్సి ఉందన్నారు. బెలుగుప్ప కార్మికులకు 9 నెలల జీతాలు, 40నెలల పిఎఫ్ బకాయిలు ఉన్నాయన్నారు. మడకశిర కార్మికులకు మూడు నెలల జీతాలు, 36 నెల పిఎఫ్ బకాయి ఉందన్నారు. హిందూపురం కార్మికులకు 15 నెలల జీతాలు, 15 నెలల పిఎఫ్ బకాయిలు ఉన్నాయన్నారు. వీటికి సంబంధించిన చెల్లింపులు చాల పాక్షికంగా ఉన్నాయన్నారు. కార్మికుల బకాయి వేతనాలు, పిఎఫ్ చెల్లించే వరకు సమ్మె కొనసాగుతుందని తెలియజేశారు.

## ఎఫ్ఎసి ఎస్ఇగా షాకీర్ హుస్సేన్

**అనంతపురం కార్పొరేషన్ :** అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా షాకీర్‌హుస్సేన్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం పని చేస్తున్న సూపరింటెండెంట్ ఇంజినీర్ బి.చంద్రశేఖర్ పదవీ విరమణ చేయటంతో ఆయన స్థానంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పని చేస్తున్న షాకీర్ హుస్సేన్‌కు బాధ్యతలు అప్పగించారు.

## పిహెచ్‌సి, కెజిబివి తనిఖీ

**ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్**

కంబదూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయను సోమవారం ఎంపిపి కురుబ లక్ష్మీదేవమ్మ తనిఖీ చేశారు. ముందుగా ఆమె పిహెచ్‌సికి వెళ్లారు. వైద్యులు, సిబ్బంది పని వేళల్లో నిత్యం అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారి డాక్టర్ ఆసియాకు సూచించారు. అనంతరం కెజిబివిని సందర్శించి మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎస్ఒ రూపాను ఆదేశించారు.

## నేడు వైసిపి విస్తృతస్థాయి సమావేశం

**ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్**

పట్టణంలోని వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్య తెలిపారు. స్థానిక ముదిగల్లు బైపాస్‌లోని శ్రీనివాస కళ్యాణ మండపంలో సోమవారం ఆయన మున్సిపల్ ఛైర్మన్ రాజ్‌కుమార్, మండల కన్వీనర్ గోళ్ల సూరి, ఇతర నాయకులతో సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా కన్వీనర్లు, పార్టీ వివిధ విభాగాల నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు అధిక సంఖ్యలో సమావేశానికి హాజరయ్యేలా చూడాలని దిశా నిర్దేశం చేశారు.

## జిల్లాజైలులో ఖైదీలకు క్షయపై అవగాహన

**బుక్కరాయసముద్రం :** ప్రధానమంత్రి క్షయ విముక్తి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా జైలులో దాదాపు 176 మంది ఖైదీలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. వీరిలో 18 మంది గళ్ల నమూనాలను వ్యాధి నిర్ధారణ కోసం జిల్లా క్షయ నివారణా కేంద్రానికి పంపారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు వసంతకుమార్, నాగరాజ, చంద్రమోహన్, క్షయ వ్యాధి నివారణ సిబ్బంది శ్రావణి, నాగమణి, శ్రీనివాసరెడ్డి, నిర్మల, లెప్రసీ కోఆర్డినేటర్ రాజు, జిల్లా జైలు ల్యాబ్ టెక్నీషియన్ రమణారెడ్డి, ఆరోగ్య సిబ్బంది జయంతి, రమాదేవి, మొబైల్ ఐసిటిసి సిబ్బంది రాజగోపాల్, నరేంద్ర పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఉపేక్షించం

## అధికారుల వైఖరిపై కౌన్సిలర్ లావణ్య ఆగ్రహం

మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు

**ప్రజాశక్తి-రాయదుర్గం**

పురపాలక సంఘం పరిధిలో వివిధ కాలనీలు, లేఅవుట్లలో ప్రభుత్వ రిజర్వ్ స్థలాలను ఆక్రమించినా, అక్రమ కట్టడాలు, నిర్మాణాలు చేపట్టినా ఉపేక్షించేది లేదని తహశీల్దార్ నాగరాజు స్పష్టం చేశారు. వాటికి కంచె వేసి పరిరక్షించాల్సిన బాధ్యత మున్సిపాలిటీదే అన్నారు. తన వార్డులో తాను సూచించిన ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని కౌన్సిలర్ లావణ్య మండిపడ్డారు. అధికారుల వైఖరికి నిరసనగా వార్డు సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప అధ్యక్షతన సోమవారం పాలక మండలి సాధారణ సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ ఇందిరమ్మ, జగనన్న కాలనీల్లోని రిజర్వ్ ఖాళీ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, కట్టడాలు చేపడుతున్నట్లు తమ దష్టికి వచ్చిందని వాటిని వెంటనే తొలగిస్తామన్నారు. ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ అన్ని వార్డులకు ప్రాధాన్యత ఇస్తూ సవరించిన అంచనాతో సమావేశంలో ప్రవేశపెట్టాలని కోరారు. పట్టణ అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించినట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. 20 పనులకు ఐదుసార్లు టెండర్లు పిలిచినా ఎవరూ రాలేదని కమిషనర్ వివరించారు. యోగాంధ్ర నిర్వహణ ఖర్చు వివరాలను కౌన్సిల్‌లో వెల్లడించాలని సభ్యులు కోరారు. సమావేశంలో వైస్ ఛైర్మన్లు శ్రీనివాస్‌యాదవ్, వలిబాషా, పాలక మండలి సభ్యులు, మున్సిపల్ ఇంజినీర్ సురేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్రయాదవ్, అసిస్టెంట్ ఇంజినీర్లు ప్రతాప్, నరసింహులు, హౌసింగ్ ఏఈ చైతన్య, ఇతర అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

## 50 శాతం రాయితీపై దాణా

**ప్రజాశక్తి-బొమ్మనహాల్**

రాష్ట్ర ప్రభుత్వం అందించిన పశువుల దాణాను పాడి రైతులకు 50 శాతం రాయితీపై పంపిణీ చేసినట్లు పశువైద్యాధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. బొమ్మనహాల్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని బొమ్మనహాల్, శ్రీధరఘట్ట పశు వైద్యశాలలకు ప్రభుత్వం 300 బస్తాల దాణా మంజరు చేసిందన్నారు. బస్తా ఖరీదు రూ. 1150 కాగా 50 శాతం రాయితీపై అందజేశామన్నారు. పాడి పశువులకు బలమైన న్యూట్రిషన్ ఆహారం అందజేయడం వల్ల పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. పాడిపశువులు ఉన్న రైతులకు మాత్రమే దాణా ఇస్తామని, ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## స్థలం చూపాలని వినతి

**ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్**

పట్టణంలో వికలాంగుల కమ్యూనిటీ భవనం నిర్మాణానికి వెంటనే స్థలం చూపాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాయకులు ఆర్డీవో వసంత్‌బాబును కోరారు. ఈ మేరకు సోమ వారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వినతిపత్రం ఇచ్చారు. వినతి ఇచ్చిన వారిలో వికలాంగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోయ రాజేష్, జిల్లా అధ్యక్షుడు వసంత్‌కుమార్, పట్టణ అధ్యక్షులు ఉద్దీప్‌సింహా, దొణస్వామి, గణేష్ ఉన్నారు.

# సంతృప్తినిచ్చిన ఉద్యోగ జీవితం

◆ డ్రాఫ్స్‌మెన్ నుంచి సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా పని చేశా....

◆ కె.చంద్రశేఖర్

**ప్రజాశక్తి- అనంతపురం కార్పొరేషన్**

కె.చంద్రశేఖర్

తన సుదర్ఘీ రాజకీయ ప్రస్థానం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని అనంతపురం నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజినీర్ కె.చంద్రశేఖర్ తెలిపారు. నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా పని చేస్తూ సోమవారం నాడు ఉద్యోగవిరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో తన ఉద్యోగ జీవిత వివరాలను వెల్లడించారు. ప్రాథమిక విద్యాభ్యాసం అంతా అనంతపురం నగరం పొట్టి శ్రీరాములు పాఠశాలలో జరిగిందన్నారు. ఇంటర్మీడియట్, బీటెక్, ఎంటెక్‌ను అనంతపురం నగరంలోనే పూర్తి చేశానన్నారు. 1987లో డ్రాఫ్ట్‌మెన్‌గా తన ఉద్యోగ ప్రస్థానం ప్రారంభం అయ్యిందన్నారు. అప్పటి నుంచి వివిధ హోదాల్లో ఉద్యోగా బాధ్యతలు నిర్వర్తించానని తెలిపారు. 1998లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా రాయదుర్గం, అనంతపురం మున్సిపాల్టీల్లో పని చేసి అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అయ్యాయని చెప్పారు. 2007లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ఉద్యోగోన్నతి పొంది తిరుపతి పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు బదిలీపై వెళ్లానని చెప్పారు. తిరుపతి, చిత్తూరు మున్సిపాల్టీల్లో తాగునీటి సరఫరా పథకాలను అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేశానని చెప్పారు. యుజిడి ప్రోగ్రాం కింద తిరుపతి కార్పొరేషన్‌లో మాస్టర్ ప్లాన్ రోడ్లను ఏర్పాటు చేయడంలో ఉద్యోగ రిత్యా భాగస్వామిని అయ్యాయని చెప్పారు. తిరుపతి కార్పొరేషన్‌లో అమృత స్కీం కింద చేపట్టిన తాగునీటి పైపులు లేని పనులతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గరుడ వారధి, వినాయక సాగర్ లేక్ అధునీకరణ కార్యక్రమంలో పాలుపంచుకున్నానని చెప్పారు. 2013లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా తిరుపతి కార్పొరేషన్‌లో అమృత స్కీం, స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. మార్చి 2025న సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా ఉద్యోగోన్నతి పొంది మళ్లీ అనంతపురం నగరపాలకు సంస్థకు వచ్చానని చెప్పారు. తాను పుట్టిన, చదువుకున్న ఊరిలో ఉద్యోగం చేయడంతో పాటు ఉద్యోగ విరమణ చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. తనకు ఇద్దరు కుమారులు కాగా వారిలో ఒకరు డాక్టర్‌గా మరొకరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడ్డారన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

**ప్రజాశక్తి-రాయదుర్గం**

పట్టణంలోని కణేకల్లు రోడ్డులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణితశాస్త్ర అతిథి అధ్యాపక పోస్టుకు జులై 2వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ టి.విజయలక్ష్మి సోమవారం ఓ ప్రకటనలో కోరారు. ఎమ్మెస్సీ (గణితం)లో 50 శాతం పైగా మార్కులు సాధించిన అభ్యర్థులు అర్హులన్నారు. దరఖాస్తును కళాశాల ఆఫీసులో అందజేయాలన్నారు. 4వ తేదీ ఉదయం 10 గంటలకు డెమో క్లాస్ ఉంటుందన్నారు.

# ఎస్ఇ చంద్రశేఖర్ సేవలు ఎనలేనివి

**ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్**

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ చంద్రశేఖర్ 38ఏళ్ల సుదీర్ఘమైన సేవలు ఎనలేనివని పలువురు వక్తలు కొనియాడారు. సోమవారం స్థానిక మాసినేని గ్రాండ్‌లో సూపరింటెండెంట్ ఇంజినీర్ చంద్రశేఖర్ పదవీ విరమణ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ చంద్రశేఖర్ తనకు చాలా కాలం నుంచి తెలుసు అన్నారు. కష్టించి పనిచేసే మనస్తత్వం అన్నారు. తనతో కలిసి తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేశామన్నారు. గడిచిన నాలుగేళ్ల కాలంలో సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా బాధ్యతలు చేపట్టారన్నారు. ప్రత్యేకించి గవర్నర్ పర్యటన సందర్భంగా తదితర కార్యక్రమాలలో ఆయన సేవలు మరువ రానివ్వన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ చంద్రశేఖర్ శేష జీవితం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ప్రశాంత జీవనం సాగించాలని కోరుతున్నారు ఉద్యోగిగా మిత్రునిగా అందరి ఆదరాభిమానాలు చూరగొన్నారన్నారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని వారు గుర్తుకు చేసుకొని వివరించారు. అనంతరం చంద్రశేఖర్ దంపతులను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పావని, సెలవులో కొనసాగుతున్న ఎస్ఇ నాగమోహన్, విశ్రాంత ఎస్ఇ రమేష్, డిప్యూటీ మేయర్ విజయభాస్కర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ షాకీర్‌హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ బాలస్వామి

# ప్రజాశక్తి ప్రజల పక్షం : డిఎంహెచ్ఒ

**ప్రజాశక్తి-అనంతపురం సిటీ**

ప్రజాశక్తి దినపత్రిక ప్రజల పక్షంగా అనునిత్యం కృషి చేస్తోందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఇ.భ్రమరాంబికాదేవి ప్రశంసించారు. ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజాశక్తి రూపొందించిన ప్రత్యేక సంచికను సోమవారం నగరంలోని జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక అన్నికోణాలు, అన్నిరంగాల్లో ప్రజల పక్షాన నిలబడి సమస్యల సాధనకు పరిష్కారాల వైపు పయనించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించే దిశలో ప్రత్యేక అనుబంధాన్ని తీసుకురావడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా మేనేజర్ నాగసముద్రం వేణుగోపాల్, సర్కులేషన్ ఇన్‌ఛార్జి డేవిడ్, మురళి, రవికుమార్, రవిచంద్ర, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నాయకులు శ్రీధర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న డిఎంహెచ్ఒ, ప్రజాశక్తి సిబ్బంది

# గూగూడు ఉత్సవాలకు సహకారం అందించండి

**ప్రజాశక్తి-నార్పల**

మండల పరిధిలోని గూగూడు కుళ్లాయిస్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిధులు మంజూరు చేసి సహకారం అందించాలని సర్పంచు రమణకుమారి శివయ్య సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఉత్సవాలకు మూడు నెలల ముందే ఆలయ ఆవరణలో సమీక్ష సమావేశం నిర్వహించి ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఆర్‌డిఒ కేశవనాయుడు హాజరై ఏర్పాట్లపై సమీక్షించారన్నారు. అప్పుడు కూడా పారిశుధ్యం, లైట్లు తదితర వాటికి దేవాదాయ శాఖ నుంచి నిధులు కేటాయించాలని కోరామన్నారు. అయితే ఉత్సవాలు ప్రారంభమై మూడు రోజులు అవుతున్నా ఇప్పటి వరకూ స్థానిక కార్యనిర్వహణాధికారి నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. పంచాయతీకి వచ్చే అరకొర నిధులతోనే పనులు చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ శాఖ నుంచి నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఆలయ కార్య నిర్వహణాధికారి సాకేతపురం శోభాను ప్రజాశక్తి వివరణ కోరగా పంచాయతీ అధికారులు, పాలకవర్గం కోరిన విధంగానే ఉత్సవాల్లో పారిశుధ్య పనుల నిమిత్తం దేవాదాయ శాఖ నుంచి రూ.2లక్షల నిధులు మంజూరు చేయాలని ఉన్నతాధికారులకు తెలిపామన్నారు. అయితే గూగూడు గ్రామంలో ఏర్పాటు చేసే అంగళ్ల సుంకల వసూళ్లు, ఇతర ఆదాయ మార్గాలు ఉన్నాయని గతంలో దేవాదాయ శాఖ నిధులు ఇచ్చే పద్ధతి లేదని.. ఇలాంటి ప్రతిపాదనలు ఎందుకు పంపారరో సంజాయిషీ ఇవ్వాలని దేవాదాయ శాఖ ప్రాంతీయ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ నుంచి లేక వచ్చినట్లు ఇఒ తెలిపారు.

## రాజధానిలో అంబేద్కర్ ఉపాధి కేంద్రం ఏర్పాటుకు వినతి

**అనంతపురం :** రాజధాని అమరావతిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఉపాధి కేంద్రం ఏర్పాటుకు భూమి కేటాయించాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు కోరారు. ఈమేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో బిసి సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రులకు వినతిపత్రాలు అందజేశారు. యువతకు ఉపాధి, ఉద్యోగాలు, మహిళల ఉపాధి వంటి రంగాల్లో నైపుణ్యం పొందేందుకు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు అమరావతి కేంద్రంలో రూ.50ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శివరామ్‌ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

## సిఎం, డిప్యూటీ సిఎం చిత్రపటాలకు పాలాభిషేకం

**రాప్తాడు :** మండలానికి రేమండ్ సంస్థను తీసుకురావడాన్ని హర్షిస్తూ సోమవారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు మండల కన్వీనర్ పంపుకొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు, సర్పంచు తిరుపాలు, మార్కెట్ యార్డు వైస్‌ఛైర్మన్ కిష్టా, మాజీ కన్వీనర్ నారాయణస్వామి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలచర్ల ముత్యాలప్ప, సీనియర్ నాయకులు రామినేపల్లి లక్ష్మన్న, రాప్తాడు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

**ఉరవకొండ :** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరం కలిసికట్టుగా కృషి చేద్దామని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్ఎండి షఫీ పిలుపునిచ్చారు. సోమవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో రాకెట్లలో బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండాకే పెళ్లి చేయాలని సూచించారు. అంతకంటే తక్కువ వయస్సులో పెళ్లిళ్లు చేయడం వల్ల అనేక శరీరిక మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అలాగే టీనేజీ ప్రెగ్నెన్సీ వల్ల తల్లిపిల్లల్లో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. అనంతరం అనంతరం లింగవివక్ష నిర్మూలన, పిసిపిఎన్‌డిటి చట్టంపై వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

## హక్కులు, చట్టాలపై అవగాహన అవసరం

**గుత్తి :** హక్కులు చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ జి.పుణ్యవతి సూచించారు. సోమవారం మండలంలోని పి. ఎర్రగుడి గ్రామంలో నిర్వమించిన పౌరహక్కుల దినోత్సవంలో తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలందరూ కలిసి మెలిసి జీవించాలన్నారు. అంటరానితనం, నిమ్నవర్గాలపై వివక్ష వంటి వాటికి ప్రజలు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డి.ప్రభాకర్, ఎస్ఐ కె.సురేష్, ఉప తహశీల్దార్ ఎంకె.సూర్యనారాయణ, ఆర్ఐ హనుమాన్‌ప్రసాద్, ఎస్సీ, ఎస్టీ మానిటరీ కమిటీ సభ్యుడు గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

**పెద్దవడుగూరు :** సమాజంలో అన్నివర్గాలను సమానంగా చూడాలని తహశీల్దార్ ఉషారాణి సూచించారు. పౌరహక్కుల దినోత్సవంలో భాగంగా సోమవారం. మండలంలోని చిట్టూరు ఎస్సి కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహశీల్దార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఎవరూ కులవివక్ష చూపకూడదన్నారు. సమాజంలో అందరూ సమానమేననే భావన అందరిలో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లహరిక, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరి, వీఆర్వో రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు, గుత్తి**
**S.O.P. No : 04/2025**

**Between:**
1. జూటూరు వరలక్ష్మి W/o జూటూరు కృష్ణా రెడ్డి,
2. జూటూరు కృష్ణా రెడ్డి, S/o పెద్ద ఎరికల రెడ్డి, both are R/o D.No 1-163, కావేటి సముద్రము,రి తాడిపత్రి మండలము, అనంతపురం జిల్లా. ...అర్జీదారులు

**ఎదిరి**

నిల్ ...ప్రతివాది

**ప్రకటన**

ఇందుములంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా అర్జీదారులు అనబడు వారు తమ కుమారుడు అయిన జూటూరు విజయ్ భాస్కర్ రెడ్డి గారు మరణించి ఉన్నందున అతనికి ఉద్యోగ రీత్య రావలసిన పరిహారముల గురించి పై దావా దాఖలు చేయుటము జరిగినది, అతనికి అపోలో మెడికల్స్ ద్వారా రావలసిన నగదు వ్యవహారములకు అర్జీదారులు హక్కు దారులుగా ఉంటున్నారు. కావున సదరు విషయము గురించి ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు మరియు ఆక్షేపణలు వున్నఫ యెడల సదరు వ్యక్తులు పై కనబరచిన కోర్టు యందు 11-07-2025 తేదీన ఉదయము 10:00 గంllలకు స్వయముగా కాని లేదా వకీలు ద్వారా కాని హాజరు అయి, మీరు మీ ఆక్షేపణలు/అభ్యంతరములు తెలియచేసుకోనవలసిన వున్నది, లేని యెడల అర్జీదారులు సమర్పించిన సాక్ష్యాధారాల మేరకు కోర్టు వారిచే దావా తీర్మానము చేయుటము జరుగును.

**(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**
**K.శంకర రెడ్డి, అడ్వకేట్, తాడిపత్రి**
**Z.సతీష్, అడ్వకేట్, గుత్తి,**
**అనంతపురం జిల్లా**

# మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన

**ప్రజాశక్తి-గుత్తి**

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు వినూత్నంగా నిరసన తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం కార్మికుల యూనియన్ నాయకులు కళ్లకు గంతలు కట్టుకుని మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. వీరికి మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సంఘం నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికులకు జీతాలు చెల్లించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్మికులకు వర్తింపచేయాలన్నారు. కార్మికులు మరణిస్తే అంత్యక్రియలకు రూ.20వేలు ఇవ్వాలన్నారు. మరణించిన కార్మికుల ఇంటిలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బి.జబ్బర్‌మియాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు ఎస్.రాజా, ఉపాధ్యక్షుడు ఎస్ఎ.మురళి, ప్రధాన కార్యదర్శి రవిశంకర్, సహాయ కార్యదర్శులు నరసింహులు, ఆదినారాయణ, కోశాధికారి నక్కా శేఖర్, నాయకులు రాజ్‌కుమార్, సాదిక్, శ్రీనివాసులు, పారిశుద్ధ కార్మికుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.సూర్యనారాయణ, ఎన్.రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు కె.మహేష్, సహాయ కార్యదర్శి టి. సుంకన్న పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

**రాయదుర్గం :** మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలపై జులై 4వ తేదీ సిఐటియు ఆధ్వర్యంలో తలపెట్టిన 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లి కార్జున పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం పట్టణంలో మల్లికార్జున ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎపి మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ రాయదుర్గం శాఖ అధ్యక్షులు తిప్పేరుద్ర, నాయకులు నరసింహులు, మైలారి, శివానంద పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థను కాపాడాలి

## వైసిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి

**ప్రజాశక్తి-అనంతపురం**

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని.. వెంటనే కాపాడాలని వైసిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యాన్ని నిరసిస్తూ వైసిపి పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యోగేంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే పంచాయత్‌రాజ్ వ్యవస్థని ఇంత బలహీన పరచిన ప్రభుత్వాలు ఎక్కడా లేవన్నారు. మరోవైపు కూలీలకు చెందాల్సిన ఉపాధి హామీ నిధులను సైతం టిడిపి నేతలు దోచుకుంటున్నారన్నారు. అలాగే కేంద్రం విడుదల చేసిన 15వ ఫైనాన్స్ నిధులను దారి మళ్లిస్తున్నారన్నారు. సర్పంచులకు తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. అనంతరం ఆయా సమస్యలుపరిష్కరించాలని కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు బసవ రాజు, బండి కిరణ్, సంయుక్త కార్యదర్శులు సివి రంగారెడ్డి, సాదిక్‌వలి, నియోజకవర్గ అధ్యక్షులు మూలి లోకనాథ్‌రెడ్డి, విజయకుమార్, తిప్పేస్వామి, తిక్కస్వామి, భూతవి సుధాకర్, యోగేష్‌రెడ్డి, చిన్న రంగారెడ్డి, జెడ్పీటీసీ జె.చంద్రకుమార్, ఈశ్వరయ్య, నాయకులు కుమెత్త చంద్రశేఖర్‌రెడ్డి, రుద్రానంద యాదవ్, రవికుమార్, ప్రసాద్‌గౌడ్, రమేష్, అంజియాదవ్, బండి పవన్, గోవిందరెడ్డి, ఎర్రిస్వామి, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వైసిపి పంచాయతీరాజ్ విభాగం నాయకులు

# గూగూడు కుళ్లాయిస్వామికి బంగారు హారం అందజేత

**ప్రజాశక్తి-నార్పల**

గూగూడు కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి సజ్జలదిన్నె గ్రామానికి చెందిన చాంద్‌బాషా మూడుతులాల బంగారు లాంగ్ చైన్‌ను అందజేశారు. ముందుగా ఆంజనేయస్వామి, కుళ్లాయి స్వాములకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకేతపురం శోభ, ప్రధాన అర్చకులు హుస్సేనప్ప, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

బంగారు హారాన్ని అందజేస్తున్న దశ్యం

**కుళ్లాయిస్వామిని దర్శించుకున్న శైలజానాథ్**

మండల పరిధిలోని గూగూడులో వెలసిన కుళ్లాయిస్వామిని మాజీమంత్రి, సమన్వయకర్త వైసిపి సమన్వయకర్త సాకే శైలజానాథ్ దర్శించుకున్నారు. ఇందులో భాగంగా కుళ్లాయిస్వామితోపాటు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రికి ఆలయ అర్చకులు, దేవాదాయశాఖ అధికారులు స్వాగతం పలికారు. స్వాములను దర్శించుకున్న వారిలో వైసిపి నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి, నాగేశ్వరరావు, రాజారెడ్డి, శంకర్‌యాదవ్, ఖాదర్ వలీఖాన్, పూల ప్రసాద్, నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, లోకనాథ్‌రెడ్డి, మోరుసు రమణారెడ్డి, థియేటర్ భాస్కర్‌రెడ్డి, అమీర్‌బాషా, గూగూడు శివశంకర్‌రెడ్డి, శివయ్య, గోపాల్, రాజశేఖర్‌రెడ్డి, శేఖర్, లతీఫ్, సాబిర, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఇనిస్టిట్యూట్ కమిటీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు

**ప్రజాశక్తి-గుత్తి**

ఆర్ఎస్ లోని రైల్వే ఇన్స్టిట్యూట్ పాలకవర్గ ఎన్నికలకు సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో వేర్వేరుగా నామినేషన్లు దాఖలు చేశారు. రెండేళ్లకు ఒకసారి రైల్వే ఇన్స్టిట్యూట్ కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికి ఎన్నికలు నిర్వహిస్తారు. అందులో భాగంగా సోమవారం గుర్తింపు కార్మిక సంఘమైన సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ తరపున అభ్యర్థులు నామినేషన్లు ఎన్నికల అధికారులకు అందజేశారు. గుత్తి డీజిల్ షెడ్, ఓపెన్ లైన్, హెడ్ క్వార్టర్స్ బ్రాంచిలు నాయకులు బి.సుభాష్ బాబు, కె.మంజునాథ్, పి.కుళ్ళాయప్ప, డి.నారాయణ, ఎం.రాజశేఖర్ రెడ్డి, పి.క్రిష్ణ మోహన్ ఆధ్వర్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ తరపున ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థులను ఖరారు చేశారు. ప్యానల్ లోని మొత్తం తొమ్మిది మంది అభ్యర్థులను ప్రకటించి వారితో నామినేషన్ వేయించారు. గుత్తి ఇన్స్టిట్యూట్ పాలకవర్గానికి సంబంధించి కార్యదర్శిగా కే.వేణుగోపాల్, సహాయ కార్యదర్శిగా పుష్పేంద్రకుమార్, కోశాధికారిగా బి.ఎం.పవన్‌కుమార్, కమిటీ సభ్యులుగా బి.గజేంద్ర సింగ్, చిన్న వెంకటేశ్వర్లు, రమేష్ నాయక్, నరేష్ కుమార్, ఎం.రమేష్, బి.మధుబాబు లు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు మాట్లాడుతూ జులై 15న జరిగే ఎన్నికల్లో సంఘ్ ప్యానెల్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రైల్వే కార్మికులు సంఘ్ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులకు సంపూర్ణ విజయాన్ని అందించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సంఘ్ నాయకులు, కార్యకర్తలు, రైల్వే కార్మికులు పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాలను సిద్ధం చేస్తున్న సంఘ్ నాయకులు

పోస్టర్లను విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

## 'స్మార్ట్ మీటర్లు మాకొద్దు' : సిపిఎం

**పుట్లూరు :** మండలంలోని కడవకల్లు గ్రామం వైఎస్ఆర్ సర్కిల్‌లో సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం 'మా ఇంటికి స్మార్ట్ మీటర్లు మాకొద్దు' అనే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్.సూరి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి.పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, జె.పెద్దయ్య, వి.కుళ్లాయప్ప, నాగముని, రంగయ్య, గంగయ్య, కూలీలు పాల్గొన్నారు.

## 'ఉపాధి' కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**ఉరవకొండ :** ఉపాధి హామీ కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించి ఆదుకోవాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం వజ్రకరూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ నరేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. దాదాపు 7, 8 వారాల బిల్లులు చెల్లించకుంటే కూలీలు ఏం తిని బతకాలని ప్రశ్నించారు. చట్టం ప్రకారం చేసిన పనులకు 14 రోజుల్లోపు బిల్లులు చెల్లించాలన్నారు. అలాగే పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని, శ్రామికులకు పనిముట్లు, ప్లే స్లిప్పులు ఇవ్వాలని, మేట్లకు పారితోషికం చెల్లించాలని, జాబ్‌కార్డుకు 200 రోజులు పనదినాలు కల్పించాలని, రోజు వేతనం రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విరూపాక్షి, సిఐటియు నాయకులు సుధాకర్, రంగమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బ్రహ్మయ్య, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ బిందెలతో నిరసన

**ప్రజాశక్తి-గుంతకల్లు**

తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని 2వవార్డులో బిటి పకీరప్ప కాలనీలో మహిళలు సోమవారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఁమహిళలు మాట్లాడుతూ పక్కీరప్ప కాలనీలో ఐదురోజులుగా తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకోలేదన్నారు. చేసేది లేక ఆందోళనకు దిగినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తాగునీరుతోపాటు మురికి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. వీరి ఆందోళనకు సిపిఐ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సీనియర్ నాయకులు గడ్డం వెంకటేష్, మధు, అనిల్, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మహిళలు

## తహశీల్దార్‌ను కలిసిన టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు

**గుత్తి :** తహశీల్దార్ జి.పుణ్యవతిని టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ బర్దివలి, పళ్ళ సాంబశివ యాదవ్, తదితరులు సోమవారం స్థానిక కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆర్ఐ హనుమాన్‌ప్రసాద్‌ను నాయకులు కలిశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డీలర్ నాగరాజు, ఎ.గోవర్ధన్‌గౌడ్, బాచుపల్లి రంగస్వామి, రాజు, తిరుపాల్‌నాయక్, రామచంద్ర, మధు, తదితరులు పాల్గొన్నారు.

## రుషింగమయ్య, రంగరాయల విగ్రహాల ఏర్పాటుకు వినతి

**శింగనమల :** రుషింగమయ్య, శ్రీరంగరాయల విగ్రహాలను ఏర్పాటు చేయాలని శ్రీ రంగరాయల సేవాసమితి సభ్యులు జక్కల రామ్‌చరణ్‌యాదవ్ కోరారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమస్యల పరిష్కార వేదికలో తహశీల్దార్ శేషారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం సమీపంలోని జాతీయ రహదారి సర్కిల్‌లో మహాముని రుషింగమయ్య, రంగ రాయునిచెరువు నిర్మాణకర్త రంగరాయుణి విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగరాయలు, రుష్యశృంగముని సేవా సంఘం సమితి సభ్యులు గురుస్వామి, నారాయణస్వామి, పెద్ద రాముడు, లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, వెంకటేష్, పుల్లయ్య, నల్లప్ప, జయరాముడు, ఆయకటు రైతులు పాల్గొన్నారు.

## మడ్డిపల్లి సచివాలయం తనిఖీ

**పుట్లూరు :** మండల పరిధిలోని మడ్డిపల్లి సచివాలయాన్ని ఎంపిడిఒ అలివేలమ్మ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అటెండెన్స్, మూమెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేలు పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.

## ఆర్డీటీకి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాలి

**నార్పల :** ఆర్డీటీ సంస్థకు వెంటనే విదేశీ నిధులు (ఎఫ్‌సిఆర్‌ఎ)ను వెంటనే పునరుద్ధరించాలని సేవ్ ఆర్‌డిటి జెఎసి నార్పల కమిటీ కన్వీనర్ సాకే రామాంజనేయులు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సభ్యులు ప్రభుదాస్, సోదనపల్లి సూర్యనారాయణ, సిద్దిరాచర్ల వీరనారప్ప, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి గ్రామ కమిటీ ఎన్నిక

**ఆత్మకూరు :** మండల పరిధిలో సింగంపల్లి, సింగంపల్లి తండా గ్రామ కమిటీని టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పరశురామ్, సింగంపల్లి తండా గ్రామ కమిటీ అధ్యక్షునిగా గోవింద్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్‌నాయక్‌ను ఎన్నుకున్నారు. వీరితోపాటు మరో 8 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు అధికార ప్రతినిధి శశాంక్‌బాబు, మండల ప్రధాన కార్యదర్శి నరసింహచౌదరి, మాజీ సర్పంచు నర్సింహులు, శ్యామ్ చౌదరి, శశికాంత్‌చౌదరి, పోలప్ప, శివయ్య, కేశవ, అశోక్, వెంకటేష్‌నాయక్, శీనానాయక్, ప్రభాకర్, బాబు, నారాయణస్వామినాయక్, రమణానాయక్, చంద్రానాయక్, ధనుంజయ, అభిలాష్, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాలనీలో చెత్త తొలగింపు

**నార్పల :** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పంచాయతీ కార్మికులు సోమవారం తొలగించారు. కాలనీలో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లడంతోపాటు దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎంపిడిఒ మమతాదేవికి ఫిర్యాదు చేశారు. దీంతో వెంటనే స్పందించిన ఎంపిడిఒ అంబేద్కర్ కాలనీలో జెసిబి, పంచాయతీ కార్మికులతో పేరుకుపోయిన చెత్తను తొలగించారు.

## పేద విద్యార్థులకు ఆర్థికసాయం

**యాడికి :** మండల పరిధిలోని మేకలపల్లి గ్రామానికి చెందిన అమిలినేని వెంకటనాయుడు వర్థంతిని పురస్కరించుకుని ఆయన భార్య లక్ష్మీదేవి పేద విద్యార్థుల ఉన్నత చదువులకు సోమవారం రాయలచెరువు లయన్స్ క్లబ్ వారికి రూ.10వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో అమిలినేని లక్ష్మీదేవి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా సూర్యనారాయణ, కొత్త ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణశెట్టి, కులశేఖర్, సత్యనారాయణ, ప్రసాద్, లయన్ కూచి సూర్యనారాయణ, లయన్ రామ్మోహనరెడ్డి, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా కార్యదర్శి రమణను కలిసిన సూరిపల్లి గ్రామస్తులు

**పుట్లూరు :** వైసిపి జిల్లా కార్యదర్శి రమణయాదవ్‌ను సురేపల్లి గ్రామస్థులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మండల బిసి యువతకి జిల్లా కమిటీలో ప్రాధాన్యత కల్పించినందుకు అధినేత జగన్, జిల్లా పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కాలువల్లో పూడికతీత పనులు

**పామిడి :** మండల కేంద్రంలోని 3వ వార్డులో వికె ఆదినారాయణరెడ్డి కాలనీలో ఉన్న కాలువల్లో పంచాయతీ సెక్రటరీ అశ్వర్థనాయుడు ఆధ్వర్యంలో సోమవారం పూడికతీత పనులు చేపట్టారు. కాలనీలోని ప్రధాన మురికి కాలువ పూర్తిగా చెత్తా చెదారం నిండిపోవడంతో మురుగు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉందని స్థానికులు ఇటీవల మండల ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్‌కు విన్నవించారు. ఇందుకు స్పందించిన ఆయన పంచాయతీ సెక్రటరీని ఆదేశించడంతో జెసిబి సాయంతో కాలువలోని చెత్తచెదారం, ముళ్లకంపను తొలగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రభాకర్ చౌదరి, పట్టణ కన్వీనర్ బొమ్మా మోహన్, టిడిపి నాయకులు ఓబుళకిట్ట, అప్పన్నగారి కుమార్, కరూరు శివశంకర్, బాబావలి, తిమ్మప్ప, బోయ సంజీవ, తదితరులు, పాల్గొన్నారు.

## ఎడిఎను కలిసిన నాగమల్లి ఓబులేష్

**ఉరవకొండ :** ఉరవకొండ డివిజన్‌కు వ్యవసాయ శాఖ ఎడిఎగా బాధ్యతలు నూతనంగా తీసుకున్న ఎస్.సత్యనారాయణను జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం అధ్యాపకులు ప్రభాకర్, రామాంజనేయులు, టీ.స్టేన్స్ శివారెడ్డితో కలిసి మొక్కలు నాటారు.

## కంటి వైద్యాధికారి మధుసూదనరాజు ఉద్యోగ విరమణ

**యాడికి :** తాడిపత్రి డివిజన్‌లో ప్రభుత్వ నేత్రవైద్యాధికారిగా వైద్య సేవలు అందించిన గాదిరాజు మధుసూదనరాజు సోమవారం పదవీ విరమణ చేశారు. ఈమేరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సాయి సుమంత్‌రెడ్డి, తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులు, సిహెచ్ఒ జుబేదా, హెచ్ఎస్ఎఆర్‌పి గౌడ్, మద్దిలేటి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**ఆత్మకూరు :** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 9వతేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి శివశంకర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సిపిఎం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఈనెల 9న సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. కావున సమ్మెలో అంగన్వాడీలతోపాటు కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అంగన్వాడీ, ఆశావర్కర్లు, పంచాయతీ కార్మికులు, స్కూల్ స్వీపర్స్, వాటర్‌వర్క్స్, హైస్కూల్ వాచ్‌మెన్ వంటి ఆరుసంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం మండల కన్వీనింగ్ కమిటీ కన్వీనర్‌గా హైస్కూల్ వాచ్‌మెన్ వి.మహేష్‌ను ఎన్నుకున్నారు.

## కారుణ్య నియామకాల భర్తీకి చర్యలు తీసుకోవాలి

**అనంతపురం కలెక్టరేట్ :** కారుణ్య నియామకాల భర్తీకి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కారుణ్య నియామకాలు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల భర్తీకి అవసరమైన చెక్ లిస్ట్ తయారు చేయాలన్నారు. ఏదైనా నియామకం చేసినప్పుడు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఒ ఎ.మాలోల, కలెక్టరేట్ ఎఒ అలెగ్జాండర్, డిప్యూటీ తహశీల్దార్లు మారుతి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## నీటిట్యాంకుల వద్ద శుభ్రంగా ఉంచాలి

**పెద్దవడుగూరు :** మండలంలోని పలు పంచాయతీల్లో నీటిట్యాంకుల వద్ద అపరిశుభ్రత లేకుండా చూడాలని ఎంపిడిఒ బారన్‌సాహెబ్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని నీటిట్యాంకును పరిశీలించారు. ఇందులో భాగంగా ఆవరణలో శుభ్రతపై ఆరాతీశారు. ప్రతి పంచాయతీలో కూడా నీటి ట్యాంకుల వద్ద ఉంటున్న అపరిశుభ్రతను తప్పక తొలగించేలా ప్రతి కార్యదర్శి చొరవ తీసుకోవాలన్నారు. కార్యదర్శి లక్ష్మీనారాయణ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## గోవిందుకు పరామర్శ

**గుత్తి :** మాజీ కౌన్సిలర్, టిడిపి ఎస్టీ సెల్ మాజీ ఉపాధ్యక్షుడు కోనేటి గోవిందును టిడిపి ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్ సోమవారం పరామర్శించారు. గోవిందు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న గుమ్మనూరు ఈశ్వర్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం 23వ వార్డు టిడిపి ఇన్చార్జి బోయ వేణుగోపాల్ ఇంటికి వెళ్లారు. అక్కడ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎంకె చౌదరి, బి.మారుతీప్రసాద్, ప్రతాప్, దిల్కాశీనా పాల్గొన్నారు.

## నేరాలు ఘోరాలు

### చెరువులోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

**యల్లనూరు :** మండల కేంద్ర సమీపంలో ఉన్న చెరువులోకి ఓ ట్రాక్టర్ ప్రమాదవశాత్తు దూసుకెళ్లింది. చెరువు వద్ద ఎదురుగా ఓ రావడంతో తప్పించబోయి చెరువులోకి దూసుకెళ్లింది. డ్రైవర్‌తోపాటు కూలీలకు ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

### పోక్సో కేసులో వ్యక్తికి రిమాండ్

**యాడికి :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యాడికి పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసులో అంకాలమ్మ కాలనీకి చెందిన బోయ ఆదెప్పకు సోమవారం రిమాండ్ విధించినట్లు సిఐ ఈరన్న తెలిపారు.

# ప్రజాశక్తి

తెలుగు దినపత్రిక

# డాక్టర్స్ డే ప్రత్యేక అనుబంధం అనంతపురం

12 పేజీలు | మంగళవారం | 01.07.2025

## ఆదర్శం.. బిసి.రాయ్ జీవితం..!

### వైద్య వృత్తికి వన్నె తెచ్చిన మహనీయుడు

7వ పేజీ

# ఉమ్మనీరుతో అపాయం..

## గర్భిణులు అవగాహనతో వ్యవహరిస్తే సుఖ ప్రసవం..

డాక్టర్ అరుణ,
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు,
స్నేహలతా హాస్పిటల్, అనంతపురం

**ప్రజాశక్తి-అనంతపురం**

ప్రపంచ వ్యాప్తంగా ఏటా 13 మిలియన్ల మంది శిశువులు నెలల నిండక ముందే జన్మిస్తున్నారు. వారిలో 11 మిలియన్ల మంది శిశువులు కేవలం ఆఫ్రికా, ఆసియా ఖండాల్లోనే జన్మిస్తున్నారు. 2005లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం గర్భధారణలో 37 వారాల కంటే ముందుగా జన్మిస్తున్న శిశువులు పది శాతం ఉన్నారు. ఏటా సుమారు 4 మిలియన్ల మంది శిశువులు పుట్టగానే వివిధ కారణాలతో చనిపోతున్నారు. వారిలో 28 శాతం మంది శిశువులు గర్భధారణలో 37 వారాల కంటే ముందుగా జన్మిస్తున్నారు. నెలలు నిండక ముందే శిశువులు జన్మించడానికి ప్రధాన కారణం ఉమ్మనీరు కారటం లేదా లీకవడం. ఉమ్మనీరు కారటం లేదా లీకవడం గర్భిణుల్లో అతిసాధారణ సమస్య. అయితే వీలైనంత త్వరగా చికిత్స అందించాలి. అందించకపోతే బిడ్డ, తల్లికి తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. గర్భస్థ మావి లేక పోషణావయవం, బొడ్డు తాడు, ఉమ్మనీరు గర్భంలోని శిశువుకు జీవనాధారం. ఉమ్మనీరు శిశువుని కాపాడుతూ కండరాలు, ఊపిరితిత్తులు, జీర్ణక్రియ, తదితర అంగాలు ఏర్పడటానికి సహకరిస్తుంది. గర్భం ధరించిన 12 రోజుల్లో ఉమ్మనీరు సంచి నిర్మాణం జరిగి తద్వారా ఉమ్మనీరు విడుదల అవుతుంది. ఉమ్మనీరు గర్భస్థ శిశువు కదలికలు, శ్వాస తీసుకోవడానికి దోహదపడుతుంది. 32 నుంచి 33 వారాలు వచ్చే సరికి ఉమ్మనీరు క్రమంగా పెరుగుతూ ఉంటుంది. సాధారణంగా ఉమ్మనీరు పరిమితి 800 మిల్లీలీటర్ల నుంచి 1000 మిల్లీ లీటర్లు. గర్భం దాల్చిన 2 వారాల్లోపు ఉమ్మనీరు సంచి క్రమంగా నీటితో నిండి ఉంటుంది. 10 వారాల తర్వాత ఈ ద్రావణంలో ప్రోటీన్లు, కార్బొహైడ్రేట్‌లు, లిపిడ్స్, ఫాస్పలిపిడ్స్, యూరియా, ఎలక్ట్రోలైట్లు కలయికతో పిండం వృద్ధి చెందడం ప్రారంభమవుతుంది. 8 నుంచి 11 వారాల పిండం ఉమ్మనీరు మింగటం, మూత్ర విసర్జన చేయడం జరుగుతుంది. 34 వారాలు వచ్చే సరికి ఉమ్మనీరు శాతం పెరిగి సుమారు 800 మిల్లీ లీటర్లకు చేరుకుంటుంది. 40 వారాలు వచ్చే సరికి ఇది 600 మిల్లీ లీటర్లకు పడిపోతుంది. సాధారణంగా 40 వారాలు పూర్తయిన తర్వాత శిశువు జన్మిస్తుంది.

### గర్భంలో సమస్యలు..

ఆరోగ్య సమస్యలు గర్భధారణ సమయంలో కీలకమైనవి. కొందరు స్త్రీలలో గర్భం దాల్చక మునుపే ఆరోగ్య సమస్యలుంటాయి. మరి కొందరిలో గర్భం దాల్చిన తర్వాత మొదలవుతాయి. వీటిలో ఉమ్మనీరు కారటం లేదా లీకవడం ఒక ప్రధాన సమస్య. ఉమ్మసంచి అపరాయువు పగిలిపోవడం వల్ల శిశువు తలకి ఎదురుగా నీరు విడుదల అవుతుంది. ఇది నెలలు నిండిన తర్వాత జరిగే దానిని 'స్పాంటేనియస్ రప్చర్ ఆఫ్ మెంబ్రేన్' అంటారు. నెలలు నిండక ముందు అంటే 37 నుంచి 38 నెలల కంటే ముందు జరిగితే 'ప్రీమెచ్యూర్ రప్చర్ ఆఫ్ మెంబ్రేన్' అంటారు.

### కారణాలు ఇవి..

బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ లేక గాయాలు లేదా ఉమ్మనీటి సంచి నిర్మాణంలో లోపాలు ఆమ్‌నియోసెంటిసిస్ టెస్టు కూడా ఒక కారణం. సాధారణంగా పుట్టుకతో వచ్చే లోపాలు గుర్తించడానికి ఈ టెస్టు చేస్తారు. ఇందులో గర్భసంచిలోకి సూదిని గుచ్చి ఉమ్మనీటిని తీసి ల్యాబ్‌లో పరీక్షిస్తారు. సమస్య తీవ్రతను బట్టి కొన్నిసార్లు ద్రావకాలు అధికంగా విడుదల అవుతాయి. మరి కొన్ని సందర్భాల్లో చుక్కలుగా నీరు ఉబికి వస్తుంది. ఇది ఒక తీవ్రమైన సమస్య. దీన్ని వీలైనంత తర్వగా పరిష్కరించాలి. లేనిపక్షంలో ఉమ్మనీరు తగ్గి నెలలు నిండకు ముందే శిశువు జన్మించడానికి కారణం అవుతుంది. ఉమ్మసంచికి రంధ్ర పడి ఉమ్మనీరు కారటం ప్రారంభించిన 24 గంటల్లోనే పిండం ఇన్‌ఫెక్షన్‌కి గురయ్యే అవకాశం ఉంది. గర్భం దాల్చిన తొలినాళ్లలోనే ఉమ్మసంచికి రంధ్రం పడితే పిండం వృద్ధికి అవరోధం ఏర్పడే అవకాశాలున్నాయి. కొన్నిసార్లు ఉమ్మ సంచికి రంధ్రం పడినప్పుడు దానంతట అదే నయం అవ్వొచ్చు.

### జాగ్రత్తలు ఇలా..

కొన్ని సందర్భాల్లో యూరిన్ లీకేజీని కూడా గర్భిణులు ఉమ్మనీరు లీకేజీగా భావించి అపోహపడతారు. దాదాపు 60 శాతం ఇలాంటి ఫిర్యాదులే ఉంటాయి. ఉమ్మనీరు లేకేజీని గుర్తించడానికి సరైన పద్ధతి లేని కారణంగా వెంటనే డాక్టర్ సంప్రదించడం ఉత్తమం. మందులు, చికిత్స పూర్తిగా కారణాలను బట్టి ఉంటుంది. ఉమ్మనీరు పరీక్ష ఫలితం ఆధారంగా చికిత్స ఉంటుంది. ఈ పరీక్షను వైద్యులు చేస్తారు. సాధారణ స్థాయి కంటే ఉమ్మనీరు తక్కువగా ఉన్నప్పుడు ఎక్కువ నీళ్లు తీసుకోవాలి.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నేరం..

## అతిక్రమిస్తే శిక్షార్హులు.. ప్రజాశక్తితో డిఎంహెచ్‌ఒ డా. ఈబి.దేవి

**అనంతపురం :** "గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నేరం.. అతిక్రమిస్తే శిక్షార్హులు" అవుతారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి (డిఎంహెచ్‌ఒ) డాక్టర్ ఈ.భ్రమరాంబికాదేవి దేవి స్పష్టం చేశారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆమె వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి పలు అంశాలను ప్రజాశక్తి ద్వారా వెల్లడించారు.

జిల్లాలో ఎక్కడైనా అనుమతులు లేకుండా ప్రయివేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లు, డయాగ్నస్టిక్స్ సెంటర్లు నిర్వహిస్తుంటే ప్రభుత్వ నిబంధనల మేరకు చట్టరీత్యా చర్యలు తప్పవు. ఎట్టి పరిస్థితుల్లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదు. అతిక్రమిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదు. లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించినా, ప్రోత్సహించినా చర్యలు తప్పవు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గర్భిణులు, బాలింతలకు వైద్య సేవలు అందించడమే కాకుండా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని, ఆడపిల్ల అయినా మగపిల్ల అయినా సమానమే అని తెలియజేసేలా స్వచ్ఛంధ సేవా సంస్థల భాగస్వామ్యంతో వివిధ మాధ్యమాల ద్వారా జిల్లాలో విస్తృతంగా ప్రచార, కార్యక్రమాలు చేపడుతున్నారు.

### డెంగీపై క్షేత్రస్థాయిలో అవగాహన

మలేరియా విభాగంలో పని చేస్తున్న సబ్ యూనిట్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, పిహెచ్‌సిల సిబ్బంది వర్షాకాలం ప్రారంభానికి ముందే ముందస్తు జాగ్రత్తలు చేపట్టి డెంగీ వ్యాధి ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించి డెంగీ వ్యాధిని కట్టడి చేయాలని సూచించాం. లార్వాలను నాశనం చేయడం, దోమల ఉత్పత్తిని తగ్గించడం, ఫ్రైడే డ్రై డే, వెక్టార్ కంట్రోల్ హైజిన్ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం ద్వారా డెంగీ వ్యాధి ప్రబలకుండా చేయవచ్చు. ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి డెంగీ వ్యాధి గురించి అవగాహన కల్పిస్తున్నాం.

### స్క్రీనింగ్‌తోనే క్యాన్సర్ నివారణ

ప్రస్తుత సమాజంలో ప్రజలను పీడిస్తున్న క్యాన్సర్ వ్యాధి నివారణ కేవలం స్క్రీనింగ్‌తోనే సాధ్యమని క్షేత్ర స్థాయిలో ప్రచారం చేస్తున్నాం. క్యాన్సర్లు వివిధ మార్గాల ద్వారా వ్యాపిస్తాయి. ప్రధానంగా రొమ్ము కాన్సర్, గర్భాశయ

తరువాయి 5వ పేజీలో



# SRINIVASA NEURO & MULTI SPECIALITY HOSPITAL

14-455, Opp.Thippaiah Motor Hero Show Room,
Kamala Nagar, ANANTHAPURAMU-515001, A.P.,

TESTS AVAILABLE
ENMG (Nerve Conduction Study)
మరియు E.E.G

24 గంటల పాటు ల్యాబ్ సౌకర్యం కలదు.

24/7 Emergency Services

మూర్ఛరోగం, పక్షవాతం, దీర్ఘకాలిక తలనొప్పి, నరాలబలహీనత, వణుకురోగం, మెడ, నడుము, కండరాల నొప్పులు, మతిమరుపు మొదలగు అన్ని రకములైన నరముల సంబంధిత వ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు.

Dr. B.Venkata Ramana
M.D.(Gen), D.M. (Neurology)
NEUROLOGIST
Ex. Assistant Professor Neurology, SVIMS, Thirupathi

అపారమైన అనుభవం కలిగిన న్యూరో ఫిజిషియన్ డాక్టర్ బి. వెంకటరమణ గారి ఆధ్వర్యంలో నడపబడుతున్న మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి

డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

# విజిఎస్ మహావీర్ డయాగ్నస్టిక్

Opp:Gemini colour Lab, khaja Nagar, Anantapur. Cell: 9849269231

ప్రజాసేవే పరమావధిగా పేద ప్రజలకు మెరుగైన వైద్యంను అందిస్తూ...
సమాజంలో వైద్య వృత్తికే వన్నె తెచ్చిన ఎందరో మహనీయులకు
"డాక్టర్స్ డే శుభాకాంక్షలు"

Thyrocare®
Think Thyroid. Think Thyrocare.

డా॥.జి.విల్సన్
ప్రైవేట్ ల్యాబ్ ఓనర్స్ మరియు టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,
నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఫోరం రాష్ట్ర కో॥కన్వీనర్

ధూమపానం ఆరోగ్యానికి హానికరం
సంపూర్ణ ఆరోగ్యానికి అవరోధం...

25 YEARS
CELEBRATING 25 YEARS OF EXCELLENCE

# శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర చెస్ట్ & అలర్జి క్లినిక్

13-2-542, రైల్వే స్టేషన్ దగ్గర, రామచంద్రనగర్, అనంతపురం.
ఫోన్ : 08554-238711, 9247057626

అలర్జి, ఆస్తమా, టి.బి., పొగత్రాగటం మరియు ఊపిరితిత్తులకు సంబంధించిన అన్ని రకాల సమస్యలకు చికిత్స కోసం సంప్రదించండి.

ల్యాబ్ మరియు X-Ray సౌకర్యం కలదు.

X-Ray

SLEEP LAB
Pulmonary Function Test
*DLCO***
LAB

Dr. R.Sudhindra
M.D.,(TB & RD)
Chest Physician, Anantapur

అధునాతనమైన కంప్యూటర్ పరికరం (పిఎఫ్‌టి) ద్వారా ఊపిరితిత్తుల సామర్థ్యం కనుగొని మెరుగైన చికిత్స అందించబడును.

ADVANCED IVF CENTRE IN ANANTAPUR AT AFFORDABLE COST

# SHREYA HOSPITAL FERTILITY CENTRE

( టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్ )

# శ్రేయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

కిడ్నీకేర్, యూరాలజి & గైనకాలజి సెంటర్

H.No 13-2-143, Shirdi Nagar, Near RTC Bus Stand, ANANTHAPURAMU
Ph: 08554-224999, Cell : 9494745376, 9885212706

FACILITIES AVAILABLE
- CONSULTATION AND COUNCELLING
- HORMONAL EVALUATION
- USG (ULTRASOUND)
- SEMEN ANALYSIS
- IUI
- IVF/ICSI
- LAPROSCOPY FOR INFERTILITY
- HYSTEROSCOPY
- PESA, TESA,TESE, MICRO TESE
- OOCYTE/EMBRYO FREEZING

సేవలు :-
* కన్సల్టేషన్ & కౌన్సిలింగ్
* కంప్యూటరైజ్డ్ సెమెన్ అనాలసిస్ * ఫర్టిలిటీ USG స్కాన్
* సంవత్సర కాలంగా ప్రయత్నిస్తున్న సంతానం కలగలేదా ?
* నెలసరి క్రమంగా రాని స్త్రీలు, తరచుగా గర్భస్రావం జరిగే స్త్రీలు ?
* హార్మోన్ల లోపం థైరాయిడ్ వంటి సమస్యలు కలిగిన స్త్రీలు ?
* వీర్యకణాల సమస్యలతో బాధపడుతున్నారా ?
* ఫైబ్రాయిడ్స్, ఎండోమెట్రోయాసిస్ వల్ల గర్భం రావట్లేదా ?
* PCOD మరియు ఫాలోపియన్ ట్యూబ్స్ మూసుకు పోయినందువల్ల సంతానలేమి సమస్యా ?

అడ్వాన్స్‌డ్ ల్యాపరోస్కోపిక్ ఆపరేషన్లు చేయబడును

కిడ్నీలో రాళ్ళు లేజర్ ఆపరేషన్ (RIRS)

అన్నిరకాల మూత్రపిండాల సమస్యలకు అధునాతనమైన పద్ధతుల్లో వైద్య సేవలు అందించబడును.

డా॥ జి. చంద్రమోహన్
MBBS, MS, M.CH (Urology)
యురాలజిస్ట్

డా॥పి.రాజ్యలక్ష్మి
MBBS, DGO.
ప్రసూతి & గర్భకోశ వ్యాధి నిపుణులు

అత్యాధునికమైన ల్యాబ్, X-Ray, ECG, Ultrasound సౌకర్యం కలదు

అర్హులైన వారికి ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయబడును.

సంప్రదించు వేళలు : ఉ॥10 -00 ని॥ నుండి మ॥ 2-30 గం॥ వరకు & సా॥ 6-00 గం॥ నుండి రాత్రి 8-00 గం॥ల వరకు

# స్నేహలత హాస్పిటల్స్

అధునాతన స్త్రీ మరియు శిశు సంరక్షణ ఆసుపత్రి

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

#13-3-508, గంగ గౌరి సినీ కాంప్లెక్స్ ఎదురుగా, ఖాజా నగర్, అనంతపురం
ఫోన్: 08554-277077, సెల్:91608 77077, 91609 77077.

24 HOURS SERVICE EVERYDAY

## ప్రసూతి మరియు స్త్రీ వైద్య విభాగ వైద్యులు

Dr.Aruna, M.D., D.G.O., Obstetrics & Gynaecologist

Dr.K.Pavani M.S., O.B.G., Obstetrics & Gynaecologist

Dr.A.Kaveri M.S., O.B.G., Obstetrics & Gynaecologist

Dr.M.Poojitha D.N.B., O.B.G., Obstetrics & Gynaecologist

అనంతపురం జిల్లా ప్రజల ఆదరాభిమానాలతో పాటు వారి విశ్వాసాన్ని చూరగొని గత 47 సంవత్సరాలుగా నిజాయితీతో కూడిన అత్యుత్తమ వైద్యసేవలు అందిస్తున్న సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ బి.అరుణ, MD., DGO (స్నేహలత మేడమ్) గారి ఆధ్వర్యంలో స్నేహలత హాస్పిటల్స్ నడపబడుతున్నది.

ప్రసూతి మరియు స్త్రీ వైద్య నిపుణుల బృందంచే 24 గంటలు అత్యుత్తమ సేవలు

ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్
డా॥ ఎన్.టి.ఆర్ వైద్యసేవ — పేదలందరికి ఆధునిక వైద్యం

## మా ప్రత్యేకతలు

* హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేర్
* లేబర్ మోనిటరింగ్
* పెయిన్ లెస్ లేజర్
* డయాగ్నోస్టిక్ లాబ్
* INFERTIILY
* సంతాన సాఫల్య చికిత్స (ఐ.యు.ఐ)
* అన్ని రకాలైన లాపరోస్కోపిక్ గైనకాలజీ ఆపరేషన్లు మరియు కుట్టుకోత లేని గర్భసంచి ఆపరేషన్లు చేయబడును

24 గంటలు N.I.C.U & P.I.C.U అత్యుత్తమ సేవల

- జనరల్ సర్జరీ విభాగ వైద్యులు ఆధునిక ల్యాపరోస్కోపిక్ సర్జరీ విభాగము (కోతలేని ఆపరేషన్లు)
- జనరల్ మెడిసెన్ విభాగం MICU
- యూరాలజీ మూత్రనాళ సంబంధిత వైద్య విభాగం
- డయాలసిస్ & నెఫ్రాలజీ మూత్రపిండ సంబంధిత వైద్య చికిత్స విభాగము
- అన్ని రకాల హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ దారులకు క్యాష్‌లెస్ వైద్య సదుపాయం
- ప్రభుత్వ పెంన్షనర్లకు ఉద్యోగులకు జెఎన్‌టీయు, ఒ.టి.ఆర్.ఐ, ఎ.పి.జెన్.కో ఆరోగ్య భద్రత ఉద్యోగులకు రియింబర్‌మెంట్ సౌకర్యం కలదు.

## పురిటి మరియు చిన్నపిల్లల విభాగ వైద్యులు

Dr. P.Sreekantha Reddy
M.B.B.S., D.C.H.,

Dr. Sudeepteja Reddy
MD., Pediatrics

## ఆర్థోపెడిక్స్ పాలీట్రామా, కీళ్లు మరియు ఎముకల చికిత్స విభాగ వైద్యులు



Dr. L.Abhishek
MS.MCH. FARS.MBA Ortho

Dr.Jayachandra Vaddi
M.S Ortho

Dr. Adarsh Reddy
D.Ortho MCH Ortho

## మన చేతుల్లోనే

# ఆస్తమా నియంత్రణ

## డాక్టర్ రంగు సుధీంద్ర

**ప్రజాశక్తి-అనంతపురం**

నిత్యం పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, పారిశ్రామికీకరణ, అపరిశుభ్రత, తదితర కారణాల వల్ల నానాటికీ ఆస్తమా వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగిపోతోంది. ప్రపంచం వ్యాప్తంగా ప్రతి వందమందిలో పదిమందికి పైగా ఆస్తమాతో బాధపడుతున్నారు. ఈనేపథ్యంలో డాక్టర్స్ డే సందర్భంగా అనంతపురంలో దశాబ్ధకాలంపైగా అత్యున్నత వైద్యసేవలు అందిస్తూ ఆస్తమా, అలర్జీ, టిబి, పొగతాగటంపై అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న డాక్టర్ రంగు సుధీంద్ర ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్యూలో పలు విషయాలను వివరించారు.

మానసిక ఒత్తిళ్లు, ఘాటైన వాసనలు, శరీరానికి సరిపడని వస్తువులను తినటం వంటి వాటితోపాటు కొన్ని సైకలాజికల్ సమస్యలు ఆస్తమాకు ప్రేరకాలుగా చెప్పవచ్చు. ఆస్తమా వ్యాధిగ్రస్తులు దేనికి ఎక్స్‌పోజ్ అయితే వ్యాధి ప్రభావం చూపుతుందో తెలుసుకుని అలాంటి వాటికి దూరంగా ఉండాలి.

**ప్రశ్న : ఆస్తమా అనగా?**

**డాక్టర్ :** ఆస్తమా ఊపిరితిత్తుల్లోని శ్వాసనాళాలకు సంబంధించింది. శ్వాసనాళాల్లో కలిగే అలర్జీని ఆస్తమాగా పిలుస్తారు. ఈ వ్యాధి లక్షణాలున్న వారు తరచు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతారు. శ్వాసనాళాల గోడల్లోని కండరాలు బిగుసుకుపోవటం, శ్వాసనాళాల్లోని లైనింగ్ కణాలు ఉబ్బటం, శ్వాసనాళాల్లో అధికంగా మ్యూకస్ (గళ్ల) పేరుకు పోవటం వల్ల శ్వాసలో ఇబ్బందులు కలుగుతుంది. ఇలాంటి లక్షణాలు కనబడితే ఆస్తమాగా గుర్తిస్తాం.

**ప్ర : ఇది ఎవరెవరికి వస్తుంది?**

**డా :** ఇది వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి. అలా అని అందరికీ వస్తుందని చెప్పలేం. అయితే అంటువ్యాధి మాత్రం కాదు. అన్నిరకాల వయస్కులకు ఆస్తమా వచ్చే అవకాశాలున్నాయి. చిన్నప్పుడే ఆస్తమాను గుర్తిస్తే వయస్సు పెరిగే కొద్దీ సరైన మందులు వాడితే జబ్బు నుంచి పూర్తిగా కోలుకోవచ్చు.

**ప్ర : వ్యాధి రావడానికి కారకాలు?**

**డా :** జలుబు, శ్వాసకోస వైరల్ ఇన్ఫెక్షన్స్, దుమ్ము, ధూళి, పూల పుప్పొడి, పక్షి ఈకలు, బొద్దింకలు, చల్లని, వేడి గాలి, వాతావరణ మార్పులు, పొగతాగటం, పొగ ప్రదేశాల్లో నివశించటం, పెంపుడు జంతువులు, బొచ్చుకుక్కలు, తదితర వాటి వల్లే వ్యాధి వచ్చే అవకాశం ఉంది.

కాగా దగ్గు, గళ్ల పడటం, నిద్రలో పిల్లి కూతలు, శ్వాసలో ఈలలు, శ్వాస తీసుకోలేకపోవడం, శ్వాస తీసుకోవడంలో వింతధ్వనులు రావటం, ఛాతీ బిగుసుకుపోవటం వంటి లక్షణాలు ఆస్తమా వ్యాధిగ్రస్తుల్లో కనపడుతాయి. ఆస్తమా ఏకాలంలోనైనా ప్రభావం చూపవచ్చు. సరైన చికిత్స తీసుకోకపోతే ఊపిరితిత్తుల సామర్థ్యం తగ్గి నిత్యం భాదపడాల్సి వస్తుంది.

**ప్ర : ఎలాంటి నిర్ధారణా పరీక్షలు ఉన్నాయి?**

**డా :** ఆస్తమాను లంగ్ పంక్షన్, పీక్ ఫ్లో మీటర్, ఎక్స్‌రే, తదితర రక్త పరీక్షల ద్వారా నిర్ధారణ చేయవచ్చు. లంగ్ పంక్షన్ పరీక్ష ద్వారా ఊపిరితిత్తుల సామర్థ్యం కనుగొనవచ్చు. ఊపిరితిత్తుల సామర్థ్యం పెంచుకునేందుకు మందులు వాడాల్సి ఉంటుంది. పీక్ ఫ్లో మీటర్‌తో రోగి ఇంటి వద్దే ఉండి జబ్బు తీవ్రతను తెలుసుకోవచ్చు. ఎక్స్‌రే, రక్త పరీక్షల ద్వారా ఊపిరితిత్తుల్లోని ఇన్ఫెక్షన్, ఇసనోఫిలియా వంటివి తెలుసుకోవచ్చు.

**ప్ర : ఎలాంటి మందులు వాడాలి?**

**డా :** ఆస్తమా అటాక్ వచ్చినప్పుడు సత్వరం తగ్గించే రిలీవర్స్ వాడటం ఉత్తమం. సాధారణంగా వచ్చే ఆస్తమాకు ప్రివెంటర్స్ దీర్ఘకాలంగా వాడాల్సి ఉంటుంది. ప్రివెంటర్స్ దీర్ఘకాలం వాడటం వల్ల ఆస్తమాను నియంత్రణలో ఉంచుకోవచ్చు. అయితే రిలీవర్స్ పూర్తిగా స్టెరాయిడ్స్ కావటంతో శరీరంలోని మిగిలిన అవయవాలపై ప్రభావం చూపుతాయి. అత్యవసరం అయినపుడు మాత్రమే రిలీవర్స్ వాడటం మంచిది.

**ప్ర : సివియర్ ఆస్తమా అటాక్ వస్తే ఏం చేయాలి?**

**డా :** ఎలాంటి మానసిక, శారీరక ఒత్తిడికి లోనుకాకుడదు. బిగుతు వస్తువులు ధరించకుండా ఉండటం మంచిది. రిలీవర్ మందు 3, 4 సార్లు పీల్చాలి. ప్రశాంతంగా ఉండాలి. నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలి.

శ్రీ లక్ష్మి వెంకటేశ్వర చెస్ట్ అండ్ అలర్జీ ఆసుపత్రి

# గర్భసంచిలో గడ్డలపై అప్రమత్తత అవసరం

## గైనకాలజిస్టు డాక్టర్ శ్వేత

**ప్రజాశక్తి-అనంతపురం**

మహిళల శరీరంలో అతి ముఖ్యమైన భాగం గర్భాశయం. మహిళ గర్భం ధరించిన తర్వాత పిండం పెరిగి పెద్దయ్యేది కూడా గర్భసంచిలోనే. జీవి పునరుత్పత్తికి ఎంతో కీలకమైనది ఇదే. ఎంతో ప్రాధాన్యత ఉన్న గర్భాశయానికి గడ్డల నుంచి ముప్పు కలుగుతోంది. గర్భాశయంలో పెరిగే అంత హానికరం కాని గడ్డలు లేక కణతులివి. వీటినే ఫైబ్రాయిడ్స్ అంటారు. ఇవి గర్భాశయ కుహరంపై ప్రభావాన్ని చూపడమే కాక దాన్ని శిథిలం చేస్తున్నాయి. ప్రపంచంలో కోట్లాది మందిని గర్భధారణకు దూరం చేయడంతో పాటు శారరీకంగా, మానసికంగా కుంగదీస్తున్నాయి. గర్భసంచిలో ఎర్పడే ఈ గడ్డలు (ఫైబ్రాయిడ్స్) ఏమిటి? వాటిని ఎలా నిర్ధారించాలి? చికిత్సలేమిటి? 'డాక్టర్స్ డే సందర్భంగా శ్రీ స్వర మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి గైనకాలజిస్టు డాక్టర్ శ్వేత వివరించారు.

గర్భసంచిలో గడ్డలు ఎందుకు ఏర్పడతాయో ఇప్పటికీ కచ్చితంగా వైద్యశాస్త్రం స్పష్టం చేయలేకపోతోంది. కానీ దీనికి కొన్ని కారణాలను మాత్రం గుర్తించారు. కొంతవరకు జన్యుపరంగా ఇవి ఏర్పడే అవకాశముంది. ఈస్ట్రోజెన్‌హార్మోను వీటిని ప్రభావితం చేస్తున్న విషయాన్ని మాత్రం పరిశోధనల్లో తెలుసుకున్నారు. ఫైబ్రాయిడ్స్ కొందరిలో వేగంగా మరికొందరిలో నెమ్మదిగా పెరుగుతున్నాయి. కొన్ని ఎప్పుడూ ఒకే పరిమాణంలో ఉండొచ్చు. కొన్ని వాటంతటవే కుంచించుకుపోవచ్చు. నెలసరి నిలిచిపోయిన తర్వాత సహజంగానే ఈస్ట్రోజెన్ ఉత్పత్తి తగ్గుతుంది కాబట్టి ఫైబ్రాయిడ్లు కూడా కొంత మందిలో చిన్నగా మారుతుంటాయి. కొన్నైతే రాళ్లలా గట్టిపడిపో తుంటాయి. ఇలా గర్భాశయ కండరాల్లో అసహజంగా ఏర్పడే సాధారణ కణుతుల వల్ల పదిహేను నుంచి ఇరవై శాతం మంది బాధపడుతున్నారు.

**గర్భసంచిలో గడ్డల సమస్య పిల్లలు**

పుట్టే వయసులో (15-45 ఏళ్లలో) ఉన్న స్త్రీల్లో ఎక్కువగా కనబడుతుంటుంది. వీటి వల్ల చాలా మంది మహిళలు గర్భధారణకు దూరమవుతున్నారు. సంతానం కలిగే వయస్సులో ఈ గడ్డలు ఎక్కువగా ఏర్పడుతున్నాయి. వీటిని చాలా మంది క్యాన్సర్ కణితులేమోనని భయపడిపోతుంటారు. నిజానికి గర్భసంచిలో తలెత్తే గడ్డల్లో ఫైబ్రాయిడ్ గడ్డలే అధికం. వీటికి క్యాన్సర్తో సంబంధమేమీ లేదు.

**ఎక్కడ ఏర్పడతాయి..**

ఈ గడ్డలు చిన్న బఠాణీ గింజంత పరిమాణం మొదలుకుని పెద్ద పుచ్చకాయంత పరిమాణం వరకూ పెరగొచ్చు. ఈ కణతులు గర్భసంచి గోడల కణాల నుంచే పుట్టుకొచ్చి, అక్కడే గడ్డల్లా ఏర్పడుతుంటాయి. ఇవి గర్భసంచి లోపల, మీద.. ఎక్కడైనా ఏర్పడొచ్చు. ఒకే సమయంలో ఒకటి కన్నా ఎక్కువ గడ్డలు కూడా ఉండొచ్చు. ఫైబ్రాయిడ్లు చిన్నగా ఉన్నప్పుడు పైకి ఎలాంటి లక్షణాలూ కనబడవు.

**చికిత్స నివారణ మార్గాలు..**

ఇవి ఉన్న సంగతే గుర్తించలేరు. డాక్టర్లు పొత్తికడుపును పరీక్షిస్తున్నప్పుడో, గర్భం ధరించినపుడు అల్ట్రాసౌండ్ పరీక్ష చేస్తున్నప్పుడో అనుకోకుండా బయటపడుతుంటాయి.

**ఎందుకొస్తాయి..**

శరీరంలో అవసరమైన హార్మోన్ల విడు దల ఒక క్రమంలో జరగాలి. అయితే హార్మోన్లలో ముఖ్యమైన ఈస్ట్రోజన్ అందరిలోనూ ఒకేలా విడుదల కాదు. కొంతమందిలో ఎక్కువగా విడుదలైతే, ఇంకొందరిలో తక్కువగా విడుదలవుతుంది. ఈ హెచ్చుతగ్గుల వల్ల గర్భాశయంలో కణతులు ఏర్పడతాయి. ఊబకాయం ఉన్న వారిలోనూ ఈ కణుతులు ఉంటాయి. సంతానం లేని మహిళల్లోనూ ఇవి ఎక్కువగా ఉంటాయి.

**ఫైబ్రాయిడ్స్ రకాలు**

గర్భాశయంలో ఏర్పడే ఫైబ్రాయిడ్స్ (కణుతులు) ముఖ్యంగా మూడు రకాలు. గర్భాశయ లోపలి పొరకు ఆనుకుని ఉండేవి. సబ్ ఎండోమెట్రియల్ ఫైబ్రాయిడ్స్, కండరాల్లో ఏర్పడే వాటిని ఇంట్రామస్క్యులర్ ఫైబ్రాయిడ్స్ గాను, కండరాలకు బయట ఉండే వాటిని ఎక్స్టర్నల్ ఫైబ్రాయిడ్స్‌గా వర్గీకరించారు.

**ఫైబ్రాయిడ్స్ క్యాన్సర్ కాదు**

చాలామంది అపోహపడేటట్టు గర్భసంచిలో గడ్డలు క్యాన్సర్ గడ్డలు కావు. ఇవి అంత ప్రమాదకరమైనవి కావు. కానీ ఇవి పరిమాణం ఎక్కువై పక్కభాగాలను నొక్కుతుంటే రకరకాల బాధలు మొదలవుతాయి. ప్రధానంగా నెలసరి సమయంలో రుతుస్రావం ఎక్కువగా, ఎక్కువరోజులు అవుతుంది. నెలసరి కూడా త్వరత్వరగా వచ్చేస్తుంది. రుతుస్రావం ఎక్కువగా కావడం వల్ల రక్తహీనత తలెత్తొచ్చు. గడ్డలను తనికీ చేయించుకుని, అవసరమైతే వెంటనే చికిత్స చేయించుకోవడం చాలా అవసరం.

# పేదలకు 'కార్పొరేట్' వైద్యమే లక్ష్యం

## అత్యాధునిక సదుపాయాలతో 'వైఎస్ఆర్' ఆసుపత్రి - ఎండి కేతిరెడ్డి మోహన్‌రెడ్డి

**ప్రజాశక్తి-అనంతపురం**

పేద, మధ్య తరగతి వారికి తక్కువ ఖర్చులతో కార్పొరేట్ వైద్యసేవలను అందించడమే తమ లక్ష్యమని 'వైఎస్ఆర్' ఆసుపత్రి ఎండి డాక్టర్ కేతిరెడ్డి మోహన్‌రెడ్డి తెలిపారు. డాక్టర్స్ డే ప్రత్యేక అనుబంధం సందర్భంగా ప్రజాశక్తితో ఆయన పలు విషయాలను పంచుకున్నారు.

మధ్య తరగతి వారికి తక్కువ ఫీజులతో కార్పొరేట్ వైద్యం అందించాలన్న సదుద్దేశంతో వైఎస్ఆర్ అభిమాని అయిన తాను అనంతపురంలో వైఎస్ఆర్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని స్థాపించినట్లు చెప్పారు. వంద పడకల సామర్థ్యం ఉన్న ఈ ఆసుపత్రిలో అత్యున్నత ప్రమాణాలతో అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చినట్లు వివరించారు. 24 గంటల అత్యవసర మెడికల్, యాక్సిడెంట్, ప్రసూతి సేవలందిస్తున్నట్లు వివరించారు. ఆర్థోపెడిక్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, డయాబెటిస్, కార్డియాలజీ విభాగాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన వైద్యనిపుణులతో చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. ఆర్థోపెడిక్ జిల్లాలో ఎక్కడా లేని విధంగా తుంటికీలును, మోకాలిచిప్పను మార్పిడి చేస్తామన్నారు. ఇదే మార్పిడి ప్రధాన నగరాల్లో రూ.2.50 లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. తమ ఆసుపత్రిలో అందుబాటు ధరల్లో చేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఇలాంటి చికిత్స కోసం హైదరాబాద్, బెంగుళూరు వంటి ప్రదేశాలకు వెళ్లే వారని ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా ఇక్కడే చికిత్స చేస్తున్నట్లు తెలిపారు.

అలాగే ప్రముఖ స్త్రీవ్యాధి నిపుణులు డాక్టర్ సుగుణ ప్రసూతి వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అన్ని రకాల శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు, రీయింబర్స్‌మెంట్ సదుపాయం, హెల్త్ ఇన్సూరెన్సు కార్డుదారులకు క్యాష్లెస్ వైద్యసేవలను అందుబాటులో ఉంచామన్నారు.

జిల్లాలో ఎక్కడా లేని విధంగా తుంటికీలును, మోకాలచిప్పను మార్పిడి చేస్తామన్నారు. ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చే వారికి నయం చేయడమే లక్ష్యంగా వైఎస్ఆర్ ఆసుపత్రి పని చేస్తోందన్నారు. భవిష్యత్తులోనూ ఇలాగే కొనసాగిస్తూ ముందుకు సాగుతామన్నారు.

ముఖ్యంగా పేద మహిళల కోసం వైఎస్ఆర్ మహిళా ఆరోగ్య సురక్ష పథకాన్ని తమ ఆసుపత్రి తరపున అందిస్తున్నట్లు తెలిపారు. తెల్లరేషన్ కార్డుదారులకు ఈ పథకం ద్వారా గర్భిణులకు ప్రసూతి సేవలు అతితక్కువ ఫీజులతో చేస్తున్నట్లు చెప్పారు. తమవంతుగా జిల్లాలోని తెల్ల కార్డుదారులకు పేద, మధ్యతరగతి వారికి తక్కువ ఫీజులతో నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. పెడిక్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, డయా బెటిస్, కార్డి యాలజీ విభాగాలలో సుదీర్ఘ అనుభవం కలిగిన వైద్య నిపుణులతో చికిత్స అందిస్తు న్నట్లు వివరించారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నేరం..

2వ పేజీ తరువాయి..

ముఖ ద్వార క్యాన్సర్, నోటి క్యాన్సర్లు అత్యధికంగా వ్యాపిస్తాయి. వీటిని ప్రాథమిక దశలో గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే నయమవుతాయి. ప్రభుత్వం కూడా ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని నిర్ణయం తీసుకుంది. వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారు. 18 ఏళ్ల పైబడిన పౌరులందరూ తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలి. అలాగే పొగాకు , వాటి ఉత్పత్తులైన సిగరెట్, బీడీ, గుట్కా, ౖకెని, జర్ధా వంటి వాటికి దూరంగా ఉండాలి.

**క్షయ (టిబి) నియంత్రణకు కృషి**

క్షయ వ్యాధి సంక్రమణ పరీక్ష, సివై-టిబి చర్మ పరీక్ష(క్షయ సోకిన రోగితో పాటు నివసించే వ్యక్తులకు చేసే పరీక్ష) చేయడం ప్రారం భించాం. ఈ పరీక్షను క్షేత్రస్థాయిలో పరీక్షని సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నాం.

రానున్నది వర్షాకాలం కావటంతో క్షేత్ర స్థాయిలో సీజనల్ వ్యాధులు విస్తరించకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసకోవాలి అనే అంశంపై అధికారులు, వైద్యులను సమాయత్తం చేశాం. యథావిధిగా డ్రైడేను అమలు చేస్తున్నాం. వర్షాలు కురిస్తే అతిసార, మలేరియా, టైఫాయిడ్, డెంగీ, లాంటి విష జ్వరాలు ప్రబలకుండా అధికారులతో కలిసి ప్రజలు అవగాహనతో మెలగాలి. ముఖ్యం గా డయేరియా కేసులపై ప్రత్యేక దృష్టి సారించాం.

సమర్ధవంతంగా పని చేసినందుకు జిల్లా కలెక్టర్, జడ్జి నుండి ప్రశంశ అందుకుంటున్న దృష్యం

డెంగీని కట్టడి చేసేందుకు మెడికల్ ఆఫీసర్లకు తగిన ప్రణాళికలు రూపొందించాం.

**రక్తహీనత నివారణకు చర్యలు**

జిల్లాలో రక్తహీనత నమోదు అధికంగా ఉండడంతో దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. జిల్లాలో 70 శాతం రక్త హీనత ఉందని గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో 4 శాతం సివియర్ రక్తహీనత ఉంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రక్తహీనత ప్రభావం తగ్గించే ప్రణాళికలు సిద్ధం చేశాం.

**ప్రభుత్వ వైద్యశాలల్లో నాణ్యమైన చికిత్స**

జిల్లా వ్యాప్తంగా 45 పిహెచ్‌సిలు, 25 అర్బన్ హెల్త్ సెంటర్లలో నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. కంప్యూట రైజ్డ్, టెలిమెడిసిన్ వంటి ఆధునిక సౌకర్యాలతో క్షేత్ర స్థాయిలో ప్రజలకు వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి మండలానికి రెండు ఆసుపత్రులు, ఇద్దరు వైద్యులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.

**ప్రభుత్వాసుపత్రుల్లోనే ప్రసవాలు**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలపై ప్రత్యే దృష్టి సారించాం. ప్రతి పిహెచ్‌సిలో ప్రతి నెలా 10, సిహెచ్‌సిలో 60, ఏరియా ఆసుపత్రుల్లో 120 ప్రసవాలు క్రమం తప్పకుండా జరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. క్షేత్రస్థాయిలో మందుల కొరత రాకుండా ఎప్పటికప్పుడు ఇండెంట్ పెట్టి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. 104, 108, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవల్లో ఇబ్బందులు లేకుండా ప్రజలకు అందేలా కృషి చేస్తున్నాం.

మీ హాస్పిటల్ జీవ వైద్య
వ్యర్థాలను కలుషితం చేయకండి / చేయనీకండి...
జీవ వైద్య వ్యర్థ పదార్థాల నుంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం
మేము అందిస్తాము ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని...
SRIVEN ENVIRON TECHNOLOGIES
we deliver healthy environment
M/S శ్రీవెన్ ఎన్విరాన్ టెక్నాలజీస్
కామన్ బయోమెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ, ఆథరైజ్డ్ బై ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
సర్వే నెం : 277-1ఎ, దంపెట్ల గ్రామం, బత్తల పల్లి మండలం,
అనంతపురం జిల్లా - 515661 e-mail : tashok0106@gmail.com
సెల్ : 95734 89997,
Don't mix the bmw into the municipal waste ,use bmw covers for proper segirigation and don't throw the bmw out side and all the hospitals,clinic, Labs tie up with bmw facility for giving best services and to protect environment...
గమనిక : రూల్ 4(సి)- ల్యాబొరేటరి వ్యర్థాలను(WHO & NACO గైడ్‌లెన్స్ ప్రకారం) ముందుగానే ట్రీట్‌మెంట్ చేసి ఇవ్వాలి. రూల్ 4(యఫ్)- జీవవైద్య వ్యర్థాలను మున్సిపాలిటి చెత్తతో కలిపి ఇవ్వకూడదు. రూల్ 5(యస్)- క్లోరినేటెడ్ ప్లాస్టిక్ బ్యాగులను ఖరీదుతో సరఫరా చేయబడును. రూల్ 8(1)- విభజించని జీవవైద్యవ్యర్థాలను ఇతర వ్యర్థాలతో కలుపకూడదు.
జీవవైద్య వ్యర్థాలను ఖచ్చితంగా నిర్ణయించిన రంగులుగల క్లోరినేటేడ్ రహిత ప్లాస్టిక్ బ్యాగులలో మాత్రమే ఇవ్వవలెను.

SAMHITHA HOSPITAL
MULTI SPECIALITY
A PATH TO HEAL
సంహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
24/7 EMERGENCY SERVICES
మా కన్సల్‌టెంట్ డాక్టర్లు
జనరల్ మెడిసిన్, ఎమర్జెన్సీ & డయాబెటాలజీ — డా॥ రవి శ్రీనివాస్, MBBS, MD, (Gen. Med.), C-Diab., Trained with American Diabetic Association Certificate Programme, Trained with European Society of Hypertension
ట్రామా & జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ — డా॥ కె. గుణ నిఖిల్, MBBS, MS. (Orthopaedics), Ex. Registrar, Manipal Hospital, Bangalore. (Govt. Medical College, Kurnool)
గైనకాలజీ స్త్రీల వ్యాధుల ప్రత్యేక నిపుణులు — డా॥ యస్. నైమా, MBBS, MS, (OBG), SV Medical College, Tirupathi.
ల్యాపరోస్కోపి సర్జన్ — డా॥ యం. శ్రీధర్ సుబ్బరాజు, MBBS, MS, (General & Laparoscopic Surgeon), Fellowship in Minimal Access Surgeries in Niilm University in colaboration with World Laparoscopy Hospital
రుమటాలజిస్ట్ — డా॥ ఎ. సృజన, MD., DM., (Rheuma), Our Visiting Rheumatologist
ఆర్.యం.ఓ. సంహిత హాస్పిటల్ — డా॥ సి. జగదీష్, MBBS, MBA Hospital Management, Ex. Resident Medical Officer, Narayana Medical College, Nellore.
డోర్ నెం. 12-2-971, సాయినగర్ 3వ క్రాస్, శ్రీనేత్ర ఇ.ఎన్.టి. & ఐ కేర్ హాస్పిటల్ ఎదురుగా అనంతపురం - 515 001. (ఆం.ప్ర.)
samhithahospitalatp@gmail.com
అడ్రస్ కొరకు స్కాన్ చేయండి
మా స్పెషాలిటి సర్వీసులు
జనరల్ మెడిసిన్ | యూరాలజీ
ఎమర్జెన్సీ మెడిసిన్ | న్యూరాలజీ
క్రిటికల్ కేర్ 24/7 | గ్యాస్ట్రో ఎంటరాలజీ
ఆర్థోపెడిక్ సర్జరీ | ఆంకాలజీ
మోకాలు రీప్లేస్‌మెంట్ | ఇ.ఎన్.టి.
ల్యాపరోస్కోపి సర్జరీ | నెఫ్రాలజీ
జనరల్ సర్జరీ | ప్లాస్టిక్ సర్జరీ
గైనకాలజి, స్త్రీల వ్యాధులు | బేరియాట్రిక్ సర్జరీ
చిన్నపిల్లల వైద్యులు | రుమటాలజీ
మోకాలు మరియు వెన్నముక చికిత్సలు
గైనకాలజి, స్త్రీల వ్యాధులకు చికిత్సలు
న్యూరో (మెదడు) చికిత్సలు
మా హాస్పిటల్ ప్రత్యేకతలు
అత్యాధునిక ICU, ICCU
అత్యాధునిక ల్యామినర్ సర్జికల్ థియేటర్
24 / 7 క్యాజువాలిటీ లైఫ్ సపోర్ట్
ఎ/సి. స్పెషల్ డీలక్స్ రూమ్స్
అత్యాధునిక మెడికల్ పరికరములు
24 / 7 ఫార్మసి & డయాగ్నొస్టిక్స్
50 పడకల మల్టీ స్పెషలిటీ హాస్పిటల్
24 / 7 అంబులెన్స్ సదుపాయం
అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి
08554 - 221122 Cell : 90599 60599

PRIME HOSPITAL
MULTI SPECIALITY HOSPITAL
# 28-758-1, 80 Feet Road, Sangamesh Nagar, ANANTHAPURAMU (A.P.)
Cell:7799304046, 08554 230048
SUPER SPECIALITIES
• CARDIOLOGY
• NEUROLOGY
• UROLOGY
• PAEDIATRIC SURGERY
• NEURO SURGERY
• PLASTIC SURGERY
• LAPROSCPPIC SURGERY
• ORTHO SCOPIC SURGERY
• GASTRO ENTEROLOGY
• JOINIT REPLACEMENT SURGERY
• MAXILLO FACIAL SURGERY
• DENTAL SURGERY
24/7 EMERGENCY SERVICE
SPECIALITIES
• GENERAL MEDICINE
• GENERAL SURGERY
• OBSTERICS & GYNAWCOLOGY
• ORTHO SURGERY
• EMERGENCY TRAUMA
• DIABETOLOGY
• DERMATOLOGY
• CHEST HYSICIAN
• PHYSIOTHERAPY
• CLEFTLIP & PALATE SURGERY

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ప్రజాసేవే పరమావధిగా పేద ప్రజలకు మెరుగైన వైద్యంను అందిస్తూ...
సమాజంలో వైద్య వృత్తికే వన్నె తెచ్చిన ఎందరో మహనీయులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు"
Dr. Bidhan Chandra Roy
SREE NETHRA HOSPITAL
✦ ENT ✦ EYE ✦ GENERAL MEDICINE
VISION BECOMES REALITY
శ్రీ నేత్ర హాస్పిటల్
Sai Nagar 3rd Cross, ANANTHAPURAMU.
Ph : 08554-241133, Cell : 94402 85832, 9440285712
E.H.S.
మా హాస్పిటల్ నందు
డా॥ ఎన్.టి.ఆర్. వైద్యసేవ, ఇ.హెచ్.ఎస్. (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్)
మరియు ఆరోగ్య భద్రత (ఆంధ్రప్రదేశ్ పోలీస్), APCPDCL, AP-GENCO, AP-TRANSCO
ఉద్యోగులకు కంటికి ఉచిత వైద్య పరీక్షలు, ఆపరేషన్లు చేయబడును.
గమనిక : అన్ని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల హెల్త్ కార్డులు వర్తించబడును
STAR
DIAGNOSTICS, CT SCAN & MRI CENTRE
GE Signa Explorer MRI 1.5 Tesla Digital (16 Channel)
GE Revolution ACT CT Scan (50 Slice)
Colour Doppler & Ultra sound
Digital X -Ray
Mammography
Surya Nagar Bus-stop, ANANTHAPURAMU. Cell: 98490 49718, 94402 85712, 94402 21354

# మెనోపాజ్ అనేది సహజ మార్పు

## అవగాహన తప్పనిసరి

## స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ ఆర్. సింధు

**తిరుమల హాస్పిటల్ అనంతపురం**

డాక్టర్ ఆర్. సింధు

మెనోపాజ్ అనేది ఆడవారిలో సహజంగానే వచ్చే మార్పు. వారికి 45 నుంచి 55 ఏళ్ళ మధ్యలో ఎప్పుడైనా పీరియడ్స్ ఆగిపోతాయి. శారీరక స్థాయిలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ హార్మోన్ల అండాశయాల ఉత్పత్తి తగ్గడం వల్ల పీరియడ్స్ ఆగిపోతాయి. సాధారణంగా అవసరం లేనప్పటికీ, రక్తం, మూత్రంలో హార్మోన్ స్థాయిలను కొలవడం ద్వారా మెనోపాజ్‌ని గుర్తించొచ్చు. మెనోపాజ్ వచ్చే ముందు వారి పీరియడ్స్‌లో మార్పులు ఉంటాయి. అంటే పీరియడ్స్ త్వరత్వరగా రావొచ్చు. లేదా ఎక్కువ సమయానికి రావొచ్చు. ఈ సమయంలో మహిళలకి వేడిగా అనిపించడం, రాత్రుళ్ల చెమటలు పట్టడం, చర్మం ఎర్రబడడం, శరీరం నుంచి వేడివేడి సెగలు రావడం, యోని పొడిబారడం, నిద్ర సమస్యలు, మానసిక సమస్యల వంటివి ఉండొచ్చు. సాధారణంగా ఆడవారి శరీర తీరు, వారు పాటించే ఆరోగ్య అలవాట్లను బట్టి ఈ పరిస్థితులు మారతాయి.



**లక్షణాలు..** మెనోపాజ్ వచ్చే ముందు కొన్ని లక్షణాలు ఉంటాయి. ఒత్తిడి, ఆందోళన, మానసిక సమస్యలు, రాత్రుళ్ల నిద్రపట్టకపోవడం, యోని పొడిబారడం, పొత్తికడుపులో నొప్పి ఇలాంటి లక్షణాలు ఉంటాయి. అతికొద్దీ మందికి స్త్రీ అండాశాయాలు చిన్న వయసులోనే పనిచేయవు. ఇది యుక్తవయసు నుండి 40 సంవత్సరాల వరకూ ఎప్పుడైనా కావొచ్చు. దీనిని అకాల అండాశయ లోపం అంటారు. దీని వల్ల స్త్రీల ఆరోగ్యం ఎఫెక్ట్ అవుతుంది.అకాల అండాశయ లోపం ఆటో ఇమ్యూన్ కావొచ్చు. అందువల్ల థైరాయిడ్, డయాబెటిస్ మెల్లిటస్ వంటి ఇతర సమస్యలతో కూడా కలిసి రావొచ్చు. దీనికి కీమోథెరపీ, రేడియోథెరపీ వంటివి కారణమవ్వొచ్చు. కొంతమంది కవలకి ఒకేలాంటి మెనోపాజ్ ఉండే అవకాశం ఉంది. నిజానికీ మెనోపాజ్ అనేది సహజ మార్పు. సాధారణంగా ఇదో సమస్య కాదు.ఈ సమస్య గురించి స్త్రీలందరికీ అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారు ముందు నుంచి సరైన ఆహారం తీసుకుంటూ మంచి డైట్ ఫాలో అయి వర్కౌట్ చేయడం వల్ల మెనోపాజ్‌లో వచ్చే సమస్యలు అంతమవుతాయి.

## సంతాన సాఫల్యతకు నమ్మదగిన నేస్తం

# హైమ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్

డాక్టర్. హైమ

భార్యాభర్తల మధ్య అవగాహన లోపం, దాంపత్య జీవితంలో సమస్యలు, భార్యాభర్తల ప్రత్యుత్పత్తి వ్యవస్థలో లోపాలు, ఇంటా బయట మానసిక ఒత్తిడి యాంత్రిక జీవనం లాంటి సమస్యలు సంతాన లేమికి ప్రధాన కారణాలు. ఇటువంటి సమస్యలకు కారణాలను సమగ్రంగా కనుగొనటానికి అంతర్జాతీయ స్థాయిలో అత్యాధునిక పరికరాలతో వ్యాధి నిర్ధారణ చేసి సంతాన సాఫల్యంలో సత్ఫలితాలను అందిస్తోంది జిల్లా కేంద్రంలోని హైమ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్, రాయలసీమలోనే మొట్టమొదటి సారిగా తొలి టెస్ట్‌ట్యూబ్ బేబిని అందించిన ఏకైక సంస్థ. ప్రజాశక్తి డాక్టర్స్ ప్రత్యేక అనుబంధ సందర్భంగా ఆమెతో పలు విషయాలపై ముఖాముఖి.

**ప్రశ్న: సంతాన సాఫల్యతకు ఎప్పుడు ఎవరు చికిత్స తీసుకోవాలి?**

**జవాబు:** సంతానలేమి తరతరాలుగా వస్తున్న సమస్య. పెళ్లి అయిన వారిలో 20 శాతం వరకు ఎదో ఒక రూపంలో దీని వలన బాధ పడుతున్న వారు ఉన్నారు. ప్రస్తుత వైజ్ఞానిక యుగంలో ఈ సమస్యలకు పరిష్కారం ఉంది. పెళ్లి అయిన దంపతులకు ఒక సంవత్సరం తరువాత కూడా గర్భం సహజంగా రాకుంటే వెంటనే డాక్టర్ సూచనలు తీసుకోవటం మంచిది. 30 సంవత్సరాలు పైబడిన వారు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవటం మరింత ఉత్తమం.



**ప్రశ్న: సంతానలేమికి కారణాలు?**

**జవాబు:** సంతాన లేమికి 40 శాతం భర్తలోను, 40 శాతం భార్యలోను, 20 శాతం ఇద్దరిలోను లోపాలు ఉంటాయి. భర్తలో వీర్య కణాలు తక్కువగా ఉండడం కానీ అసలు లేకపోవటం కాని జరుగుతుంది. భార్యలో రుతుక్రమం లోపాలు (హార్మోన్ల సమస్యలు), గర్భసంచి లోపాలు, ట్యూబ్ బ్లాక్స్, ఫైబ్రాయిడ్స్, ఎండో మెట్రియాసిస్, అండము పెరుగుదల లోపాలు, ఫెల్విక్ ఇన్ఫెక్షన్ వీటికా చికిత్స తీసుకోవడం వల్ల సంతాన భాగ్యం కలిగే అవకాశాలు అనంతలోనే అందుబాటులో ఆధునిక వైద్య సేవలు ఉన్నాయి.

**ప్రశ్న : ఎఆర్‌టి అంటే ఏమిటి?**

**జవాబు** : కృత్రిమ గర్భదారణ పక్రియ. ఐయుఐ (ఇంట్రాయుట్రైన్ సెమెన్ ఇన్ సెమినేషన్) ప్రాసెస్ చేసిన వీర్యాన్ని నేరుగా గర్భాశయంలోకి ప్రవేశపెట్టుట. ఈ పద్ధతి భర్త యొక్క సెమెన్ కౌంట్ తక్కువగా ఉన్నప్పుడు భార్యకు సర్వేకల్ సమస్యలు సర్వేకల్ యాంటీ బాడీస్ ఉన్నప్పుడు చేయు పద్ధతి

ఐవిఎఫ్-ఇటి (టెస్ట్యూబ్ బేబీ) (ఇన్విటిరో ఫర్టిలైజేషన్- ఎంబ్రియో ట్రాన్సుర్) అండమును వీర్యకణాలను ఫలదీకరించి గర్భాశయంలోకి ఐసిఎస్వి (ఇంట్రాసైటో ప్లాసిమిక్ స్పెరమ్ ఇంజక్షన్) : అండము నందు వీర్యకణములను ఇన్జెక్టు చేసి ఫలదీకరణము జరుపుతారు. ఇది వీర్యకణాలు అతి తక్కువ ఉన్న వారికి ఉపయోగం.

**పెసా (పి.ఎస్ఎ) (పర్కుటేనియన్ ఎపిడిడిమల్ స్పెర్మ్ ఆస్పిరేషన్):**

ఎపిడిడిమస్ నుంచి తీసుకునుట. యజోస్ స్పెర్మ్ (సెమిస్ వీర్యం వీర్యకణాలు అసలు లేనివారికి) పిఇఎస్ఎ చికిత్స వైద్యం అందించవచ్చును.

**ప్రశ్న: ఎవరికి చేస్తారు?**

**జవాబు:** గర్భసంచి ట్యూబ్స్ రెండు చెడిపోయి బ్లాక్ అయినప్పుడు వీర్య కణాలు తక్కువగా కాని, అసలు లేకపోవడం కాని ఎండోమెట్రిమెసిన్ గ్రేడ్ 4, ప్రిమెచ్యుర్ ఒవెరియన్ ఫెయిల్యూర్స్ మొదలగు వాటికి ఎఆరి పద్ధతి ద్వారా సంతానం కలుగునట్లు చేయవచ్చును. బ్లాస్టోసిస్టు కల్టర్ ఎంబ్రియోను 5 రోజులు ఇంక్యుబేటర్ పెంచిన తరువాత గర్భాశయంలో ప్రవేశపెట్టుట. ఈ పద్ధతి పలుమార్లు ఐవిఎఫ్ ఫెయిల్యూర్ అయినవారికి ఎంతో ఉపయోగం.

**విట్రిఫికేషన్ (ఎంబ్రియో బ్యాంకింగ్) ఐవిఎఫ్ :**

ఐసిఎస్ఐఐ పద్ధతి ద్వారా ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్ చేసినప్పుడు 3 ఎంబ్రియోస్ను గర్భాశయంలో ప్రవేశపెడతారు. ఎక్కువగా ఉన్న ఎంబ్రియోస్ను విట్రిఫికేషన్ పద్ధతి ద్వారా బ్యాంకింగ్ చేస్తారు. ఈ బ్యాంకు చేసిన ఎంబ్రియోస్ను నెక్స్ట్ పెగ్నెన్సీకి గాని ఐవిఎఫ్ సక్సెస్‌ని వారికి మరలా చేసుకునుటకు భవిష్యత్తులో ఐవిఎఫ్ పక్రియ చేయనవసరం లేకుండా డైరెక్టుగానే ఎంబ్రియో ట్రీట్ మెంట్ (ఇటి) చేయించుకోవచ్చును.

**మైక్రోస్కోపిక్ ట్యూబల్ రికెనలైజేషన్ :**

ట్యుబెక్టమీ, బటన్ హెూల్ ట్యుబెక్టమి చేయించుకున్న స్త్రీలకు మరలా శస్త్ర చికిత్స పద్ధతి ద్వారా సంతానం చేయవచ్చును.

**ప్రశ్న: హిస్ట్రోస్కోపి, ల్యాపరోస్కోపి ఎవరికి అవసరం?**

**జవాబు :** సంతాన సాఫల్యతకు అవరసమైన సాధారణ పరీక్షల ద్వారా గుర్తించలేని సమస్యలను హిస్ట్రోస్కోపి, ల్యాపరోస్కోపి ద్వారా గుర్తించవచ్చు. బ్లాక్ అయిన ట్యూబులను ఓపెన్ చేయవచ్చును. గర్భాశయం గోడలు అతుక్కొని ఉన్న విడదీయవచ్చును. (సెప్టేట్యూట్రస్). వాటిని పుట్టుకతో గర్భాశయంలో వచ్చిన తేడాలు సరిదిద్దుట. పిసిఒడి ఓవరిన్ డ్రిల్లింగ్ (అండం పెరుగుదల లోపం ఉన్నవారికి) మయోమెక్టమి గర్భసంచిలో గడ్డలు తీసివేయుట ఎండోమెట్రియాసిస్ కోసం ఓవరిన్ సిస్టెక్టమీ (అండాశయంలోని గడ్డలు మాత్రమే తీసివేయుట), టూబ్స్, పేగులు, అండాశయం, గర్భసంచి అన్నీ అతుక్కుపోయినవి విడదీయుట ఈ రకంగా టెస్టుబేబీ విధానం ద్వారా 20 సంవత్సరాల అనుభవంతో సంతాన సాఫల్యతకు కషి చేస్తున్నాం.

C M Y K

# ఆదర్శం.. బిసి రాయ్ జీవితం

## నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

**వైద్య వృత్తికి వన్నె తెచ్చిన మహనీయుడు.. పేదల వైద్యానికి నిలువెత్తు నిదర్శం బిసి.రాయ్. వైద్యుడి పేరు వింటే ఆయనే గుర్తుకు వస్తారు. ఆయన్ను స్మరించుకుంటూ ప్రతి ఏడాది జులై 1వ తేదీన వైద్య దినోత్సవాన్ని నిర్వహిస్తుంటారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన్ను స్మరించుకుంటూ ప్రజాశక్తి అందిస్తున్న ప్రత్యేక కథనం...**

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

ప్రతి ఏటా జులై ఒకటో తేదీన డాక్టర్స్ డే నిర్వహించుకుంటున్నాం. రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేసే నిరంతర సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది. అనుక్షణం ఆరోగ్యాన్ని. శారీరక, మానసిక స్థైర్యాన్ని అందించే డాక్టర్‌కు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం. ఆ ప్రాణదాతలు పోసే ఊపిరితో గుండెల నిండుగా కృతజ్ఞతలు నింపుకుని పదేపదే గుర్తు చేస్తూ ఉండేందుకు వారి కోసం ప్రపంచమంతా ఒక రోజు కేటాయించింది. అదే ప్రపంచ డాక్టర్స్‌డే.

### డాక్టర్స్‌డే చరిత్ర

జార్జియాలోని విండార్లో డాక్టర్ చార్లెస్ బి.తల్మండ్ గొప్ప వైద్యుడు. ఆయన రోగుల కోసం చేస్తున్న సేవను చూసి ఆయన భార్య బ్రౌన్‌తల్మండ్ ఆశ్చర్య పోయింది. డాక్టర్లు రోగుల కోసం తమ వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి నిరంతరం వారు పడుతున్న తపన, చేస్తున్న సేవలకు గుర్తుగా వారి గౌరవార్థం సంవత్సరంలో ఒక రోజును కేటాయించింది. వారి సేవలను మననం చేసుకుంటూ కృతజ్ఞతగా శుభాకాంక్షలు చెప్పాలని భావించింది. విండార్లో 1933 మార్చి 30న తొలి డాక్టర్స్ డేను పాటించారు. ఆరోజున గ్రీటింగ్ కార్డులు పంపడం, అసువులు బాసిన డాక్టర్లకు పూలతో నివాళులర్పించటం ద్వారా తొలి డాక్టర్స్ డే నిర్వహించారు. యుఎస్‌లో 1958 మార్చి 30న డాక్టర్స్‌డే పాటిస్తూ ప్రతినిధుల సభ తీర్మానించింది. మార్చి 30వ తేదీని నేషనల్ డాక్టర్స్‌డేగా పాటించాల్సిందిగా 1990 అక్టోబర్ 30న జార్జిబుష్ చట్టం చేశారు. భారత దేశంలో ప్రతి ఏటా జులై 1న నేషనల్ డాక్టర్స్‌డే పాటిస్తున్నాం.

### 1న జాతీయ వైద్యుల దినోత్సవం

ప్రముఖ డాక్టర్ బిదన్‌చంద్ర రాయ్ గౌరవార్థం జులై 1వ తేదీని జాతీయ వైద్యుల దినోత్సవంగా భారతదేశంలో నిర్ణయించారు. ఈయన 1882 జులై 1న బీహార్‌లోని పాట్నా జిల్లాలో ఉన్న బకీంపూర్‌లో జన్మించారు. తండ్రి పేరు ప్రకాష్ చంద్ర. బిసి రాయ్ 14వ ఏటే తన తల్లిని కోల్పోయారు. అవివాహితుడైన డాక్టర్ బిసి రాయ్ తన ఆస్తులతో పాట్నాలో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవలకు దానిని అంకితం చేశారు. 1909-11 మధ్య ఇంగ్లాండ్‌లో వైద్యవిద్య పూర్తిచేసుకుని 1911లో భారతదేశానికి వచ్చి కలకత్తాలోని మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. జాదవ్‌పూర్ టిబి హాస్పటల్. ఆర్‌జి. బార్ వెడికల్ కాలేజ్ , కమలా నెహ్రూ హాస్పటల్, విక్టోరియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పటల్ మొదలగు వైద్య, ఆరోగ్య సంబంధిత సంస్థలను

నెలకొల్పి వాటిద్వారా అపారమైన సేవలందించారు. 1926లో ప్రత్యేకంగా మహిళలు, పిల్లల కోసం చిత్తరంజన్ సేవాసదన్ పేరుతో వైద్యశాలను ఏర్పాటుచేసి మహిళల కోసం నర్సింగ్ శిక్షణ సంస్థను ఏర్పాటు చేశారు. 1929లో అఖిల భారత వైద్య సదస్సుకు అధ్యక్షులయ్యారు. 1942లో కోల్‌కతా విశ్వవిద్యాలయ ఉప కులపతిగా ఉన్నారు. 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా, 1957లో ఇండియన్ సైన్సు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1961లో భారతరత్న పురస్కారం అందుకున్నారు. 1962 జూలై 1న 80 ఏళ్ల వయస్సులో ఆయన భౌతికంగా మనకు దూరమయ్యారు.

### రాజకీయ రంగంలో డాక్టర్ బిసి రాయ్

బిసి.రాయ్ 1925లో రాజకీయ రంగప్రవేశం చేశారు. బారక్‌పూర్ అసెంబ్లీ నుంచి పోటీచేసి ప్రముఖుడైన "గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ బెంగాల్‌గా" పేరొందిన సురేంద్రనాథ్ బెనర్జీపై గెలుపొందారు. 1922-28 మధ్య కలకత్తా మెడికల్ జర్నల్‌కు సంపాదక బాధ్యతలు నిర్వర్తించారు. 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా, కలకత్తా మేయర్‌గా, 1942లో కోల్‌కత్తా విశ్వవిద్యాలయానికి వైస్‌ఛాన్సలర్‌గానూ 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ప్రెసిడెంట్‌గానూ ఎన్నికయ్యారు. విద్యావైద్య రంగాల్లో ఆయన సేవలకు గౌరవార్థం 1944లో డాక్టరేట్ పొందారు. 1948 జనవరి13వ తేదీన పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్య మంత్రిగా పదవి చేపట్టారు. 1961 ఫిబ్రవరి 4న ఆయనకు భారతరత్న వరించింది. నేటి వైద్యులకు, వైద్య విద్యార్థులకు డాక్టర్ బిసి.రాయ్ ఆదర్శ ప్రాయులు. ఆ మహానుభావుని ఆదర్శాలను నేటి వైద్యులు ఆచరించాలని కోరుకుందాం.

# వైద్య ప్రే(శ్రా)మికుడు

## సేవా మార్గమే లక్ష్యం.. వయసు మీరినా చెరగని సంకల్పం.. ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ బోనాల అక్బర్ సాహెబ్

**"చిన్ననాటి నుంచి అనేక కష్టాలు అనుభవించారు. కడుపు నింపుకోవడం నుంచి ఆదరణ లేని పరిస్థితులు, పేదరికాన్ని అతిదగ్గర నుంచి చవిచూశారు. ఎన్నో కష్టాలు, ఒడిదుడుకులను చూసిన ఆయనలో కసి పెరిగింది. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సంకల్పించాడు. అందుకోసం చిన్ననాటి నాటి నుంచే తపించాడు. మొక్కవోని దీక్షతో అభివృద్ధి వైపు పయనం సాగించి, అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. ఆప్యాయత, ఆదరణ, మమకారం, సాయం కోసం చాచిన చేయికి తనవంతు సాయం అందించటం ఆయన ప్రత్యేకత. అందరివాడిగా మారి అందరి చేత శభాష్ అనిపించుకుంటున్న ఆయనెవరో కాదు అనంతపురం నగరానికి చెందిన ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ బోనాల అక్బర్ సాహెబ్. సమాజంలో అత్యంత గౌరవ ప్రదమైన వైద్యవృత్తిలో విజయం సాధించడంతో పాటు తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆయన ప్రస్థానం, వైద్యరంగంలో అందిస్తున్న సేవల గురించి ఆయన మాటల్లోనే.."**

**ప్రజాశక్తి-అనంతపురం**

అక్బర్ సాహెబ్ అతితక్కువ ఖర్చుతో మేలైన వైద్యాన్ని ప్రజలకు అందించే సంకల్పంతో ముందుకెళ్తున్నారు. వందలాది మంది యువ వైద్యులకు వైద్యరంగంలో శిక్షణ ఇవ్వడమేగాక తోటి వైద్యులకు ప్రేరణ కలిగించే మార్గదర్శిగా నిలిచారు. 8 పదుల వయసులోనూ యువకుడిలా ఉత్సాహంతో అన్నిరంగాల్లో దూసుకుపోతున్నారు. తనకల్లు మండలం గందోడివారిపల్లిలో జన్మించిన డాక్టర్ అక్బర్ విద్యార్థి దశలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు. రాజమండ్రి, కడప, నాగార్జునసాగర్, తదితర ప్రాంతాలతో పాటు విదేశాల్లో పని చేసిన అనుభవం ఆయన సొంతం. ఆరేళ్ల పాటు సౌదీలో ప్రభుత్వ ఉద్యోగం కూడా చేశారు. ఏడేళ్ల పాటు నాగార్జునసాగర్‌లోని కమలానెహ్రూ వైద్యశాలలో సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. సొంత జిల్లాలో ప్రజాసేవే లక్ష్యంగా ఆసుపత్రిని నెలకొల్పారు. అప్పటి నుంచి నేటి వరకూ 850 క్యాంపుల ద్వారా సుమారు లక్ష మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు చేశారు. ప్రతి శని, ఆదివారం జిల్లా కేంద్రంలో ఉచిత క్యాంపులు నిర్వహిస్తూ ప్రజాసేవకుడిగా పేరుపొందారు. ఊపిరి ఉన్నంత వరకూ సేవ చేయడంలోనే ఆత్మసంతృప్తి ఉందంటారు. కటిక పేదరికంలో పుట్టిన ఆయన కసితో పట్టుదలగా చదివి గమ్యం చేరాడు. పది మందికి సేవచేసే వైద్య వృత్తిలో స్థిరపడ్డాడు. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా లక్ష మందికి కంటి శస్త్రచికిత్సలు చేశారు. సుమారు 800 మంది అంధులకు కంటిచూపును ప్రసాదించారు. ఆయనకు జిల్లాలోనే కాదు దేశం, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఉంది. ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి ఎన్నో సత్కారాలు అందజేసింది. జిల్లాలో ఎక్కడ సమావేశం జరిగినా ఆయన స్వరం వినిపిస్తుంది. ఆయన ప్రసంగాలు ప్రజలను ఆలోచింపజేసేవిగా ఉంటాయి.

అనంత ఆణిముత్యాలు సదస్సులో డాక్టర్ అక్బర్ సాహెబ్‌ను సన్మానిస్తున్న సినీనటులు, ప్రముఖులు

### అక్బర్ ప్రస్థానం...

డాక్టర్ బి.అక్బర్‌సాహెబ్ 1939 మార్చి 4వ తేదీన ఉమ్మడి అనంతపురం జిల్లా గందోడివారిపల్లి గ్రామంలో జన్మించారు. కదిరి తాలూకాలో ప్రాథమిక విద్య, అనంతపురంలో ఉన్నత విద్య, గుంటూరులో వైద్యవిద్యను పూర్తి చేశారు. కంటి శస్త్రచికిత్స విద్యను హైదరబాద్‌లోని సరోజినీదేవి కంటి ఆసుపత్రిలో ప్రముఖ కంటి వైద్యులు, పద్మభూషణ్ ప్రొఫెసర్ శివారెడ్డి వద్ద అభ్యసించారు. 45 ఏళ్ల పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యులుగా పనిచేశారు. నాగార్జునసాగర్ కమలానెహ్రూ ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా ఏడేళ్లు పని చేసి, ఉద్యోగ విరమణ పొందారు. విదేశాల్లో సైతం ఐదేళ్లు వైద్యసేవలు అందించారు. ప్రభుత్వ ఉద్యోగ విరమణ తర్వాత అనతపురం జిల్లా కేంద్రంలో 25 ఏళ్ల క్రితం కంటి చికిత్స నిమిత్తం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని స్థాపించారు. ఈ ఆసుపత్రిని అప్పటి ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. హైదరాబాద్‌లోని గ్లోబల్ లాసిక్ సెంటర్‌ను పనబాకలక్ష్మి, గ్లోబల్ కంటి ఆసుపత్రిని పురంధేశ్వరి ప్రారంభించారు. అంతర్జాతీయ రోటరీ సంస్థలో పోలియో, టిబి, అంధత్వ నివారణ, నిరక్షరాస్యత నిర్మూలనకు 40 ఏళు ్లగా సేవలు అందించారు. ఈ సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ రోటరీ సంస్థ అత్యున్నత అవార్డు 'సర్వీస్ అబౌవ్ సెల్ఫ్'ను ప్రదానం చేసింది. అంతేకాగ అనేక సంస్థల నుంచి గుర్తింపు లభిం చింది. అంధత్వ నివారణలో భాగంగా అనంతపురంలో కంటి బ్యాంకును స్థాపించారు. దాదాపు 300 మంది చనిపోయిన వారి నుంచి 600 కార్నియాలు సేకరించి, అంధులైన వారికి అమర్చేందుకు వీటిని హైదరాబాద్‌లోని ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రికి, డాక్టర్ అక్బర్ కంటి ఆసుపత్రికి పంపారు. ఆయన సామాజిక సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన్ను మక్కా, మదీనాకు పంపి అక్కడ కంటి జబ్బు ఉన్న యాత్రికులకు తగిన సలహాలు, సూచనలు ఇప్పించారు. ఈయన అనేక సంస్థల్లో జీవిత కాల సభ్యత్వం కలిగి ఉన్నారు. అనేక కళాశాలల ప్రణాళిక, అభివృద్ధి మండళ్లకు సలహాదారుగా ఉన్నారు. రోటరీ ఇంగ్లీషు మీడియం ఆర్ట్స్ కాలేజీ మెన్స్ సలహాదారుగా, స్కూల్ ప్రెసిడెంట్‌గా, ఓపెన్ ఎయిర్ జైల్ సలహాదారుగా ఉన్నారు. స్వయంగా రక్తదానం చేయుట, కళు ్లదానం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికి 200 మంది మరణించిన అనంతరం వారి కళ్లను సేకరించారు. సంపాదన ధ్యేయం కాదని, సేవమార్గమే జీవితానికి గుర్తింపునిస్తుందని భావించి ముందుకు ఉసాగుతున్న అక్బర్‌సాహెబ్ లాంటి వైద్యులు మరింత కాలం తన సేవలను అందించాలని కోరుకుందాం.

మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె.అబ్దుల్ కలాంతో డాక్టర్ అక్బర్ సాహెబ్ కరచాలనం

---

# మెదడులో ట్యూమర్లకు సరికొత్త చికిత్స

# స్టీరియో టాక్టిక్ రేడియో సర్జరీ

## డాక్టర్ బి.వెంకటరమణ, న్యూరో ఫిజీషియన్

**అనంతపురం :** మనిషిలో ఎంతో ముఖ్యమైన మస్తిష్కం ఎప్పుడూ ఒక మిస్టరీగానే ఉంటోందని చెప్పొచ్చు. మెదడుకు సంబంధించిన ఏ చికిత్స అయినా కాస్త రిస్క్‌తో కూడుకున్నదే. అలాంటిది మెదడులో ట్యూమర్ ఉందంటే మాత్రం ఎవరికైనా కంగారుగానే ఉంటుంది. ఇది ఉన్న వారికి తప్పనిసరిగా సర్జరీ చేయాల్సి రావచ్చు. దీనివల్ల దుష్ప్రభావాలు ఏవీ ఉండవన్న గ్యారెంటీ కూడా లేదు. కొన్ని సందర్భాల్లో ట్యూమర్ పూర్తిగా తీసేయడం సాధ్యం కాకపోవచ్చు. ఒకవేళ అది మెదడులో ముఖ్యమై అవయవాలకు సంబంధించిన నాడులకు దగ్గరగా ఉంటే పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉండవచ్చు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన శాస్త్ర పరిజ్ఞానం ఇప్పుడు ఈ ట్యూమర్ల చికిత్సను చాలా సులభతరం చేసింది. ఈ చికిత్సను స్టీరియో టాక్టిక్ రేడియో సర్జరీ(ఎస్ఆర్ఎస్) అంటారు.

### సింగిల్ డోస్ విధానం

స్టీరియో టాక్టిక్ రేడియో సర్జరీ విధానంలో మూడు సెంటీమీటర్ల కంటే తక్కువ పరిమాణం కలిగిన ట్యూమర్లను సింగిల్ డోస్ ద్వారా గానీ, 1–5 డోస్‌ల లోపు రేడియేషన్ ఇవ్వడం ద్వారా గానీ దాని పరిమాణాన్ని తగ్గిస్తారు. ఫలితంగా మెదడులో ట్యూమర్ ఉండటం వల్ల కలిగే లక్షణాలు అంటే తల తిరగడం, చూపు మందగించడం, వాంతులు, కడుపులో వికారం, మూర్ఛ రావడం వంటివి తగ్గిపోతుంది. అయితే ఈ రకమైన చికిత్స క్యాన్సర్ కానటువంటి ట్యూమర్లకు మాత్రమే వాడతారు. ఇప్పుడు మెదడులో, వెన్నముకలో ఏర్పడిన చిన్న చిన్న ట్యూమర్ల చికిత్సలో ఈ విధానం విజయవంతంగా పనిచేస్తోంది.

### ఎలా చేస్తారు?

స్టీరియో టాక్టిక్ రేడియో సర్జరీ పూర్తిగా కంప్యూటర్ అసిస్టెడ్ చికిత్స.

ముందుగా తలకు ఓ మాస్క్ వేసి, దాని ద్వారా ఎంఆర్ఐ, సిటీ స్కాన్ చేసి ట్యూమర్‌ను దాని చుట్టుపక్కల ఉండే వైటల్ నర్వ్ అంటే ముఖ్యమైన అవయవాలకు వెళ్లే నాడులు, చిన్న మెదడు వంటి వాటిని మార్క్ చేస్తారు. కేవలం ట్యూమర్‌కు మాత్రమే ఎక్కువ రేడియేషన్ వెళ్లేలా, మెదడులోని ఇతర భాగాలకు చాలా తక్కువ రేడియేషన్ వెళ్లేలా ట్యూమర్‌కు నాలుగువైపుల నుంచి రేడియేషన్ కిరణాలను పంపుతారు. అందువల్ల మెదడులోని ఇతర సున్నిత భాగాలు ఎక్కువ రేడియేషన్‌కు గురికాకుండా, కేవలం ట్యూమర్ మాత్రమే రేడియేషన్ ప్రభావానికి లోనవుతుంది. ఫలితగా ట్యూమర్ పరిమాణం తగ్గుతుంది. కొందరిలో ఈ ట్యూమర్ 3 సెంటిమీటర్ల కంటే ఎక్కువ పరిమాణంలో ఉంటే సాధ్యపడదు. ఎందుకంటే పెద్ద పరిమాణంలో ఉన్న ట్యూమర్లకు స్టీరియో టాక్టిక్ రేడియో థెరఫీ(ఎస్ఆర్‌టి) అవసరం అవుతుంది. ఈ ప్రక్రియలో రేడియేషన్ డోస్ పెంచుతారు. 11–24 ప్రాక్షన్ల రేడియేషన్ ఇక్కడ ఉపయోగిస్తారు.

### ఏయే ట్యూమర్లకు.?

**కాస్టిక్ శ్వానోమా :** ఇది చెవి నాడి దగ్గర వచ్చే ట్యూమర్. దీనికి చికిత్స చాలా క్లిష్టమైన పని. ఈ భాగంలోని ట్యూమర్‌ను తొలగించడం చాలా కష్టం. దీనికి సర్జరీ ద్వారా అందించే చిక్సిత వల్ల దుష్ప్రభావాలు కూడా ఎక్కువే. కానీ ఎస్ఆర్ఎస్ చికిత్స అందించవచ్చు. అకాస్టిక్ శ్వానోమా పేషెంట్లకు మేలు చేకూర్చేదిగా చెప్పొచ్చు.

**మెన్జోమాస్ :** మెదడులో ఈ రకమైన ట్యూమర్లు చాలా సాధారణం.

**పిట్యూటరీ అడినోమాస్ :** పిట్యూటరీ గ్రంధి దగ్గర ఏర్పడే ట్యూమర్లు

**వాస్కులార్ సమస్యలు :** రక్తనాళాల్లో ఏర్పడే సమస్యలకు కావరోనమాస్, ట్రైజెమినల్ న్యూరాల్జియా సమస్యలకు చికిత్సగా ఇది వరకూ సర్జరీ చేసేవారు. ఈ చికిత్సలో 1–2 శాతం వరకూ ప్రాణహాని ఉండేది. ఇప్పుడు ఎస్ఆర్ఎస్ ద్వారా పూర్తి సురక్షితంగా ట్రైజెమినల్ న్యూరాల్జియాకు చికిత్స అందించవచ్చు.

**ఎపిలేప్సి (ఫిట్స్) :** ఈ సమస్యలో కూడా ఎస్ఆర్ఎస్ చికిత్స ద్వారా చాలా ప్రభావంత మైన ఫలితాలు రాబట్టవచ్చు.

### ప్రయోజనాలు

ఇంతకుముందు మెదడులో ట్యూమర్ ఉందని తెలియగానే చికిత్స చేయించుకోవడానికి చాలా భయపడేవారు. ఎందుకంటే దీనికి అందుబాటులో ఉన్న చికిత్స కేవలం సర్జరీ మాత్రమే. ఇది ఎంతవరకూ విజయవంతం అవుతుందనేది చెప్పలేం. కానీ ఇప్పుడు స్టీరియో టాక్టిక్ రేడియో సర్జరీ అనంతరం ఎలాంటి దుష్ప్రభావాలూ లేకపోతే 4 నుంచి 5 గంటల్లో ఇంటికి వెళ్లిపోవచ్చు. ఇది జౌట్ పేషెంట్ ప్రొసీజర్ మాత్రమే. అందువల్ల చాలా సమయం కలిసి వస్తుంది. అంతేకాదు ఎలాంటి రక్తస్రావం ఉండదు. తలమీద జుట్టు తొలగించాల్సిన అవసరం కూడా ఉండదు. ట్యూమర్ పరిమాణాన్ని బట్టి 1 నుంచి 4 సిట్టింగుల్లో చికిత్స పూర్తవుతుంది. మామూలు సర్జరీతో పోల్చుకున్నప్పుడు ఇది చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్నదనే చెప్పాలి. ఎందుకంటే మామూలు సర్జరీతో రిస్క్ ఉంటుంది. వీటన్నింటితో పోల్చినప్పుడు దీనికయ్యే ఖర్చు అంత ఎక్కువేమీ కాదు.

### హైబ్రిడ్ సర్జరీతో..

పరిమాణంలో పెద్దగా ఉన్న ట్యూమర్లకు సర్జరీ తప్పనిసరి. ఇలాంటి సందర్భాల్లో ముఖ్యమైన అవయవాలకు వెళ్లే నాడులకు ట్యూమర్ దగ్గరగా ఉంటే వాటిని తొలగించడానికి వీలుపడదు. ట్యూమర్‌ను కొంతమేర తీసేసి, మిగతా ట్యూమర్‌కు స్టీరియో టాక్టిక్ రేడియో సర్జరీ చికిత్స ద్వారా నయం చేయవచ్చు. ఇప్పుడు పూర్తిగా కంప్యూటర్ అసిస్టెన్స్‌లో సర్జరీలు జరుగుతున్నందు వల్ల ట్యూమర్ పరిమాణం 3 సెంటిమీటర్లకు వచ్చిన తర్వాత చికిత్స అందించవచ్చని సూచిస్తుంది. ఇలాంటి సర్జరీలు కూడా భవిష్యత్తులో అందుబాటులోకి రానున్నాయి. మొత్తానికి ఎస్ఆర్ఎస్ చికిత్స న్యూరాలజీ విభాగంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పు అని చెప్పవచ్చు.

శ్రీనివాస న్యూరో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

C M Y K

# వంధ్యత్వం- సవాళ్లు

డాక్టర్. బి. సింధూర

భారతదేశంలో వంధ్యత్వం ఒక ముఖ్యమైన సమస్య, ఇది దేశవ్యాప్తంగా మిలియన్ల జంటలను ప్రభావితం చేస్తుంది. భారతదేశంలో వంధ్యత్వానికి సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, ఆరోగ్య సంబంధిత అంశాలతో సహా అనేక కారణాలు ఉన్నాయి. భారతదేశంలో వంధ్యత్వానికి సంబంధించిన కొన్ని ముఖ్య అంశాలు...

**1. ప్రాబల్యం :** భారతదేశంలో వంధ్యత్వ రేట్లు సంవత్సరాలుగా పెరుగుతున్నాయి. పునరుత్పత్తి వయస్సులో (15-49 సంవత్సరాలు) వివాహిత జంటలలో 10-15 శాతం మంది సంతానోత్పత్తి సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారని అంచనా.

**2. సామాజిక, సాంస్కృతిక కారకాలు :** భారతదేశంలో పిల్లలను కనడం, ముఖ్యంగా కుమారులు, ఇది సామాజిక నిరీక్షణగా, కుటుంబ జీవితంలో ముఖ్యమైన భాగంగా పరిగణించబడుతుంది. గర్భం దాల్చడం, బిడ్డ పుట్టడం అనే ఒత్తిడి వంధ్యత్వంతో వ్యవహరించే జంటలకు ఒత్తిడి, మానసిక భారానికి దారితీస్తుంది.

**3. ఆలస్యమైన వివాహాలు, సంతానం :** మారుతున్న సామాజిక నిబంధనలు, పట్టణీకరణ, పెరిగిన విద్యా,వృత్తి అవకాశాల ఫలితంగా అనేక జంటలు వివాహం, సంతానానికి ఆలస్యం అవుతున్నాయి. వయస్సు తగ్గిన సంతానోత్పత్తితో అది ముడిపడి ఉంటుంది. ఇది పేరెంట్ హుడ్ వంధ్యత్వ సమస్యలకు దోహదం చేస్తుంది.

**4. పునరుత్పత్తి ఆరోగ్య అవగాహన:** పురోగతి ఉన్నప్పటికీ, దేశంలోని చాలా ప్రాంతాల్లో సంతానలేమితో సహా పునరుత్పత్తి ఆరోగ్యం గురించి ఇప్పటికీ అవగాహన లేదు. ఇది ఆలస్యంగా రోగ నిర్ధారణ, చికిత్సకు దారితీస్తుంది, కారణం జంటలు ముందుగానే వైద్యసాయం పొందకపోవచ్చు.

**5. ఆరోగ్య సంరక్షణకు ప్రాప్యత :** నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలకు పరిమిత ప్రాప్యత, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, వంధ్యత్వ చికిత్సలు కోరుకునే జంటలకు సవాళ్లను కలిగిస్తుంది. వంధ్యత్వ చికిత్స ఖరీదైనది, చాలా జంటలకు సులభంగా అందుబాటులో ఉండవు.

**6. మగ కారకాల వంధ్యత్వం:** మగ, ఆడ కారకాలు రెండూ వంధ్యత్వానికి దోహదపడుతుండగా, మగ కారకాల వంధ్యత్వం భారతదేశంలో గణనీయమైన ఆందోళన కలిగిస్తోంది. పేలవమైన స్పెర్మ్ నాణ్యత, తక్కువ స్పెర్మ్ కౌంట్, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు వంటి అంశాలు పురుషుల సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తాయి.

**7. పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్:** పునరుత్పత్తి వయస్సు గల మహిళల్లో పిసిఒఎస్ అనేది ఒక సాధారణ ఎండోక్రైన్ రుగ్మత. ఇది స్త్రీ వంధ్యత్వానికి ప్రధాన కారణం. భారతదేశంలో పిసిఒఎస్ యొక్క ప్రాబల్యం సాపేక్షంగా ఎక్కువగా ఉంది. ఇది సక్రమంగా అండోత్సర్గము కలిగించడం లేదా అండోత్సర్గాన్ని పూర్తిగా నిరోధించడం ద్వారా సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తుంది.

**8. అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీస్ :** ఇటీవలి సంవత్సరాలలో, భారతదేశంలో ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ వాడకం పెరిగింది. అయితే ఈ చికిత్సల లభ్యత మరియు ప్రాప్యత దేశంలోని వివిధ ప్రాంతాలలో మారుతూ ఉంటుంది. ఇది అనేక జంటలకు ఖర్చు పరిమితం చేసే అంశం. భారతదేశంలో సంతానలేమి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వంధ్యత్వంతో పోరాడుతున్న జంటలకు మెరుగైన మద్దతు, చికిత్స ఎంపికలను అందించడానికి ప్రభుత్వ కార్యక్రమాలు, అవగాహన ప్రచారాలు, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలలో మెరుగుదలలు అమలు చేయబడుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ, అవగాహన పెంచడం, కళంకం తగ్గించడం, అందరికీ అందుబాటులో ఉండే వంధ్యత్వానికి సంబంధించిన చికిత్సల విషయంలో ఇంకా పురోగతి సాధించాల్సి ఉంది.

డాక్టర్ బి. సింధూర
ఎంబిబిఎస్, ఎంఎస్, ఒబిజి
ఎవిఎన్ఐ వంధత్వ కేంద్రం,
కెపిహెచ్బి, హైదరాబాదు
సెల్ నెంబర్ : 7396888060



# వంధ్యత్వం, ఇన్ఫర్టిలిటీ కారణాలు - పరిష్కారాలు

స్త్రీలలో వంధ్యత్వానికి అనేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. వాటిలో మందులు, శస్త్రచికిత్స మరియు సహాయక పునరుత్పత్తి సాంకేతికతలు వంటివి ఉన్నాయి. మందులు, హార్మోన్ల సమస్యలను సరిచేయడానికి లేదా అండోత్సర్గమును ప్రేరేపించడానికి ఉపయోగించబడతాయి. శస్త్రచికిత్స, ఫెలోపియన్ గొట్టాలలో అడ్డంకులు లేదా ఇతర నిర్మాణ సమస్యలను సరిచేయడానికి ఉపయోగపడుతుంది.ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ మరియు ఇంట్రాటెరైన్ ఇన్సెమినేషన్ వంటి పద్ధతులు, అండం మరియు వీర్యం కలయికను ప్రయోగశాలలో లేదా శరీరంలో కృత్రిమంగా జరిపి గర్భం ధరించే అవకాశాన్ని పెంచుతాయి.

**స్త్రీలలో వంధ్యత్వానికి చికిత్స ఎంపికలు..**

**సంతానోత్పత్తి మందులు:** ఇవి అండోత్సర్గమును నియంత్రించే లేదా ప్రేరేపించే మందులు. ఇవి అండోత్సర్గము రుగ్మతల కారణంగా వంధ్యత్వానికి గురైన మహిళలకు సహాయపడతాయి.

**శస్త్రచికిత్స:** నిర్మాణపరమైన సమస్యలు, అడ్డంకులు లేదా మచ్చలు ఉన్నట్లయితే, శస్త్రచికిత్స ద్వారా వాటిని సరిచేయడానికి చికిత్స చేయవచ్చు.

**సహాయక పునరుత్పత్తి సాంకేతికతలు .. ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్:** ప్రయోగశాలలో అండం మరియు వీర్యం కలపడం ద్వారా, పిండం ఏర్పడిన తర్వాత, దానిని స్త్రీ గర్భాశయంలో అమర్చడం.

**ఇంట్రాటెరైన్ ఇన్సెమినేషన్ :** శుద్ధి చేసిన వీర్యాన్ని నేరుగా స్త్రీ గర్భాశయంలోకి ఎక్కించడం.

**జీవనశైలి మార్పులు:** ఆరోగ్యకరమైన ఆహారం, క్రమబద్ధమైన వ్యాయామం మరియు ఒత్తిడిని

డాక్టర్ .పి.రాజ్యలక్ష్మి

తగ్గించడం ద్వారా కూడా గర్భం ధరించే అవకాశాలను మెరుగుపరచవచ్చు.

**చికిత్స ఎంపికను నిర్ణయించే ముందు పరిగణించవలసిన అంశాలు:** వంధ్యత్వానికి గల కారణం, వయస్సు, ఓవరాల్ ఆరోగ్యం, వ్యక్తిగత ప్రాధాన్యతలు. మీరు వంధ్యత్వానికి చికిత్స కోసం చూస్తున్నట్లయితే, మీ వైద్యునితో మాట్లాడి, మీ అవసరాలకు తగిన చికిత్సను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

అనంతలో శ్రేయ హాస్పిటల్ ఫర్టిలిటీ సెంటర్ ఆధునిక వసతులతో ప్రారంభించాం. మా ఆసుపత్రిలో కంప్యూటరైజ్డ్ సెమెన్ అనాలసిస్ పర్టిలిటీ (యుఎస్‌జి స్కాన్ సౌకర్యం ఉంది.

**డా.పి.రాజ్యలక్ష్మి గైనకాలజిస్టు,**
**ఫిమేల్ ఇన్‌ఫర్టీలిటీ స్పెషలిస్టు**
**శ్రేయా ఆసుపత్రి, అనంతపురం.**

# మహిళల్లో గుండె జబ్బులు ఎక్కువే...

హార్ట్ఎటాక్ ముప్పు ఎక్కువ మగవారికే ఉంటుందన్న మాట నిజమేకానీ ఈ ముప్పు మహిళలకు కూడా తక్కువేమిలేదు. ఏటా ఎక్కువశాతం మహిళలు గుండె జబ్బుల వల్లే అకస్మాత్తుగా చనిపోతున్నారు. బాల్యం పోషకాహారం తీసుకోకపోవటం, చిన్న వయస్సులోనే అనారోగ్యకరమైన అలవాట్లు, ఉంటే పెద్దయిన తరువాత గుండెకు ముప్పు తప్పదంటున్నారు. సెంటర్ ఫర్ డిసీస్ కంట్రోల్ అండ్ ప్రివెన్సన్ వైద్యులు.

65 ఏళ్ల కన్నా తక్కువ వయస్సు గల మహిళల్లో దాదాపు 30 శాతం కన్నా ఎక్కువ మంది గుండెజబ్బుల బారిన పడుతున్నారు. ఇది పట్టణ ప్రాంతాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ కనిపిస్తుంది. పశ్చిమ దేశాల్లో కన్నా మనదేశంలోనే గుండె జబ్బులు 10 నుంచి 15 శాతం ఎక్కువ. ఇది ఆందోళన కలిగించే విషయమే. అందేకాదు పునరుత్పత్తి వయస్సులోనున్న మహిళలకు గుండె జబ్బుల ముప్పు ఉంది. ఇవన్నీ ఇలా ఉండగా భవిష్యత్తు మరింత భయంకరంగా ఉండనుందని అంటున్నారు. విశ్లేషకులు 10 నుంచి 12శాతం మంది పట్టణ ప్రజలు 4శాతం మంది గ్రామీణ ప్రజలు గుండే జబ్బుకు గురి కానున్నారు. గుండె జబ్బుల విషయంలో అమెరికా జాతీయ సగటు కన్నా మన సంఖ్య రెట్టింపు. దీని ప్రకారం లెక్క చూస్తే గుండె జబ్బులు మహిళల పాటిట యమపాశాలవుతున్నాయి. క్యాన్సర్, ట్యుబర్‌క్యులోసిస్, ఎయిడ్స్, మలేరియా వల్ల చనిపోయె మహిళలతో పోలిస్తే డయాబెటిస్ వున్న మహిళలే ఎక్కువ గుండే జబ్బుల బారిన పడుతున్నారు. పొగత్రాగే వారికి, హెచ్ స్థాయిలో కోలెస్ట్రాలు వున్న వారికి, పోషఖాహారం తీసుకోని వారికి హెచ్‌స్థాయిలో రక్తపోటు, స్థూలకాయం, డయాబెటిస్ వున్న వారికి ఎక్కువ శాతం గుండె జబ్బులు వచ్చే అవకాశాలున్నాయి. హర్మోన్ మార్పిడి చేయించుకొన్న వారు గర్భనిరోధక మందులు వాడే మహిళలు గుండే జబ్బుల ముప్పులో ముందుంటారు. కు టుంబ చరిత్రలో అంతక ముందు దగ్గరి వారికి గుండె జబ్బులు వచ్చివుంటే రిస్క్‌లో వున్నట్లే కొన్ని అధ్యయనాల ప్రకారం 55ఏళ్ళ వయసులోపలే రక్త సంబందికులకు గుండె జబ్బులు వచ్చిన వారికి అలాంటి కుటుంబ చరిత్ర లేని వారికన్నా 5,10రెట్లు ఎక్కువ రిస్క్ వుంటుంది.

డాక్టర్. వంశీకృష్ణ

**గుండె జబ్బులకు అరికట్టే సులుభమైన మార్గాలు :** చేపలు, పీచు పదార్థాలను ఎక్కువగా ఆహారంగా తీసుకుంటూ గుండె జబ్బుల భారిన పడకుండా తప్పుకోవచ్చు. ఒత్తిడి లేని జీవనశైలి, పోషకాహారం, ఎక్కువ ప్రోటీన్లు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల గుండెకు మంచిది. జంక్‌ఫుడ్ తినే అలవాటు ఉంటే తగ్గించుకోవాలి. శారీక వ్యాయామం చేయటం చాలా అవసరం. కార్బొహైడ్రేట్లు ఉండే ఆహారం ఎక్కువగా తీసుకుంటే గుండె జబ్బుల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. తెల్లబ్రెడ్డు, ఫ్రెంచ్‌ప్రెస్ వంటి ఆహార పదార్థాల్లో ఎక్కువ కార్బొహైడ్రేట్లు ఉంటాయి. కాల్‌ఫ్లెక్స్, షుగర్, ఫ్రెంచ్ ఫ్రైజ్‌లో గ్లైస్‌మిక్ ఉంటుంది. ఎవరైతే అధిక మోతాదుల్లో గ్లైజమిక్ తీసుకుంటారో వారి భుజపు సిరల్లో వాపు వస్తుంటుంది. గుండెకు కూడా దానివల్లప్రమాదం రావచ్చు. పొగతాగే అలవాటు ఉంటే వెంటనే మానుకోవాలి. గుండె జబ్బులకు మొదటి కారణం ధూమపానం. అమెరికా హార్ట్ అసోసియేషన్ వారు ధూమపానాన్ని అత్యంత ప్రమాదకరంగా పేర్కొన్నారు. మొత్తం మీద ధూమపానం చేసేవారు 70 శాతం గుండె, రక్తనాళాల జబ్బులకు గురయ్యే అవకాశం ఉంటుంది. తప్పనిసరిగా వ్యాయామం చేయాలి. వేగంగా నడవటం మంచిది. జాగింగ్ చేయటం, పరిగెత్తడం లాంటివి గుండెకు మంచిది. ఉద్యోగంలో ఒత్తిడి, మానవ సంబంధాల్లో ఒత్తిడి, సామాజికంగా ఒంటరి తనం వల్ల అధిక రక్తపోటు కలుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. ఎప్పటికప్పుడు ఒత్తిడిని తగ్గించుకునేందుకు ప్రయత్నం చేయాలి. ఒత్తిడి తగ్గించుకునేందుకు బలంగా లోనికి శ్వాస తీసుకుని నాలుగు ఐదు సెకండ్లపాటు లోపల శ్వాస నిలిపి ఉంచి నెమ్మదిగా శ్వాస వదలాలి. ఎప్పుడు ఒత్తిడిగా అనిపించినా ఈ శ్వాస పద్దతిని పాటిస్తే విశ్రాంతిగా అనిపిస్తుంది. నీవయస్సు, కుటుంబ చరిత్ర, జీవనశైలిని బట్టి క్రమం తప్పకుండా వైద్యులతో పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. మీ డాక్టర్‌ను కొలెస్ట్రాల్ స్థాయి పరీక్ష చేసి చూడమని అడగాలి. గుండె జబ్బులకు మూలకారణాల్లో ఒకటి రక్తపోటు కాబట్టి ఎప్పటికప్పుడు రక్తపోటు కూడా పరీక్షించుకుంటూ ఉండాలి.

**డాక్టర్. వంశీకృష్ణ**
**కన్సల్టెంట్ ఇంటర్వేన్షనల్ కార్డియాలజిస్ట్,**
**రిధి హాస్పిటల్, అనంతపురం**

# హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్టు ఒకటేనా...

**హార్ట్ ఎటాక్ అంటే ఏమిటి?**

సాధారణంగా ధమనిలో రక్తం గడ్డకట్టడం లేదా ఫలకం ఏర్పడడం ద్వారా గుండెకు రక్త ప్రసరణ నిరోధించబడినప్పుడు గుండెపోటు సంభవిస్తుంది. గుండె కండరానికి ప్రాణవాయువు అవసరం. కాబట్టి రక్త ప్రవాహం నిరోధించబడినప్పుడు కండరాలు సంకోచించడం ప్రారంభిస్తాయి. వ్యక్తి ఛాతిలో ఒత్తిడిని అనుభవించడం ప్రారంభిస్తాడు లేదా గుండెపోటుకు చాలా వారాల ముందు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అలసటను అనుభవించవచ్చు.

డాక్టర్. రాకేష్

**గుండెపోటు హెచ్చరిక సంకేతాలు?**

మీరు గుండెపోటుకు సంబంధించిన ఈ హెచ్చరిక సంకేతాలను అనుభవిస్తే సహాయం కోసం వేచి ఉండకండి. కొన్ని గుండెపోటు ఆకస్మికంగా, తీవ్రంగా ఉంటుంది. కానీ చాలా వరకు తేలికపాటి నొప్పి లేదా అసౌకర్యంతో నెమ్మదిగా ప్రారంభమవుతుంది. మీరు ఈ కింది విషయాలను అనుభవిస్తే మీ శరీరంపై శ్రద్ధ వహించండి

చాలా సందర్భాల్లో గుండెపోటు ఛాతీ మధ్యలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. అంతేగాకుండా అసౌకర్య ఒత్తిడి, పిండటం, నిండుగా లేదా నొప్పిగా అనిపిస్తుంది. ఒకటి లేదా రెండు చేతులు, వెనుక, మెడ, దవడ లేదా కడుపులో నొప్పి లేదా అసౌకర్యం వంటి ఎగువ శరీరం ఇతర ప్రాంతాలో అసౌకర్యం. డిస్న్పియా ఛాతీలో అసౌకర్యంతో కూడి ఉండవచ్చు లేదా ఉండకపోవచ్చు. ఇతర సాధ్యమయ్యే సంకేతాలలో చల్లని చెమట, వికారం లేదా కాంతిహీనత

**కార్డియాక్ అరెస్టు అంటే ఏమిటి?**

కార్డియాక్ అరెస్ట్ అనేది అత్యంత సాధారణ గుండె పరిస్థితులలో ఒకటి, ఇది తక్షణమే చికిత్స చేయకపోతే ప్రాణాంత కమవుతుంది. ఇలాంటప్పుడు హఠాత్తుగా గుండె కొట్టుకోవడం ఆగిపోతుంది. మన హదయ స్పందన విద్యుత్ ప్రేరణల ద్వారా నియంత్రించ బడుతుంది. కాబట్టి ఈ ప్రేరణలు లయను మార్చినప్పుడు, గుండె లయ సక్రమంగా మారవచ్చు. ఇది అరిథ్మియాకు దారితీస్తుంది. గుండె ఆగిపోయినప్పుడు, అది ప్రాణాపాయానికి దారితీస్తుంది.

**కార్డియాక్ అరెస్ట్.. హెచ్చరిక సంకేతాలు**

చాలా మందికి, ఎటువంటి హెచ్చరిక సంకేతాలు లేకుండా గుండె ఆగిపోవడం జరుగుతుంది. అయితే, కొంతమందికి గుండె ఆగిపోయే ముందు హెచ్చరిక సంకేతాలు ఉంటాయి. ఛాతి నొప్పి, గుండె దడ దడ, మూర్ఛ, ఊపిరి

**హార్ట్ ఎటాక్ మరియు కార్డియాక్ అరెస్ట్ మధ్య సంబంధం :** ఈ రెండు విభిన్న గుండె జబ్బులకు సంబంధించినవి. గుండెపోటు తర్వాత లేదా కోలుకునే దశలో ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ సంభవించే అవకాశం ఉంది. అలాగే, గుండెపోటులు ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ ప్రమాదాన్ని పెంచుతాయి. చాలా గుండెపోటులు ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్‌కు దారితీయవు. కానీ ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్‌లో, మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ ఒక సాధారణ కారణం. ఇతర గుండె పరిస్థితులు కూడా గుండె లయను దెబ్బతీస్తాయి మరియు ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్‌కు దారితీస్తాయి. వీటిలో గుండె కండరాల గట్టిపడటం (కార్డియోమయోపతి), గుండె వైఫల్యం, అరిథ్మియా, ముఖ్యంగా వెంట్రిక్యులర్ ఫిబ్రిలేషన్ మరియు లాంగ్ క్యూటి సింట్రోమ్ ఉన్నాయి. ఇప్పుడు ఏదీ ఒకదాని నుండి మరొకటి వేరు చేయగలదో మనం చూశాం. పైన పేర్కొన్న ఏవైనా పరిస్థితులకు దారితీసే లక్షణం మీకు ఉందని మీరు భావిస్తే, మీరు మొదట మీ వైద్యుడిని చూడాలి. ఆరోగ్యకరమైన హృదయాన్ని కలిగి ఉండటం అంటే సంతోషంగా, చురుకైన జీవితాన్ని గడపడం.

**డాక్టర్. రాకేష్,**
**కార్డియాలజిస్టు**
**శ్రీస్వర ఆసుపత్రి**
**అనంతపురం**

# మెదడులోని విద్యుత్ చర్యల్లో మార్పులు మూర్ఛకు దారి తీస్తాయి

మూర్ఛ వ్యాధి (Epilepsy) అనేది మెదడులో వచ్చే ఒక నరాల సంబంధిత వ్యాధి. ఇది పునరావతమయ్యే మూర్ఛలకు (seizures) దారితీస్తుంది. మూర్ఛలు మెదడులోని విద్యుత్ చర్యలలో మార్పుల కారణంగా సంభవిస్తాయి. వీటి వలన స్పృహ కోల్పోవడం, కండరాల నియంత్రణ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**మూర్ఛకు కారణాలు:**

మెదడుకు గాయం, తలకి దెబ్బ తగలడం, మెదడులో రక్తస్రావం వంటివి మూర్ఛలకు కారణం కావచ్చు.
స్ట్రోక్ కారణంగా కూడా మూర్ఛలు రావచ్చు.
మెదడులో కణితులు ఉంటే మూర్ఛ వచ్చే అవకాశం ఉంది.
మెదడులో ఇన్ఫెక్షన్లు, అధిక లేదా తక్కువ రక్తంలో చక్కెర స్థాయిలు, కొన్ని రకాల మందులు, మత్తు పదార్థాల వాడకం వంటివి మూర్ఛలకు కారణం కావచ్చు.
కొన్ని సందర్భాల్లో, మూర్ఛలు జన్యుపరమైన కారణాల వల్ల కూడా రావచ్చు.

**మూర్ఛలక్షణాలు:**

**తీవ్రమైన మూర్ఛ :**తీవ్రమైన మూర్ఛ శరీరం వణుకుతూ, స్పృహ కోల్పోవడం, కండరాల బిగుసుకుపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**తేలికపాటి మూర్ఛ:** దృష్టి మసకబారడం, కళ్లు తిరగడం, కొద్దిసేపు స్పృహా కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

తిరుమల హాస్పిటల్

**మూర్ఛ నిర్ధారణ: ఇఇజి (ఎలక్ట్రోఎన్సెఫలోగ్రామ్):**ఇది మెదడులోని విద్యుత్ చర్యలను కొలిచే పరీక్ష.

డాక్టర్ టివి. కృష్ణకాంత్‌రెడ్డి

**ఎంఆర్ఐ (మాగ్నెటిక్ రెసోనెన్స్ ఇమేజింగ్):** ఇది మెదడు యొక్క వివరణాత్మక చిత్రాలను అందిస్తుంది.

**సిఎస్ఎఫ్ (సెరెబ్రోస్పైనల్ ఫ్లూయిడ్) పరీక్ష:** మెదడు చుట్టూ ఉండే ద్రవాన్ని పరీక్షించడం ద్వారా ఇతర కారణాలను తెలుసుకోవచ్చు.

**మూర్ఛ చికిత్స.. మందులు:** మూర్ఛను నియంత్రించడానికి యాంటీఎపిలెప్టిక్ మందులు వాడుతారు.

**శస్త్రచికిత్స:** కొన్ని సందర్భాల్లో, మూర్ఛలకు కారణమయ్యే మెదడు భాగాన్ని శస్త్రచికిత్స ద్వారా తొలగిస్తారు.

**నాడీ ఉద్దీపన:** మెదడులోని నరాలను ఉత్తేజపరిచే పరికరాన్ని అమర్చడం ద్వారా మూర్ఛను నియంత్రించవచ్చు.

**జీవనశైలి మార్పులు:** తగినంత.

**డాక్టర్ టీవీ కష్ణకాంత్ రెడ్డి,**
**ప్రముఖ యూరాలజీ వైద్యులు**
**తిరుమల హాస్పిటల్, అనంతపురం**

C M Y K

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

## ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి

**ప్రజాశక్తి అనంతపురం**

ఆరోగ్యశ్రీ సేవలు విషయంలో ఆస్పత్రి యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 39 మల్టీస్పెషాలిటీ, 6 కంటి ఆసుపత్రులు, 18 దంత వైద్యశాలల్లో ఆరోగ్య శ్రీ, ఇహెచ్ఎస్, డబ్ల్యూజెహెచ్ఎస్ సేవలను అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులైన సర్వేజనా ఆసుపత్రి డి సి హెచ్ పరిధిలోని 11 ప్రభుత్వ ఆసుపత్రిలో 40 పీహెచ్సీలు మొత్తంగా 52 ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.జిల్లాలో ఆరోగ్య ఆసరా పథకం ద్వారా వందల మందికి లబ్ధి చేకూరిందన్నారు. ఆరోగ్య శ్రీ పథకంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 12 లక్షల హెల్త్ కార్డులు ఉన్నాయన్నారు. 2436 చికిత్సలు ఈ పథకం ద్వారా పేద ప్రజలకు అందుబాటులో వున్నాయనీ, ఇహెచ్ఎస్ ద్వారా 1885 చికిత్సలు అందుబాటులో వున్నాయన్నారు.

63 మంది ఆరోగ్య మిత్రలు, ముగ్గురు టీం లీడర్లు, హెల్ప్ డెస్కుల ద్వారా సిసి కెమెరాల నిఘాలో నిరంతరం పర్యవేక్షణలో ఆరోగ్య శ్రీ సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రజలకు పారదర్శకంగా ఆరోగ్యశ్రీ సేవలు అందిన కృషి చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో తమ ఆసుపత్రుల యాజమాన్యాలు నిర్లక్ష్యం వహించడంతో అపరాధ రుసుము వసూలు చేసినట్లు చెప్పారు. నగరంలోని సాయి రత్న సవేరా ఎస్సార్ హాస్పిటలకు వసూలు చేసినట్టు చెప్పారు. ఇదే క్రమంలో పలు ఆస్పత్రులను సస్పెండ్ చేసిన దాఖలాల సైతం ఉన్నాయన్నారు. ప్రజలకు క్షేత్రస్థాయిలో ఆరోగ్యశ్రీ చికిత్స నిరాకరించడం మనీ కలెక్షన్ చేయడం వంటి అంశాలు తమ పరిధిలోకి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజలు ఆరోగ్య శ్రీ సేవలను సద్వినియోగం చేసుకునేలా క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

# 'మ్యాక్స్'తో మెరుగైన సేవలు

## ఉచిత అంబులెన్స్ సౌకర్యం : రేడియాలజిస్టు బి.మౌనిక

మ్యాక్స్ స్కానింగ్ సెంటర్, (ఇన్‌సెట్‌లో) రేడియాలజిస్టు బి.మౌనిక

**ప్రజాశక్తి-అనంతపురం సిటీ**

ఎక్సరే, సిటీ స్కాన్ పరీక్షలు చేయడంలో 24/7 మా సేవలందిస్తామని మ్యాక్స్ స్కాన్స్ అండ్ ల్యాబ్ రేడియాలజిస్ట్ బి.మౌనిక ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఆమె ఇంకా మాట్లాడుతూ గత సంవత్సరం అక్టోబర్ 15న అనంతపురం నగరంలో విద్యుత్ నగర్ సర్కిల్‌లో ఐ మ్యాక్స్ స్కాన్స్ అండ్ ల్యాబ్ సెంటర్ ప్రారంభించి తర్వాత కొన్ని అనివార్య కారణాల వల్ల మ్యాక్స్ గా మార్చామన్నారు. తమ స్కాన్ సెంటర్ నుండి రోగుల కోసం ఉచితంగా అంబులెన్స్ ఏర్పాటు చేశామన్నారు. రోగి ల్యాబ్‌కు రాలేని సమయంలో వారి ల్యాబ్ నెంబర్‌కు ఫోన్ చేస్తే వారిని అంబులెన్స్‌లో ఉచితంగా పేషెంట్‌ని తీసుకువచ్చి పరీక్షలు చేసి వారు ఎక్కడ ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారో అదే ప్రాంతానికే చేర్చుతామన్నారు. తమ వద్ద సిటీ సర్వీసెస్, ఎక్స్ రే, అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరీక్షలు చేస్తున్నామన్నారు. తమ వద్ద సామ్ సంగ్ కంపె నీకి చెందిన 64 స్లైసెస్ కలిగిన సిటీ స్కాన్ మిషన్ కలదు, దీని ద్వారా బ్రెయిన్ 3డి ఫేషియల్ బోన్స్ ఆర్బిట్, టెంపోరల్ బౌన్స్, నెక్, హెచ్ ఆర్ సి టి చెస్ట్, అబ్డామిన్ అండ్ పెల్విస్, ఎక్స్ట్రీమిటీస్, త్రీడీ రీ కన్స్ట్రక్షన్, డెంటా స్కాన్, పల్మనరి, సెరెబ్రల్ యాంగియోగ్రామ్, నెక్ యాంగియోగ్రామ్, పెరిఫెరల్ ఆంజియోగ్రామం హిప్ జాయింట్, సర్వికల్ స్పైన్ డార్సెల్ స్పైన్, లుంబో శాక్రోల్ స్పైన్, ఫిస్టులోగ్రామ్, సైనో గ్రామ్ ఖచ్చితమైన రిపోర్ట్స్ వేగం గా ఇవ్వగలుగుతామన్నారు. గర్భవతులైన మహిళలకు పరీక్షలు నిర్వహించటానికి 3డి/4డి స్కాన్ చేయగల ప్రెగ్నెన్సీ అల్ట్రాసౌండ్ మిషన్ మిషన్ కలదు అన్నారు. దీని ద్వారా డేటింగ్ అండ్ వైబిలిటీ స్కాన్, ఎన్ టి స్కాన్, ఫెర్టైల్ ఎక్కువ కార్డియోగ్రఫీ, గ్రోత్ స్కాన్, వంటి పరీక్షలు అలాగే జనరల్ అల్ట్రా సౌండ్ నందు అల్ట్రా సౌండ్ అబ్డామేన్ అండ్ పెల్విస్, అల్ట్రా సౌండ్ పెల్విస్ టీవీఎస్ స్కాన్, ట్రాన్స్ రెక్టల్ అల్ట్రా సౌండ్, బేస్ లైన్ స్కాన్, భుజము, మోకాలు, చెస్ట్ వంటి పరీక్షలు చేస్తామన్నారు ఇంకా డాప్లర్ అల్ట్రాసౌండ్ పరీక్షలు పెరిఫెరల్ ఆర్టరీస్ లోయర్, అప్పర్ లింబ్ రైట్ అండ్ లెఫ్ట్, పెరిఫెరల్ వేయిన్స్ లోయర్, అప్పర్ లింబ్ రైట్ అండ్ లెఫ్ట్, రెనల్ డాప్లర్, కెరోటిడ్ అండ్ వెర్టెబ్రల్ ఆర్టరీస్ పరీక్షలు, ఇంకా హై ఫ్రీక్వెన్సీ స్కాన్స్ అయిన థైరాయిడ్, నెక్, స్క్రోటం, సాఫ్ట్ టిస్యూస్కాన్, న్యూరో సోనోగ్రఫీ, సోనో మామో గ్రామ్ రైట్ అండ్ లెఫ్ట్ పరీక్షలు, మరియు డిజిటల్ ఎక్సరే ద్వారా ఎక్సరే చెస్ట్ పీ ఏ వ్యూ, ఎరెక్ట్ అబ్డామిన్, సర్వికల్, లోంబార్ స్పైన్ ఏపీ లేటరల్ వ్యూ, మోకాలు ఏపీ లేటరల్, పి ఎన్ ఎస్ స్కల్, హిప్స్ ఏపీ లేటరల్, పెల్విస్ ఏపీ, ఇంకా వీటితో పాటు బయో కెమిస్ట్రీకి సంబం ధించిన పరీక్షలు, మైక్రోబయాలజీ మరియు సిరాలజీ హేమటాలజీ సైటాలజీ ఇమ్యునాలజీ వంటి వాటికి సంబంధించిన అన్ని పరీక్షలు చేసి ఖచ్చితమైన రిపోర్ట్స్ అందిస్తున్నట్లు తెలిపారు.

## జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలకు

# కేరాఫ్ అనంతపూర్ ఆర్థోపెడిక్ సెంటర్

## అన్నిరకాల వసతులతో 'అనంత'లో తొలి ఆసుపత్రి

డాక్టర్ అచ్యుత్ ప్రసాద్

**ప్రజాశక్తి-అనంతపురం**

ఆర్థరైటిస్ ముఖ్యంగా రెండు రకాలుగా ఉంటుంది. ఆస్టియో ఆర్థరైటిసు, రుమటాయిడు ఆర్థరైటిస్, ఆస్టియో ఆర్థరైటిసు యాంత్రిక జీవన విధానం, విటమిన్లు, క్యాల్షియంలోపం, వయసు, ఇతర ఆరోగ్య కారణాల వల్ల ఉంటుంది. కానీ రుమటాయిడు ఆర్థరైటిసు కేవలం జన్యుపరమైన కారణాలనే ముఖ్యంగా చెప్పవచ్చు. ఇది వంశపారంపర్యంగా కూడా రావచ్చు. కానీ ప్రాథమిక దశలో గుర్తిస్తే సరైన చికిత్స అందించవచ్చు. ఇందుకు నగరంలో అనంతపూర్ ఆర్థోపెడిక్ సెంటర్ అన్ని రకాల వసతులతో సర్జరీల నిర్వహణ జరుగుతోందని ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. నగరంలో దీనికి సంబంధించి చికిత్స అందిస్తున్న తొలి ఆసుపత్రి అని తెలిపింది.

కీళ్ల అరుగుదల, కీళ్ల నొప్పులు, కీళ్లవాపులు, కీలు వంకరపోవడం అనేవి ఈ ఆర్థరైటిసు వ్యాధి ముఖ్య అక్షణాలు, కీళ్లవ్యాధులను గుర్తించేదుకు చాల రకాల లక్షణాలు ఎక్స్రే, రక్త పరీక్షల ద్వారా గురించవచ్చు. ప్రస్తుత ఆధునిక యుగంలో కీళ్ల అరుగుదలకు కారణాలను ఆధ్యయనం చేశారు. జన్యుపరమైన కారణంగా కీళ్ల వాతాన్ని గుర్తించారు. మిగిలిన వారిలో ఎక్కు శాతం మధుమేహం కారణమని అధ్యయనాలు వెల్లడించాయి. ముఖ్యంగా డయాబెటీస్ ఉన్న వారిలో ఇతర హార్మోను సమస్యలు సైతం తలెత్తే అవకాశం ఉన్నట్లు గుర్తించారు.

డయాబెటిస్ అనేక ఆరోగ్య సమస్యలకు మూలం. గుండె, మెదడు, నరాలు, కీళ్లు, కిడ్నీలు, లివరు, కళ్లు కూడా దెబ్బతినే అవకాశం ఉంది. డయాబెటిస్, స్థూలకాయం ఉన్నవారిలో అధికంగా దెబ్బతినేవి, జీవన ప్రమాణ స్థాయిని సైతం శాసించేవి కీళ్ల నొప్పులు, సాధారణంగా మధుమేహ నియంత్రణకుగాను నడక వ్యాయామంగా వైద్యుని సలహా ఉంటుంది. కానీ తీవ్రమైన కీళ్ల నొప్పుల వల్ల వాకింగ్ చేయలేక మందుల ద్వారా నియంత్రణ సాధ్యపడక ఇతర రుగ్మతలకు గురవుతారు.

డయాబెటిస్‌తో పాటు కీళ్ల నొప్పుల నియంత్రణకు వాడే మందులు దీర్ఘకాలిక దుష్పరిణామాలకు దారి తీసి ఇతర వ్యాధులను కలుగచేస్తాయి. కీళ్లవ్యాధిగ్రస్తులకు సరైన పద్ధతిలో చికిత్స అందించడం ద్వారా వారిలో మధుమేహ వ్యాధి తాలుకా దుష్పరిణామాలు సైతం తగ్గించవచ్చు. సహజంగా మధ్య వయసు దాటిన తరువాత మొదలయ్యే కీళ్ల నొప్పులు 55 నుండి 60 సంవత్సరాల వయసులో విపరీతమైన బాధను కలిగిస్తాయి. కారణం మోకాలు కీలు అరిగిపోయడమే. నడవాలన్నా లేచి నిలబడాలన్నా, కూర్చోవాలన్నా మోకాళ్లలో భరించలేనంత నొప్పి కలుగుతుంది. ఇదేకాకుండా భారీ కాయులలో, థైరాయిడు వంటి హార్మోను సమస్యలు ఉన్నవారిలోనూ ఈకీలు ఆరుగుదల సర్వసాధారణం. వయసుతో నిమిత్తం లేకుండా వచ్చే కీళ్ల ఆరుగుదలకు అత్యుత్తమ వైద్యం కీలు మార్పిడి ఆపరేషన్.

**ఇది ఖచ్చితంగా అత్యుత్తమే..**

అరిగిన కీళ్లకు మెరుగైన వైద్యం కేవలం జాయింట్ రీప్లేసుమెంట్ సర్జరీ మాత్రమే. జాయింటు రీప్లేసుమెంట్ సర్జరీ మాత్రమే. జాయింటు రీ ప్లేసుమెంట్ సర్జరీ నిర్వహించే ముందు రోగి శారీరక స్థితిని, ఆరోగ్య పరిస్థితిని, ఇతర ఆరోగ్య అంశాలను పరిగణలోకి తీసుకుంటాం. అందులో మొదటిది షుగరు వ్యాధి. ఎందుకంటే షుగరు వ్యాధి ఉన్నవారిలో వ్యాధి నిరోధక శక్తి కొద్ది శాతం తక్కువగా ఉంటుంది. ఈ ఆపరేషన్‌లో ఇన్ఫెక్షన్ శాతం ఎక్కువే. కానీ ఆధునాతన మాడ్యులరు ఆపరేషన్ థియేటరు, స్పేసు సూటు సిస్టం, ల్యామినారు ఎయిరు ఫ్లో ఆపరేషన్ థియేటరు కలిగి ఉన్నపుడు డయబెటిస్ రోగులకు సైతం ఆపరేషన్ చేయవచ్చు. ఎందుకనగా వీటి ఆంతర్జాతీయ ప్రమాణాలు ఆపరేషన్ థియేటరుతోపాటు రోగిని ఇన్‌ఫెక్షన్ల నుండి కాపాడతాయి.

డయాబెటిసు రోగుల్లో కీళ్ల మార్పిడి ఆపరేషన్ సరైన ఫలితాలు ఇవ్వదు. తద్వారా ఇక మిగిలిన జీవితం మంచపైనే అనేది కేవలం ఒక ఆపోహామాత్రమే. పెరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వైద్యుని నైపున్యత, ప్రమాణికాలు, ఆపరేషన్ అనంతరం తీసుకునే జాగ్రతలు వలన ఇన్‌ఫెక్షన్‌లు రాకపోవడే కాకుండా మెరగైన జీవన శైలిని అలవరచుకోగలుగుతారు. బరువును నియంత్రించడం ద్వారా, వ్యాయామం ద్వారా పౌష్టికాహారం ద్వారా, ఒత్తిని తగ్గించడం ద్వారానూ డయాబెటిస్‌ను, తద్వారా వచ్చే సమస్యలను కట్టడి చేయవచ్చు.

Dr. Akbar SUPER SPECIALITY EYE HOSPITALS

# డా॥ అక్బర్ సూపర్ స్పెషాలిటి కంటి ఆసుపత్రి

H.O.: 12-3-234, సాయినగర్, 6వ క్రాస్, అనంతపురము. ఫోన్ : 08554-235009
B.O.:12-2-931/87, Opp : సిండికేట్ బ్యాంక్, మెహదీప్నం, హైదరాబాద్. ఫోన్ : 040-66362660

## FACILITIES AVAILABLE IN HOSPITAL:

- CATALYS ROBOTIC FEMTO LASER CATARACT SURGERY (J&J)
- ADVANCED ALCON CENTURION VISION SYSTEM with ACTIVE SENTRY FOR MICRO INCISION CATARACT SURGERY
- J&J WHITESTARE SINGNATURE™ PRO SYSTEM FOR MICRO INCISION CATARACT SURGERY
- WORLD HIGHEST PERFORMANCE ADVANCED FEMTOSECOND 100% BLADE FREE LASIK LASER TREATMENT-SCHWIND AMARIS 500E
- ALL TYPES OF IMPOERTED IOLS AVAILABLE
- ADVANCE (ANTERION) MULTI MODEL IMAGING PLATFORM OPTIMIZEDFOR THE ANTERIOR SEGMENT
- ZEISS OPMI LUMERA 300I OPERATING MICROSEOPE (SCHWIND AMARIS, GERMANY).
- Squint Surgery.
- Diode Green Laser for Diabetic Retinopathy & BP patients (USA).
- Retinopathi for prematurity screening & treatment with LIO (IRIDEX LASER, USA).
- A-SCAN, B-SCAN, FFA, NCT & OCT (Germany). Topography & Pachymetry.
- Visual Fields (ZEISS HVF, GERMANY).
- C3R (Corneal Collegen Cross Linking for Keratoconus Treatment (Germany).
- All Vitreoretinal Surgery RETIKARE VITRECTOMY MACHINE
- 24x7 GLAUCOMA CONSULTANT
- ALL OCULOPLASTY SURGERIES
- 24x7 CORNEAL CONSULTANT

ROBOTIC Femto Cataract SURGERY

రాయలసీమలోనే మొట్టమొదటి సారిగా అడ్వాన్స్ టెక్నాలజీతో కంటిలోని యాంటీరియర్ (ANTERION) విభాగాలకు సంబంధించిన అత్యంత అధునిక స్కానింగ్ మిషన్ (Equipped with the Future of Eye Care) ఇప్పుడు మన అనంతపురం డాక్టర్ అక్బర్ కంటి ఆసుపత్రి లో కలదు.

OUR HOSPITAL IS RECOGNIZED FOR :
CASHLESS SURGERIES TREATMENT FOR GOVT. EMPLOYEES, PENSIONERS AND THEIR DEPENDENTS UNDER EMPLOYEES HEALTH SCHEME (EHS) & WORKING JOURNALIST & Dr. NTR VAIDYA SEVA CARD HOLDERS.

Recognized by APSPDCL and APTRANSCO, JNTU Employees. Arogya Badratha (Police Department) Cash Less Treatment. All major health cards accepted for cash less treatment

## OURS TEAM OF DOCTORS

Dr. NAZIA AFROSE
MBBS, DO PHACO & LASIK LESER SURGEON
Dr. G.MURALI MOHAN
MS, DNB, FRCS (UK), FRVS, FICO (GERMANY), VITREO RETINAL SURGEON
Dr. O.RANI AISWRYA
MBBS, DNB CORNEA CONSULTANAT
Dr. P.MITHUNA REDDY
MBBS DNB, FIGS, GLAUCOMA SURGEON
Dr. EKTHA AGARWAL
MBBS, MS, OCULOPLASTY & ORBITAL SURGEON

Dr.B.Akbar Saheb
MBBS,MS, (Opthmal), DO,(OSM), FAPS
Civil Surgeon & Eye Specialist,
Superintendent (Retd.), Chairman

Dr. B.Altaf Akbar
MBBS,DO,FRCS, (Glasgow), UK, FICO.
Eye Specialist,
Phaco & Lasik Leser Surgeon,
Managing Director

+91 - 9594943636, 9852445244
అన్ని రకముల్లైన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సౌకర్యం కలదు

# SUNRAY HOSPITAL
(A Unit of SVR Neuro & Nephro Care)

## మా ప్రత్యేకతలు

- 24/7 అత్యవసర సేవలు & క్రిటికల్ కేర్
- సి.టి. స్కాన్ • అల్ట్రాసౌండ్ • ఎక్స్-రే
- అడ్వాన్స్‌డ్ ఐ.సి.యు & లామినార్ థియేటర్లు
- 24/7 డయాలసిస్ సర్వీస్

డా॥రోహిత్ రెడ్డి.ఎ
MBBS., MS., M.Ch (Neurosurgery) (Gold Medalist)
కన్సల్టెంట్ బ్రెయిన్ & స్పైన్ సర్జరీ

డా॥ఆర్.రాంమ్మోహన్
MS, MCH Neurosurgery
Ex Asst Professor in OMC & KMC

డా॥ ఎం. సురేంద్ర బాబు
MBBS., MD (Gen Physician)
కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ & ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్

డా॥ప్రవంతి నివేదిత రెడ్డి
MBBS, MD (General Medicine

డా॥ కె. హర్ష వినయ్
MDS (OMFS)
చెవిక మరియు మ్యాక్సిలోఫేషియల్ శస్త్రచికిత్స

CT Scan
X-Ray
Ultra Sound Scan

న్యూరోసర్జరీ | నెఫ్రాలజీ | జనరల్ మెడిసన్ | క్రిటికల్ కేర్
ఓ.ఎమ్.ఎఫ్.ఎస్. | ఈ.ఎన్.టీ | జనరల్ సర్జరీ | యూరాలజీ | ఆర్థోపెడిక్స్ | రేడియాలజీ

డో.నెం. 4-1-879, నడిమెంక - జంక్షన్ బళ్ళారి రోడ్, అనంతపురం - 515001.
08554-282256

24/7 SERVICE

24/7 అంబులెన్స్ సౌకర్యం కలదు.

Dr. Kethireddy's

# YSR Memorial Hospitals

Care-Concern-Commitment

Kethireddy's Vision - Dr. YSR's Inspiration

24hr SERVICE EVERYDAY

Achievements :
- State Level Award Poly Trauma in First Place
- NABH Certified Hospital
- Covid-19 State Level 1st Rank

ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్
డా॥ ఎన్.టి.ఆర్ వైద్యసేవ

Dr. Kethireddy Venkata Mohan Reddy
M.S.(Ortho)
Orthopedics, Trauma, Spine & Arthoplastic Surgeon

Dr. P. Suguna
MBBS., DGO., D.N.B., F.M.A.S.,
Fellow in Advanced Laparoscopic Surgery
(World Laparoscopy Hospital, New Delhi)

- డా॥ ఎన్.టి.ఆర్ వైద్యసేవ & ఇ.హెచ్.ఎస్ ద్వారా శస్త్రచికిత్సలు.
- హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు ఉన్నవారికి క్యాష్‌లెస్ వైద్య సేవలు కలవు.
- ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు రీయింబర్స్‌మెంట్ / క్యాష్‌లెస్ వైద్య సేవలు కలవు
- పోలీస్ డిపార్ట్‌మెంట్ వారికి ఆరోగ్య భద్రత, ఆరోగ్య సహాయత ద్వారా చికిత్సలు.

## OUR SPECIALITY SERVICES

❖ Orthopedics ❖ Poly Trauma ❖ Arthroscopy ❖ Hip & Knee Replacement
❖ Pediatrics ❖ Obstetrics & Gynaecology ❖ General Medicine
❖ Neuro Surgery ❖ Genito-Urinary Surgery ❖ General Surgery
❖ Plastic Surgery ❖ Laparoscopic Surgery ❖ ENT Surgery ❖ Physiotheraphy



# పావని హాస్పిటల్

12-3-195, 5వ క్రాస్ సాయినగర్, అనంతపురం
ఫోన్:08554-245333, 9000121420

24/7

## స్పెషాలిటీస్ :

- జనరల్ మెడిసిన్ & కార్డియాలజీ ☞ జనరల్ సర్జరీ
- ఆర్థోపెడిక్ & జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ
- అబ్‌స్ట్రెటిక్ & గైనకాలజీ ☞ పల్మనాలజీ
- అనస్తీషియా & క్రిటికల్ కేర్ ☞ ఇ.ఎన్.టి.

## సూపర్ స్పెషాలిటీస్ :

- లాప్రోస్కోపిక్ సర్జరీ ☞ యూరాలజీ ☞ న్యూరాలజీ
- న్యూరో సర్జరీ ☞ పీడియాట్రిక్ సర్జరీ ☞ ప్లాస్టిక్ సర్జరీ
- ఓరో మ్యాక్సిలో ఫేషియల్ సర్జరీ
- కార్డియాలజీ

డా॥ మద్దినేని మోహన్‌కృష్ణ
M.B.B.S. M.S. (Ortho)
ఆర్థోపెడిక్స్, ట్రామా & స్పైన్ సర్జరీ

డా॥ విహసిత కాకాని
M.B.B.S., M.S. (OBG)
అబ్‌స్ట్రెటీషియన్ & గైనాకాలజిస్ట్

డా॥ గుత్తా రవీంద్ర
M.B.B.S., M.D. (GM)
ఫిజీషియన్, కార్డియాలజిస్ట్ & డయాబెటాలజిస్ట్

EHS & WJHS వైద్య సదుపాయం కలదు.
★ గవర్నమెంట్ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు మరియు పెన్షనర్లకు రీయంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు.

పురుగుల మందు, సూపర్ వాస్మల్ త్రాగిన కేసులకు, పాము కాటు మరియు తేలు కాటుకు ప్రత్యేక చికిత్స కలదు.

# ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

## డాక్టర్స్ డే ప్రత్యేక అనుబంధం
అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా

12 పేజీలు | మంగళవారం | 01.07.2025

## ఆదర్శం.. బిసి.రాయ్ జీవితం..!
వైద్య వృత్తికి వన్నె తెచ్చిన మహనీయుడు

వార్త 7లో


# BALAJI NURSING HOME
## the Children's Hospital
Bangalore Raod, HINDUPUR

FACILITIES AVAILABLE:
- Nicu
- Phototherapy
- Vaccination
- Nebulization
- Developmental Counselling
- Emergency Paedisirics & Neonates Services
- Brest Feeding Counselling
- Deliveries
- Family Planning
- Intertillity Care
- Postmenopausal Counselling

Dr.B.V. PRASAD
M.B.B.S., M.D., DCH
Children's Specialist

Dr.Smt SREEVANI
M.B.B.S., FAGE
Observation & Gynaecologist



డాక్టర్స్ డే శుభాకాంక్షలతో
# శ్రీ అగస్త్య ఊపిరితిత్తుల హాస్పిటల్
AGASTYA CHEST HOSPITAL · HEALTHY LUNGS | HEALTHY LIFE

డోర్ నెం.17-4-26, ఆర్.పి.జి.టి. రోడ్డు, ఓం డయాగ్నస్టిక్ సెంటర్, హిందూపురం, సెల్: 9515628082.

మా ప్రత్యేకతలు:
- దగ్గు, గళ్ళు
- ఆస్తమ (ఉబ్బసం) ఆయాసం, అలర్జీ
- ఛాతినొప్పి, దగ్గినప్పుడు రక్తం పడుట
- టి.బి. సిఓపిడి, జ్వరం
- పిల్లికూతలు
- ఇసోనఫిలియా
- కరోనా (COVID) నిమ్ము
- ఊపిరితిత్తులలో
- నిమ్ము, నీరు, చీము చేరుట
- నిద్రలో గురక సమస్యలు
- పొగ త్రాగుట వలన వచ్చు సమస్యలు
- ఇంటర్స్టిసియల్ సమస్యలు (I.L.D.)
- స్లీప్ డిజార్డర్స్
- శ్వాస రుగ్మతలు

పిఎఫ్‌టి, ఈసిజి సదుపాయం కలదు.

త్వరలో బ్రాన్‌కోస్కోపి సదుపాయం



డా॥ వి.తేజ స్వరూప్
M.B.B.S., M.D.,
ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు
Ex. Senior Resident
Siddhartha Government
Hospital, Vijayawada (SMC)

డా॥ అబ్బూరి స్రవంతి
B.D.S., MDS ORAL &
MAXILLOFACIAL SURGERY



డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
# FARIAH MATERNITY & CHILD CARE
R.P.G.T.Road, Hindupur,
Email:dr.vkaftab@gmail.com



కాన్పులు, సిజేరియన్ ఆపరేషన్లు,
గర్భసంచి ఆపరేషన్లు,
పిల్లలు కాకుండా ఆపరేషన్లు,
సంతానసాఫల్య చికిత్సతో పాటు
చిన్న పిల్లలకు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో
కూడిన వైద్యసేవలు అందించబడును.

Dr. Aftab
M.B.B.S., M.D.,
(Paediatrics) Nals
New Born & Child Specialist

Dr. B.Sharmila Begum
M.B.B.S., D.G.O.
Obstetrician & Gynaecologist



డాక్టర్స్‌డే శుభాకాంక్షలు...
# శ్రీ రాఘవేంద్ర మల్టీస్పెషాలిటి హాస్పిటల్
DOCTOR

ISO 9001:2008 | రిజిస్టర్ నెం:507/2018

పెనుకొండ రోడ్డు, హిందూపురం, సెల్:9177962024, ఫోన్:08556-223224

DR.N.SUSHMA
M.B.B.S, M.D.,(Anaesthesia)
Regd No:69988

ఫీవర్, జలుబు, దగ్గు, ఆస్తమా మరియు ఇతర శ్వాస కోశ వ్యాధులు, షుగర్, బీపి, పాముకాటు, పాయిజనింగ్ మొదలగు వాటికి చికిత్స చేయబడును.

- ఆపరేషన్ చేసే సమయం తగ్గించడం.
- తక్కువ కోతతో ఆపరేషన్ చేయడం.
- ఆపరేషన్ తర్వాత నొప్పి లేకుండా చూడడము.
- రక్తం పోకుండా చూడడం, మందులు తక్కువ వాడడం.
- ఎక్కువ కాలం మన్నిక గల యాంటి యాక్సిడెంట్లు, కీళ్ళు (ఇంప్లీంట్స్) వాడడం.
- హాస్పిటల్ నందు ఉండే సమయం తగ్గించడం.
- నిరాశకు చోటు లేదు, అతితక్కువ సమయంలో పూర్తి స్వస్థత.

ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్

NABH ACCREDITED · PATIENT SAFETY & QUALITY OF CARE

Dr.P.MANOJ KUMAR
MBBS, MD, Ortho, (RIMS)
Regd No.57352
ORTHOPAEDIC SURGEON
EX-Consultant
PAALANA Institute of Medical Science, PAPPAKAD
Ex-Civil, Asst, Surgeon, Govt, Hospital, Hindupur.

- మోకాలు కీలు మార్పిడి - తుంటి కీలు మార్పిడి

Total Knee Joint Replacemet, Total HIP Joint Replacemet

ప్రస్తుతం ఆసుపత్రి నందు చేయబడుచున్నవి
ALL TRAMMA SURGERIES SPINE SURGERIES
అత్యవసర చికిత్స నిమిత్తం ఐసియూ సదుపాయం కలదు

డా॥ ఎన్.టి.ఆర్ వైద్యసేవ

Employees Health Scheme Health Card ద్వారా
మోకాళ్ళ మరియు తొంటి కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలు ఉచితముగా చేయడును.

- The Next Level of Advanced Joint Replacement



# SAI KRISHNA NETHRALAYA
Super Speciality Eye Care Centre
RPGT ROAD, HINDUPUR - 515 201 (AP)
E-mail:dr.jinka9909@gmail.com
Mob: 8886467272, Ph:08556-224686

FACILITIES AVAIIABLE
1.Cornea 2.Retina 3.oculoplasty 4.cataract
5.ROP Screening 6.Pediatric Ophthalmolagy

- CATARACT CLINIC
  MICS/Phaco emulsification cataract surgey No stitch/No bandage/NO injection Monofocal/Toric/Multifocal. SICS (Sutureless Incisional Cataract Surgey)
- Squint and Oculoplasty
- Vitreo Retinal Services
  1.OCT
  2.Avastin Injection
  3.Green lasers
  4.Vitreo Retinal procedures
- Glaucoma Clinic
  Medical and Surgical Procedures

Paedriatric Opthalmic Clanic Refractive Procedure
1.Lasik laser
2.Femtosecond lasik
3.Smile
ICL
C3R
- Opticals
- Low visual aids
- Contact Lenses
- Community Services

ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్

Dr.Krishna Mohan
M.B.B.S., D.O.M.S.,
Employees Health Schece

- PENSIONERS STATE GOVT EMPLOYEES
- WORKING JOURNALISTS
- REEMBURSEMENT FOR STAE GOVT EMPLOYEES
- YSR AROGYASRI

# గ్యాస్ట్రిక్ సమస్య..లక్షణాలు.. నివారణ చర్యలు

## ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సాదీన్ రెడ్డి

ప్రజాశక్తి హిందూపురం

గ్యాస్ట్రిటిస్ అనేది సాధారణంగా ఇన్ఫెక్షన్ లేదా ఆటో ఇమ్యూన్ పరిస్థితి ఫలితంగా కడుపు యొక్క లైనింగ్ వాపు లేదా వాపుగా మారినప్పుడు.. దీర్ఘకాలికంగా పొట్టలో పుండ్లు, నొప్పి, వికారం, ఉబ్బరం మరియు ఇతర లక్షణాలకు దారితీసే దీర్ఘకాలిక పరిస్థితి ఉంటుంది. ఈ గ్యాస్ట్రిక్ కు పట్టణంలోని ప్రశాంతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు ప్రముఖ గ్యాస్ట్రిక్ వైద్య నిపుణులు డాక్టర్ సాదీన్ రెడ్డి తెలిపారు. ఈ సమస్యలపై డాక్టర్ గారి మాటల్లో విందాం.....

దీర్ఘకాలికంగా పొట్టలో పుండ్లు అనేది అత్యంత సాధారణ విశ్వసనీయ మూలం. వివిధ రకాల పరిస్థితులు మరియు కారకాలు దీర్ఘకాలికంగా పొట్టలో పుండ్లు ఏర్పడటానికి కారణమవుతాయి. గ్యాస్ట్రిటిస్ యొక్క తేలికపాటి కేసులను పరిష్కరించడం తరచుగా మందుల వాడకం మరియు జీవనశైలి మార్పుల ద్వారా ఉంటుంది. అయినప్పటికీ తీవ్రమైన దీర్ఘకాలిక పొట్టలో పుండ్లు ఉన్న కొంతమందికి, నివారణ సాధ్యం కాకపోవచ్చు. మరియు చికిత్స యొక్క దృష్టి లక్షణాలను నిర్వహించడంపై ఉంటుంది.

**దీర్ఘకాలిక పొట్టలో పుండ్లు వచ్చే ప్రమాద కారకాలు**

- ఉప్పు లేదా ప్రిజర్వేటివ్ లు ఎక్కువగా ఉండే ఆహారాలు
- కొవ్వు మరియు నూనెలో అధికంగా ఉండే ఆహారాలు, ముఖ్యంగా సంతృప్త మరియు ట్రాన్స్ కొవ్వులు
- ధూమపానం

డాక్టర్ సాదీన్ రెడ్డి

-మద్యం దీర్ఘకాలిక వినియోగం
- రోగనిరోధక వ్యవస్థను బలహీనపరిచే పరిస్థితులు
- కొకైన్ వాడకం, ఎన్ఎస్ఎఐడిలు మరియు కొన్ని ఇతర ఔషధాల దీర్ఘకాలిక ఉపయోగం
- యాసిడ్ రిఫ్లక్స్ మరియు అజీర్ణం కోసం మందుల దీర్ఘకాలిక ఉపయోగం.

**చికిత్స:** చికిత్స గ్యాస్ట్రిటిస్ రకం, కారణం మరియు తీవ్రతపై ఆధారపడి ఉంటుంది. హెచ్ పైలోరీ ఇన్ఫెక్షన్ వల్ల వచ్చే గ్యాస్ట్రిటిస్ కు సాధారణంగా యాంటాసిడ్లు మరియు యాంటీబయాటిక్ల కలయికతో చికిత్స చేస్తారు, ఇన్ఫెక్షన్ ఎలాంటి లక్షణాలను కలిగించకపోయినా.. వారి దీర్ఘకాలికంగా పొట్టలో పుండ్లు పోషకాహార లోపాలను కలిగిస్తే, సమస్యలను నివారించడానికి రోగులు తరచుగా సప్లిమెంట్లను తీసుకోవాలి లేదా. ఆహారాన్ని సర్దుబాటు చేయాలి. చాలా గ్యాస్ట్రిటిస్ మందులు కడుపులో యాసిడ్ మొత్తాన్ని తగ్గించడంపై దృష్టి పెడతాయి.

**సాధారణ యాసిడ్- తగ్గించే మందులు**

**యాంటాసిడ్లు :** యాంటాసిడ్లు సాధారణంగా మెగ్నీషియం, కాల్షియం, సోడియం లేదా అల్యూమినియం లవణాలను కలిగి ఉంటాయి, ఇవి కడుపు ఆమ్లాలను తటస్థం చేయడంలో సహాయపడతాయి. యాంటాసిడ్లు కొన్నిసార్లు మలబద్ధకం లేదా అతిసారం మరియు ఇతర దుష్ప్రభావాలకు కారణమవుతాయి.

**ప్రోటాన్**

పంప్ ఇన్హిబిటర్స్ (పిపిఐలు) ఇవి కడుపులో ఉత్పత్తి చేసే యాసిడ్ పరిమాణాన్ని తగ్గిస్తాయి. రోగులు లాన్సోప్రజోల్ మరియు ఒమెప్రజోల్ యొక్క తక్కువ-శక్తి వెర్షన్ లను కౌంటర్ లో కొనుగోలు చేయవచ్చు. అయితే చాలా పీపీఐలు ప్రిస్క్రిప్షన్లో అందుబాటులో ఉంటాయి.

**హెచ్ 2 బ్లాకర్స్ :** హెచ్ 2 బ్లాకర్స్ అనేది యాంటీహిస్టామైన్లు ఇవి కడుపులో యాసిడ్ ఉత్పత్తిని తగ్గించడంలో సహాయపడతాయి. చాలా రకాల హెచ్ 2 బ్లాకర్లు ఓవర్-ది-కౌంటర్ మరియు ప్రిస్క్రిప్షన్ బలం రెండింటిలోనూ అందుబాటులో ఉన్నాయి.

**జీవనశైలి, ఆహారంలో మార్పులు:** మొత్తం పండ్లు మరియు కూరగాయలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా గ్యాస్ట్రిటిస్‌ను నివారించవచ్చు లేదా చికిత్స చేయవచ్చు. లక్షణాల యొక్క కారణం లేదా తీవ్రతతో సంబంధం లేకుండా, ఆహారం మరియు జీవనశైలి లో సర్దుబాట్లు చేయడం వల్ల పొట్టలో పుండ్లు చికిత్స చేయడం లేదా అది సంభవించకుండా నిరోధించవచ్చు.

**పొట్టలో పుండ్లు ఉన్నవారికి సాధారణ ఆహార సూచనలు :**

-ఆల్కహాల్ వినియోగాన్ని నివారించడం లేదా తగ్గించడం.
- మసాలా ఆహారాలను నివారించడం. రిచ్, నూనె లేదా వేయించిన ఆహారాలను నివారించడం.
-ఆమ్ల ఆహారాలు, ముఖ్యంగా సిట్రస్ పండ్లు మరియు రసాలను నివారించడం
-చిన్న భోజనం గానీ తరచూగా తినడం.
-ఉప్పు వినియోగాన్ని తగ్గించడం.
- తక్కువ ఎరుపు మాంసం తినడం
- యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ మరియు ప్రొబయోటిక్స్ అధికంగా ఉండే ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తీసుకోవడం కూడా సహాయపడవచ్చు.

**ఈ పదార్థాలు లభించే ఆహారాలు :**

మొత్తం పండ్లు మరియు కూరగాయలు, ధాన్యపు రొట్టెలు, తృణధాన్యాలు, బియ్యం మరియు పాస్తా, పెరుగు, కేఫీర్, పుల్లని రొట్టె, సౌర్ క్రాట్ మరియు కిమ్చితో సహ పులియ బెట్టిన ఉత్పత్తులు. చికెన్, చేపలు, బీన్స్, చిక్కుళ్ళు. గింజలు మరియు విత్తనాలతో సహ లీన్ ప్రోటీన్లు, యాంటీ బాక్టీరియల్ ఆహారంతో ప్రయోజనం ఏంటి బ్యాక్టీరియల్ ఆహారంతో చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇవన్నీ వెల్లుల్లి, జీలకర్ర, అల్లం, పసుపు, క్రాన్స్ బ్రీన్, మిరియాలు, తేలికపాటి కూరలలో సమృద్ధిగా దొరుకుతాయి.

**పొట్టలో పుండ్లు ఉన్నవారికి సిఫార్సు...**

పొట్టలో పుండ్లు ఉన్నవారికి సిఫార్సు చేయబడిన సాధారణ జీవనశైలి మార్పులు చేసుకోవాలి. ధూమపానం మానేయడం, ఎన్ఎస్ఎఐడిల వాడకాన్ని నివారించడం లేదా తగ్గించడం, కొన్నిసార్లు ఇతర మందుల గురించి వైద్యునితో మాట్లాడటం ద్వారా...తరచుగా చేతులు కడుక్కోవడంతో పాటు మంచి ఆహారం మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, హైడ్రేటెడ్ గా ఉండటానికి పుష్కలంగా నీరు త్రాగడం. ధ్యానం, యోగా, నియంత్రిత శ్వాస మరియు ఆక్యుపంక్చర్ వంటి విశ్రాంతి పద్ధతులు మరియు అభ్యాసాలతో ఒత్తిడి మరియు నొప్పిని నివారించడం. పొట్టలో పుండ్లు యొక్క ఏవైనా లక్షణాలను గమనించినట్లయితే మరియు తప్పు ఏమిటో ఖచ్చితంగా తెలియకపోతే, మీ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టును కలవాలి.

# ఆధునిక పద్ధతులతో సంతాన సాఫల్యత

## ప్రముఖ గైనకాలజిస్ట్.... ఫెర్టిలిటీ నిపుణులు డాక్టర్ నందిత అట్లూరు

ప్రజాశక్తి హిందూపురం

సాధారణంగా పిల్లలు కలగాలంటే స్త్రీలోనే లోపం ఉందని భావించే ఈ ప్రపంచంలో అత్యాధునిక సంతాన సాఫల్యత వైద్య చికిత్స విధానాలతో నూటికి 50 పై చిలుకు సందర్భంలో భర్తలో వీర్యకణాల లోపమే సంతానలేమికి కారణమని ప్రముఖ గైనకాలజిస్ట్, ఫెర్టిలిటీ నిపుణులు డాక్టర్ నందిత అట్లూరు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు.

పిల్లలు లేని దంపతులలో సగం మందికి పురుషుల్లో వీర్యకణాల్లో లోపం మాత్రమే ఉంటుందన్నారు. వీర్యకణాల సంఖ్య 20 మిలియన్ల కన్నా తక్కువగా ఉండటం, వీటిలో కదలికలు ఉండే కణాలు 50 శాతం కన్నా తక్కువగా ఉండటం, ముందుకు కదిలే వీర్యకణాలు 25 శాతం కన్నా తక్కువగా ఉండటం, సారూప్యత కలిగిన వీర్యకణాలు 30 శాతం కన్నా తక్కువగా ఉండటం వల్ల స్త్రీలలో ఎటువంటి లోపం లేకపోయినా గర్భం రాదన్నారు. వీర్యకణాలు ఇలా ఉండటానికి టెస్టిస్లో లోపాలుగానీ, వీర్యకణాల ఉత్పత్తిలో తేడాలు గానీ ఉండవచ్చని వివరించారు.

**వీర్యకణాల్లో లోపాలు-కారణాలు :**

వృత్తి పనిలో అలవాట్లు బాగా ఉష్ణోగ్రత కలిగిన ప్రదేశాల్లో పనిచేసే వారిలో, పురుగుల మందులను వినియోగించే వారిలో, రేడియేషన్, కీమోథెరపీ వంటి చికిత్సలు పొందిన వారిలో, స్టెరాయిడ్స్ ఎక్కువగా తీసుకునే వారిలో, పౌష్టికాహార లోపం ఉన్నవారిలో, ధూమపానానికి తదితర అలవాట్లు ఉన్నవారిలో వీర్యకణాల లోపం ఉండవచ్చు.

డాక్టర్ నందిత అట్లూరు

**పుట్టుకతో లోపాలు :**

పుట్టుకతోనే టెస్టిస్ నిర్మాణం సరిగా జరగకపోయినా, సరిగా కిందకు రాకపోయినా, క్రోమోజోమ్స్ తేడాలు ఉండటం, వీర్యకణాల ఉత్పత్తి మధ్య దశలోనే ఆగిపోతుండటం వంటి కారణాలవల్ల కూడా వీర్యకణాలలో లోపాలు ఏర్పడతాయి.

**హార్మోన్లలో తేడాలు :** హార్మోన్ల స్థాయి తక్కువగా ఉండటం, ఇతర ఎండోక్రైమ్స్ కారణాల వల్ల కూడా వీర్యకణాలలో లోపం ఏర్పడవచ్చు.

**మరే ఇతర వ్యాధులు ఉన్నా:** కిడ్నీ ఫెయిల్యూర్, సిరోసిస్, సికిల్సెల్మియా, వెన్నుపాముకు దెబ్బతగలడం, లివర్సిగోసిస్ వంటి వ్యాధులతో బాటు స్పెర్మ్ ప్రయాణమార్గంలో అడ్డంకులు ఏర్పడటం కూడా వీర్యకణాలలో లోపాలకు కారణాలు కావచ్చు.

**ఆధునిక చికిత్సలు :** వీర్యకణాలలో లోపాలకు కారణాలు ఏవైనప్పటికీ మందులు, ఆపరేషన్(వేరికోసిల్, స్పెర్మ్ ప్రయాణమార్గంలో అడ్డంకులను తొలగించేందుకు) వంటి చికిత్సల వల్ల వీర్యకణాల సంఖ్య పెరగకపోయినట్లయితే సంతాన సాఫల్యతా సహాయతా విధానాలు (ఎఆర్ టి) పొందవలసి ఉంటుంది.

**ఐయుఐ ట్రీట్మెంట్ :** వీర్యకణాలలో లోపాలు మరీ ఎక్కువగా లేనట్లయితే ఐయుఐ విధానం ద్వారా సంతానప్రాప్తికి ప్రయత్నించొచ్చు.

**ఐవిఎఫ్ ట్రీట్మెంట్ :** వీర్యకణాల సంఖ్య 10 నుంచి 20 మిలియన్ల మధ్యలో ఉన్నట్లయితే ఐయుఐ విధానం అయిదారు సార్లు ప్రయత్నించినప్పటికీ ప్రయోజనం లేనప్పుడు ఐవిఎఫ్ విధానం ప్రయత్నించవచ్చు.

**ఐసిఎస్ఐ ట్రీట్మెంట్ :** వీర్యకణాల సంఖ్య 5 మిలియన్ల కన్నా తక్కువగా ఉన్నప్పుడు, వీర్యకణాల కదలికలు బాగా నెమ్మదిగా ఉన్నప్పుడు, వీర్యకణాల సారూప్యతలో తేడాలు ఉన్నప్పుడు, యాంటీ స్పెర్మ్ యాంటీబాడీస్ ఉన్నప్పుడు నేరుగా ఐసిఎస్ఐ ట్రీట్మెంట్ పొందాలి.

**టిఇఎస్ఎ ట్రీట్మెంట్ :** వీర్యకణాల ఉత్పత్తి తక్కువగా జరుగుతున్నప్పుడు లేదా పూర్తిస్థాయిలో (హైపో స్పెర్మటోజెనిసిస్) ఉత్పత్తి జరగనప్పుడు కూడా భర్త వీర్యకణాల ద్వారానే సంతానం పొందే అవకాశాన్ని అత్యాధునిక చికిత్సా విధానమైన టిఇఎస్ ఎ -ఐసిఎస్ఐ ద్వారా పొందొచ్చు.

**ట్రయోటీసీ :** ఈ విధానంలో వృషణాల నుంచి తీసిన టెస్టిక్యులార్ బయాప్సీని లేదా దాని నుంచి సేకరించిన స్పెర్మటోజోవాను గానీ క్రయోప్రిజర్వేషన్ చేసి భద్రపరుస్తారు. దానిని చికిత్స సమయంలో అవసరానికి అనుగుణంగా ఉపయోగిస్తారు.

**డోనార్ ఇన్సెమినేషన్ :**

వీర్యకణాలు అస్సలు లేనప్పుడు, దాత వీర్యకణాలతో సంతానసాఫల్యత పొందవచ్చు. చాలా సందర్భాల్లో సంతానలేమికి స్త్రీ ఒక్కతే కారణం అని భావించకుండా భార్యాభర్తలిద్దరూ పరీక్షలు చేయించుకోవడం మంచిది.

# సకాలంలో స్పందిస్తే గుండె సమస్యలను కాపాడుకోవచ్చు..!

ప్రజాశక్తి-హిందూపురం

## డాక్టర్ నరసింహారెడ్డి

డాక్టర్ నరసింహా రెడ్డి

గుండె జబ్బుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి సకాలంలో స్పందిస్తే గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నారాయణ హృదయాలయ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నరసింహ రెడ్డి అన్నారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం... గుండెపోటు వస్తే క్షణాల్లో ప్రాణాలు పోతాయి. అందు వల్ల గుండె ఆరోగ్యాన్ని ముందు నుండి కాపాడుకోవాలి. ప్రస్తుత కాలంలో గుండె సమస్యలు పెరిగిపోతున్నాయి. గుండె జబ్బులు పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. గుండె జబ్బులు వయసు 30 - 35 దాటిన వారికి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది.

**గుండె జబ్బులు రావటానికి కారణాలు:** ఎక్కువ ఒత్తిడి ఉండటం, డిప్రెషన్, సెల్ఫోన్లు బాగా చూడటం, (శారీరక శ్రమ లేకపోవడం), వ్యాయామం లేకపోవడం, వంశపారంపర్యం, బిపి, షుగర్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో ఇది ఎక్కువగా వస్తుంది. జంక్ ఫుడ్స్, కూల్ డ్రింక్స్ ఎక్కువ తీసుకోవటం వల్ల కూడా రావచ్చు.

**గుండె జబ్బు లక్షణాలు :** గుండె నొప్పి, గుండె దడ ఎడమవైపు రావడం, చెమటలు ఎక్కువగా పోయటం, గొంతు నొప్పి లేదా దవడ నొప్పి రావడం. కరోనా వచ్చినవారు, కరోనా టీకా (వ్యాక్సిన్) వేయించుకున్న వారు, ధూమపానం, ఆల్కహాల్ తీసుకునేవారు. మద్యం, గంజాయి వంటివి తీసుకునేవారిలో ఎక్కువగా వస్తుంది.

**గుండె పరీక్షలు:** ఎవరికైనా గుండెపోటు వస్తే ఈసీజీ, యాంజియోగ్రాఫీ, యాంజియో ప్లాస్టి, టూడీకో, టిఎంపి వంటి పరీక్షలు చేయించుకోవాలి.

**చికిత్స :** సాధ్యమైనంత ఎక్కువగా విశ్రాంతి తీసుకోవడం, డాక్టర్ సలహా మేరకు ఎస్ప్రిన్ 300 ఎంజీ, క్లోపివస్ 75 ఎంజీ టాబ్లెట్లు ఒకేసారి 4 తీసుకోవాలి, నాలుక కింద పెట్టే టాబ్లెట్ (సార్బిట్రేట్ ) ఇది బీపీ సక్రమంగా ఉంటేనే వాడాలి. పాన్ ఇంజక్షన్, ఆయాసం ఉంటే ఆయాసం ఇంజక్షన్, కొలెస్ట్రాల్ అటర్వ 80 ఎంజీ, ఆయాసం లేకపోతే మెట్రోపోల్ 25 ఎంజీ వంటివి. ఇంజక్షన్ ఎల్ఎండబ్ల్యూహెచ్ రక్తం పలుచబడేందుకు అవసరమైనవి. గుండెకు సంబంధించిన పరీక్షలు చేయటం తదనంతరం మందులు వాడటం, ఇంకా గుండె హార్ట్స్ అన్ని బ్లాక్ అయితే బైపాస్ సర్జరీ చేయడం, గుండె హార్ట్స్ కొన్ని బ్లాక్ అయితే స్టెంట్ వేయడం వంటివి ఉంటాయి. గుండెకు స్టంట్ వేసుకున్న తర్వాత జీవితాంతం మందులు వాడాల్సి ఉంటుంది. బిపి, షుగర్, కొలెస్ట్రాల్ వంటివి కంట్రోల్ చేసుకొని జీవన విధానం మార్చుకోవాలిజావాలు, స్కిన్లెస్ చికెన్ వంటివి అప్పుడప్పుడు తీసుకోవడం, పండ్లు, తాజా కూరగాయలు, ఆకుకూరలు వంటివి ఎక్కువగా తీసుకుంటే గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

# రేణుక మల్టీస్పెషాలిటీ హాస్పిటల్

రైల్వేస్టేషన్ రోడ్, కదిరి శ్రీసత్యసాయి జిల్లా. ఫోన్ : 7330979079

కదిరి పట్టణంలోని రేణుక మల్టీస్పెషాలిటీ ఆధ్వర్యంలో అందించు వైద్య సేవలు

జనరల్ ఫిజిషియన్, జనరల్ సర్జరీలు గైనకాలజీ, అనస్థీషియా, పెడియాట్రిక్ మొదలగు వైద్యసేవలు 24 గంటలు అందించబడును.

వెంటిలేటర్ మరియు ఐసియూతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు 24/7 అందించబడును

అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు చేత డెలివరీలు, గర్భసంచి, కడుపులో గడ్డలు, అపెండిక్స్ వంటి శస్త్ర చికిత్సలు అత్యాధునిక పరిజ్ఞానం ద్వారా ఆపరేషన్ చేయబడును.

డా॥ రేణుకరెడ్డి

జనరల్ ఫిజిషియన్ మరియు షుగర్ వ్యాధి నిపుణులు



డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

# జతిన్ క్లినిక్

శ్రీనివాస టాకీస్ ప్రక్కన, ఆర్.పి.జి.టి. రోడ్డు హిందూపురం.

మా ప్రత్యేకతలు: హైబీపీ, షుగర్, విషజ్వరాలు, ఊపిరితిత్తులు, గుండె జబ్బులు, థైరాయిడ్, ఫిట్స్ పాముకాటు, పాయిజన్ కేసులకు ప్రత్యేక చికిత్స కలదు.

ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి తమ కోరికలను సంతోషాలను పణంగా పెట్టి డాక్టర్ కావడమే ధ్యేయంగా పెట్టుకొని చదివి డాక్టర్ వృత్తి పూలబాట కాదని తెలుసుకొని విమర్శలను ఎదుర్కొంటూ అనునిత్యం రోగి సేవలో వుండే నా తోటి వైద్యులకు ప్రతి ఒక్కరికి పేరు పేరున డాక్టర్స్‌డే శుభాకాంక్షలు..

డా॥ ఎం.వెంకటరమణ నాయక్

ఎంబిబిఎస్, ఎండి, జనరల్ ఫిజిషియన్

హిందూపురం. ఫోన్ - 08556-223309

సెల్: 7396274705



# భారతి డయాగ్నస్టిక్ స్కానింగ్ సెంటర్

ఆర్.ఎస్. రోడ్డు, కదిరి

- Ultra Sound Scan
- Colour Dopler Scanning
- Digital X Ray

అన్నిరకాల రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు ECG సౌకర్యం కలదు

ఎం.భారతి

M.B.B.S, D.M.R.D., D.N.B, F.R.C.R

రేడియాలజిస్టు, కదిరి,

సెల్: 08494-220999

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో..

# శ్రీ జ్ఞానేశ్వర స్కిన్ క్లినిక్

శ్రీ రంగనాథ మందిరం ప్రక్కన, పాత నవతా ట్రాన్స్‌పోర్ట్ ఎదురుగా,

ఎం.ఎఫ్. రోడ్, హిందూపురం, ఫోన్:08856-229966, సెల్:9440304747.

డా॥ కె.కాశీ విశ్వనాథ్, MBBS, MD (DVL)

చర్మవ్యాధి నిపుణులు

మా ప్రత్యేకతలు: 1.అన్ని రకముల చర్మవ్యాధులకు చికిత. 2.ఎలక్ట్రోకాటరి, రేడియోకాటరి 3.కెమికల్ పీలింగ్ 4. PRP (Platelet Rich Plasma) ద్వారా రాలే వెంట్రుకలకు చికిత్స 5. Subcision 6.Iontophoresis అధిక చెమటలకు (చేతులు/పాదాలు) చికిత్స 7.Patch testing స్కిన్ అలర్జీలకు 8.సోరియాసిస్ మరియు బొల్లికి ప్రత్యేక చికిత్స.

శ్రీ హనుమాన్ నరసింహా మెడికల్ & జనరల్ స్టోర్స్



SIMS HOSPITAL

Rayachoty Road, Kadiri.

# SIMS హాస్పిటల్

ఆర్.ఎస్. రోడ్, కృష్ణా కాంప్లెక్స్, కదిరి.

కదిరి పట్టణం నందు గల సిమ్స్ హాస్పిటల్ నందు ప్రజలకు ప్రముఖ వైద్యులచే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు మరియు గర్భవతులు, బాలింతలకు మెరుగైన వైద్యంతో పాటు సాధారణ డెలివరీలు అతి తక్కువ ఫీజుతో చేయబడును.

SIMS Hospital నందు అత్యవసర సేవలు 24X7 గంటలు అందుబాటులో కలదు.

For Appointment Contact No.9515689868



డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

# శ్రీనివాస స్కిన్ మరియు డెంటల్‌కేర్ హాస్పిటల్

గత 12 సంవత్సరాలుగా మమ్ములను ఆదరిస్తూ..ఆశీర్వదించిన హిందూపురం పట్టణం మరియు పరిసర ప్రాంత ప్రజలకు కృతజ్ఞతలు, ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన మేడపైన వున్న శ్రీనివాస స్కిన్ మరియు డెంటల్‌కేర్ ఇప్పుడు ఆర్.పి.జి.టి రోడ్డులోని మా స్వంత భవనానికి మార్పుచేసినది అని తెలియచేయుటకు సంతోషిస్తున్నాము.

డా॥ఆర్.శ్రీనివాసనాయక్, M.D., (D.V.L.), Regd.No. 47298 Skin Specialist

డా॥కె.భారతి, B.D.S., F.A.G.E., Cosmetic & Implantologist



BALAJI EYE CARE

# బాలాజి కంటి ఆసుపత్రి

(సూపర్ స్పెషాలిటీ మైక్రోసర్జరీ & ఫాకో సెంటర్)

డోర్ నెం. 18/1009/బి, కొత్త బస్టాండ్ వెనుక, సాయికృష్ణ ఆసుపత్రి ప్రక్కన, గుంతకల్లు - 515 801, ఫోన్: 08552-223689

మా హాస్పిటల్ నందు లభించు వైద్య చికిత్సలు

- కంప్యూటర్‌లతో కంటి పరీక్ష
- మడచి పెట్టగల లెన్స్‌తో అత్యాధునికమైన కుట్లులేని లేజర్ ఫాకో ఆపరేషన్
- 5 స్టెప్ స్లిట్ ల్యాంప్‌తో డిజిటల్ కంప్యూటర్ ఇమేజింగ్ సిస్టం.
- గ్లకోమా (నీటి శుక్లం) పరీక్ష మరియు చికిత్స
- కంటాక్టట్ లెన్స్ క్లినిక్
- లామినార్ ఆపరేషన్ థియేటర్
- ఫండస్ కెమెరా
- యాగ్ లేజర్
- లిఫ్ట్



డా॥ కె.వి.వి. సాయిప్రసాద్

M.B.B.S, D.O. F.A.G.E.



# నవీన్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్

-:సేవలు:-

- Advanced level 3 NICU
- Specialized new born pediatric and trauma centre
- Advanced Pediatric intensive care unit
- 24/7 emergency
- Trauma / accident care
- Prp therapy / Knee replacement surgery

Dr.J.Naveen Kumar M.B.B.S., D.Ortho, Dip, Diabetology.

Dr.S.Keerthi M.B.B.S., D.N.B., Pediatrics

Behind TVS Show Room, Near Guru Scan Center, Balagi Nagar, Penukonda Road, Hindupur-515201, Sri Satyasai Dist.A.P., Ph:9966000802, Email:drnaveen659@gmail.com



# శ్రీ శ్రీనివాస సర్జికల్ ఆసుపత్రి

SREE SREENIVASA SURGICAL HOSPITAL WE CARE

FULL HD LAPROSCOPIC EQUIPPED HOSPITAL

డా॥ఆర్.ఎన్. నరసింహారెడ్డి క్లీనిక్, ఎస్.బి.ఐ. వెనుక, ఎన్.టి.ఆర్ సర్కిల్, హిందూపురం -505201, సెల్: 9440045360

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

ఆగిపోయే ఊపిరిని నిలిపే దైవం మీరు ప్రాణం పోసి చిరునవ్వుతో ధైర్యం నింపే డాక్టర్లు మీరు మీ అందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు.

డా॥ చంద్రకిరణ్‌రెడ్డి

M.B.B.S., M.S.,FMAS (LAP)

జనరల్ ల్యాప్రోస్కోపిక్ సర్జన్ మాజీ సీనియర్ కన్సల్టెంట్ ఆర్.డి.టి. హాస్పిటల్ బత్తలపల్లి.

మా ఆసుపత్రి నందు అందించు వైద్య సేవలు :

- అపెండిక్స్
- పిత్తాశయంలో రాళ్లు
- వెరికోసీల్
- గర్భసంచి సంబంధిత వ్యాధులు
- అండాశయ సంబంధిత వ్యాధులు
- ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీకు కూడా ల్యాప్రోస్కోపిక్ ద్వారా శస్త్ర చికిత్సలు చేయబడును
- హెర్నియా
- హైడ్రోసీల్
- థైరాయిడ్
- మొలలు
- కాళ్ళ నరాల వాపులు (వెరికోస్ వెయిన్స్)
- రొమ్ముకు సంబంధించిన వ్యాధులకు
- కడుపు పుండుకు ఎండోస్కోపీ ద్వారా చికిత్స మరియు ఇతర వ్యాధులకు ఆపరేషన్ చేయబడును.

## జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలకు

# శ్రీ రాఘవేంద్ర మల్టీస్పెషాలిటి హాస్పిటల్‌లో అత్యుత్తమ చికిత్స

హిందూపురం పట్టణంలో ఉన్న శ్రీ రాఘవేంద్ర మల్టీస్పెషాల్టీ హాస్పిటల్

## ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మనోజ్‌కుమార్

డాక్టర్ మనోజ్‌కుమార్

**ప్రజాశక్తి-హిందూపురం**

ఆర్థరైటిస్ రెండు రకాలుగా ఉంటుంది. ఆస్టియో ఆర్థరైటిసు, రుమటాయిడు ఆర్థరైటిస్. ఆస్టియో ఆరైటిసు యాంత్రిక జీవన విధానం, విటమిన్లు, క్యాల్షియంలోపం వయసు, ఇతర ఆరోగ్య కారణాల వల్ల వస్తుంది. రుమటాయిడు ఆర్థరైటిసు కేవలం జన్యుపరమైన కారణా వల్ల వచ్చే అవకాశమే ఎక్కువగా ఉంటుంది. ఇది వంశపారంపర్యంగా కూడా రావచ్చు. ప్రాథమిక దశలో గుర్తించి ఇందుకు చికిత్సలు చేసుకుంటే వ్యాధిని నియంత్రించవచ్చు. ఇలాంటి వాటికి శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర మల్టీస్పెషాల్టీ హాస్పిటల్‌లో అన్ని రకాల వసతులతో సర్జరీలను చేస్తున్నారు. ఈ సందర్భంగా అర్థోపెడిక్ సర్జక్ డాక్టర్ మనోజ్‌కుమార్ ఇందుకు సంబంధించిన పలు విషయాలను తెలియజేశారు. పట్టణంలో దీనికి సంబంధించి చికిత్స అందిస్తున్న తొలి ఆస్పత్రి తమదన్నారు. కీళ్ల అరుగుదల, కీళ్ల నొప్పులు, కీళ్ల వాపులు, కీలు వంకరపోవడం అనేవి ఈ ఆర్థరైటిసు వ్యాధి ముఖ్య అక్షణాలు, కీళ్లవ్యాధులను గుర్తించేందుకు చాల రకాల లక్షణాలు ఎక్సరే, రక్త పరీక్షల ద్వారా గుర్తించవచ్చు. ప్రస్తుత ఆధునిక యుగంలో కీళ్ల అరుగుదలకు కారణాలను ఆధ్యయనం చేశారు. జన్యుపరమైన కారణంగా కీళ్ల వాతాన్ని గుర్తించారు. మిగిలిన వారిలో ఎక్కువ శాతం మధుమేహం కారణమని అధ్యయనాలు వెల్లడించాయి. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్న వారిలో ఇతర హార్మోను సమస్యలు సైతం తలెత్తే అవకాశం ఉన్నట్లు గుర్తించారు. డయాబెటిస్ అనేక ఆరోగ్య సమస్యలకు మూలం. గుండె, మెదడు, నరాలు, కీళ్లు, కిడ్నీలు, లివర్, కళ్లు కూడా దెబ్బతినే అవకాశం ఉంది. డయాబెటిస్, స్థూలకాయం ఉన్నవారిలో అధికంగా దెబ్బతినేవి, జీవన ప్రమాణ స్థాయిని సైతం శాసించేవిగా ఉంటాయి. తీవ్రమైన కీళ్ల నొప్పుల వల్ల వాకింగ్ చేయలేక మందుల ద్వారా నియంత్రణ సాధ్యపడక ఇతర రుగ్మతలకు గురవుతారు. డయాబెటిస్‌తో పాటు కీళ్ల నొప్పులు నియంత్రణకు వాడే మందులు దీర్ఘకాలిక దుష్పరిణామాలకు దారి తీసి ఇతర వ్యాధులను కలుగజేస్తాయి. కీళ్లవ్యాధిగ్రస్తులకు సరైన పద్ధతిలో చికిత్స అందించడం ద్వారా వారిలో మధుమేహ వ్యాధి తాలుకా దుష్పరిణామాలు సైతం తగ్గించవచ్చు. సహజంగా మధ్య వయసు దాటిన తరువాత మొదలయ్యే కీళ్ల నొప్పులు 55 నుంచి 60 సంవత్సరాల వయసులో విపరీతమైన బాధను కలిగిస్తాయి. మోకాలు కీలు అరిగిపోయడమే ఇందుకు కారణం. నడవాలన్నా లేచి నిలబడాలన్నా, కూర్చోవాలన్నా మోకాళ్లలో భరించలేనంత నొప్పి కలుగుతుంది. ఇదే కాకుండా భారీకాయులలో థైరాయిడ్ వంటి హార్మోను సమస్యలు ఉన్నవారిలోనూ కీలు ఈ సర్వసాధారణం. వయసుతో నిమిత్తం లేకుండా వచ్చే కీళ్ల ఆరుగుదలకు అత్యుత్తమ వైద్యం కీలు మార్పిడి ఆపరేషన్.

**ఇది ఖచ్చితంగా అత్యుత్తమే.**

అరిగిన కీళ్లకు మెరుగైన వైద్యం కేవలం జాయింట్ రీప్లేసుమెంట్ సర్జరీ మాత్రమే. జాయింటు రీ ప్లేసుమెంట్ సర్జరీ నిర్వహించే ముందు రోగి శారీరక స్థితిని, ఆరోగ్య పరిస్థితిని, ఇతర ఆరోగ్య అంశాలను పరిగణలోకి తీసుకుంటాం. అందులో మొదటిగా షుగరు పరిస్థితిని పరిశీలిస్తాం. షుగరు వ్యాధి ఉన్నవారిలో వ్యాధి నిరోధక శక్తి కొద్ది శాతం తక్కువగా ఉంటుంది. ఈ ఆపరేషన్లో ఇన్‌ఫెక్షన్ శాతం ఎక్కువగా ఉన్నా ఆధునాతన మాడ్యులర్ ఆపరేషన్ థియేటరు, స్పేసు సూటు సిస్టం, ల్యామినారు ఎయిరు ఫ్లో ఆపరేషన్ థియేటరు కలిగి ఉన్నపుడు డయబెటిస్ రోగులకు సైతం ఆపరేషన్ చేయవచ్చు. డయాబెటిస్ రోగుల్లో కీళ్ల మార్పిడి ఆపరేషన్ సరైన ఫలితాలు ఇవ్వదు. తద్వారా ఇక మిగిలిన జీవితం మంచపైనే అనేది కేవలం ఒక ఆపోహామాత్రమే. పెరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వైద్యుని నైపుణ్యత, ప్రామాణికాలు, ఆపరేషన్ అనంతరం తీసుకునే జాగ్రతల వల్ల ఇన్‌ఫెక్షన్లు రాకపోవడమే కాకుండా మెరుగైన జీవన శైలిని అలవర్చుకోగలుగుతారు. బరువును నియంత్రించడం ద్వారా, వ్యాయామం ద్వారా పౌష్టికాహారం ద్వారా, ఒత్తిని తగ్గించడం ద్వారానూ డయాబెటిస్‌ను, తద్వారా వచ్చే సమస్యలను కట్టడి చేయవచ్చు.

---

# శిశువు ఆహారం.. సంరక్షణ

## ప్రముఖ చిన్న పిల్లలు..పురిటి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఆఫ్తాబ్

డాక్టర్ ఆఫ్తాబ్

**ప్రజాశక్తి-హిందూపురం**

బిడ్డ పుట్టినప్పుడు తల్లిదండ్రుల ఆనందానికి అవధులు ఉండవు. శిశువు ఎదుగుదల వారికి ఇంకా ఆనందాన్నిస్తుంది. అయితే శిశువుకు ఎలాంటి ఆహారం పెట్టాలో తెలియక అయోమయంలో పడే సందర్భాలు కూడా ఉంటాయి. ఏ ఆహారం పెట్టాలో, ఎలా పెట్టాలో తెలియక సతమతమవు తుంటారు. అనారోగ్యం నుంచి కోలుకున్న తరువాత కూడా ఏమి పెట్టాలో అర్థం కాదు. ఈ పరిస్థితుల్లో బిడ్డకు ఏ ఆహారమిచ్చి సంరక్షించుకోవచ్చో ప్రముఖ చిన్న పిల్లలు..పురిటి పిల్లల.. వైద్య నిపుణులు డాక్టర్ ఆఫ్తాబ్ కొన్ని సూచనలు చేశారు. డాక్టర్సడే సందర్భంగా పట్టణంలోని ఆర్‌పిజిటి రోడ్డులో ఫారియా మెటర్నటీ, చైల్డ్ కేర్ అసుపత్రి నిర్వహకులు ఆఫ్తాబ్ ప్రజాశక్తితో మాట్లాడారు.

**నవజాత శిశువు ఆహారం:** నార్మల్ డెలివరీ అయిన బిడ్డకు మొదటి అరగంట లోపు తల్లిపాలు అందించాలి. అదే సాధారణ కాన్పు కాని బిడ్డ అయితే 4 గంటలలోపు తల్లిపాలు తాగించాలి. మొదటి రెండు రోజుల్లో వచ్చిన పాలను కొలస్ట్రమ్ (ప్రారంభస్తన్యము) అంటారు. అవి తల్లికి 10 నుంచి 40 మిల్లీలీటర్లు మాత్రమే వస్తాయి. మొదటి రెండు రోజులు ఆ కొద్దిపాటి పాలు బిడ్డకు సరిపోతాయి.

**ఆరు నెలలు నిండాక:** శిశువు ఆరోగ్యంగా, దృఢంగా ఎదగడానికి రోజూ తగినంత పోషకాహారం అవసరం. 6 నెలల వయసులో పెరుగుదల వేగంగా ఉంటుంది. ఈ సమయంలో ఎక్కువ పోషకాలు అవసరం అవుతాయి. ఇప్పటికే తల్లిపాలు తాగుతున్న బిడ్డకు 6 నెలల వయసు వచ్చాక ఘనాహారం కూడా అవసరం. ఆరు నెలలు వచ్చాక తల్లి పాలతో పాటు ఘన పదార్థాలు కూడా ఇవ్వడం మొదలు పెట్టాలి. ఈ వయసులో తల్లిపాలతో పాటు ధాన్యాలు (రైస్), పండ్లు, పప్పుధాన్యాలు, దుంపలు అవసరమవుతాయి. మెల్లగా అలవాటు చేస్తూ ఒక సంవత్సరం వచ్చేసరికి గుడ్లు, చేపలు, మాంసం, చికెన్ అన్ని తినిపించవచ్చు. మొదటిసారి ఘనాహారం ఎప్పుడు ఇవ్వాలంటే తల్లిపాలు ఇచ్చి మరోసారి తల్లిపాలు ఇవ్వడానికి మధ్య సమయంలో నెమ్మదిగా అలవాటు చేయాలి. సాధారణంగా నాలుగు నెలలు నిండిన తరువాత కూడా ఘన పదార్థాలు ఇవ్వడం ప్రారంభించవచ్చు. ఎందుకంటే పేగు అరుగుదల శక్తి పెరుగుతుంది. పిల్లల చిగుళ్ల కూడా గట్టిపడతాయి. ఘనాహారాన్ని తినడానికి కూడా ఇష్టపడతారు. వివిధ రకాల పప్పులను కలిపి పొడిచేసి ఉడకబెట్టి గంజిలా తాగించాలి. కూరగాయలను ఉడికించి గుజ్జులా చేసి కూడా పెట్టవచ్చు. మొదట్లో రోజుకు రెండుసార్లు మాత్రమే పెట్టాలిజ 1,2 చెంచాలు సరిపోతుంది. కొత్త ఆహారం రుచికి అలవాటు పడడానికి సమయం పడుతుంది.

**6 నుంచి 8 నెలలప్పుడు ఇవ్వాల్సిన ఆహారం :**

ఈ వయసులో పెట్టే ఆహారం మృదువుగా గుజ్జుగా లేదా గంజిలా ఉండాలి. మొదట ఒక టేబుల స్పూన్, తరువాత రెండు మూడు టేబుల్ స్పూన్ల వరకు రెండు మూడు సార్లు ఆహారం ఇవ్వొచ్చు. ఆహారంలో బెల్లం, నెయ్యి కలుపుకోవచ్చు.

**9 నుంచి 11 నెలలప్పుడు ఇవ్వాల్సిన ఆహారం :**

ఈ వయసులో బిడ్డకు 3 నుంచి 4 సార్లు ఆహారం అందించవచ్చు. ఈ ఆహారంలో మసాలాలు వాడరాదు. ఒకటి రెండు స్నాక్స్ కూడా ఇవ్వవచ్చు. స్నాక్స్లో ఇంట్లో చేసిన సూప్స్, ఉడకబెట్టిన దుంపలు, పండ్లు ఇచ్చేలా చూసుకోవాలి. జంక్ ఫుడ్ ఇవ్వకూడదు. బలవంతంగా తినిపించకూడదు. 9 నెలల నుంచి ఉడకబెట్టిన గుడ్డులోని పచ్చ సొనను తినిపించవచ్చు.

**తల్లిపాలు అందని బిడ్డలకు ఆహారం :**

కొన్నిసార్లు పాలుపడని తల్లులు తమ పిల్లలకు ఆహారం ఎలా ఇవ్వాలా అని సతమతమవుతుంటారు. బిడ్డ శరీరానికి అవసరమయిన అన్ని పోషకాలను పొందడానికి పాల ఉత్పత్తులతో సహా ఇతర ఆహారాలపై ఆధారపడాల్సి ఉంటుంది. తల్లి పాలు తాగే వారికంటే వీరికి అధిక పౌష్టికాహారం అవసరం కాబట్టి ఆరు నెలల వయసులో బిడ్డకు ఘనమైన ఆహారాన్ని ఇవ్వడం ప్రారంభించాలి. రోజుకు నాలుగుసార్లు రెండు మూడు టీ స్పూన్ల మెత్తటి ఆహారం ఇవ్వాలి. 6–8 నెలల వయసులో బిడ్డకు ఘనమైన ఆహారాన్ని ఇవ్వడం ప్రారంభించాలి. రోజుకు నాలుగుసార్లు అరకప్పు తేలికపాటి ఆహారం ఇవ్వాలి. 6–11 నెలల వయసులో రోజుకు నాలుగైదు సార్లు అరకప్పు ఆహారం, రెండు ఆరోగ్యకరమైన స్నాక్స్ అవసరం.

**ఆహారం ఏమి తినిపించాలి...? ఎలా మొదలు పెట్టాలి...?**

శిశువుకు ఆహారం బియ్యంతో మొదలుపెట్టి మెల్లగా పప్పు ధాన్యాలను కలుపుకోవచ్చు. సీజనల్ పండ్లు, ఉడకబెట్టిన యాపిల్ పండు తినిపించవచ్చు. అరటి పండు పెట్టవచ్చు.

**12 నెలల వయసప్పుడు:** ఇంట్లో వండిన ఆహారం తినగలగాలి. రోజూ 3,4 సార్లు తినవచ్చు. తల్లిపాలు కొనసాగించవచ్చు. ముప్పాతిక కప్పు నుంచి ఒక కప్పు వరకు అన్నం తినగలరు. రాగులు నానబెట్టి కొద్దిగా మొలకెత్తిన తరువాత వేయించి పౌడర్ చేసి పెట్టుకొని తినిపించవచ్చు. ఈ ఆహారానికి అరిగే గుణం ఎక్కువగా ఉంటుంది. పెరుగు వలన విటమిన్ సి లభిస్తుంది. పిల్లలకు ఒకే రకమైన ఆహారాన్ని అందించవద్దు. చాలామంది తల్లులు అన్ని పదార్థాలను మిక్సీలో వేసి మెత్తగా చేసి పెడుతుంటారు. ఇలా చేయడం వలన పిల్లలు కొత్త ఆహార పదార్థాలను తీసుకోరు. కాబట్టి ఆహారాన్ని ఒకసారి బరకగా, మరోసారి మృదువుగా పలు రీతుల్లో చేసిపెట్టవచ్చు. వాళు తినగలిగినంత మాత్రమే పెట్టాలి. బలవంతంగా తినిపించకూడదు. ఇలా రకరకాల ఆకృతులలో పెట్టడం వలన పిల్లలు కొత్త ఆహార పదార్థాలు తినడానికి ఇష్టపడతారు.

**1-3 సంవత్సరాలు:** సాధారణంగా ఆడుకోవడానికి ఇష్టపడతారు. ఆకలి కూడా తగ్గిపోతుంది. బలవంతంగా పెట్టకూడదు. ఆడుకునేటప్పుడు, ఫ్యామిలీ అంతా కలిసి ఉన్నప్పుడు ఆహారం పెట్టడం అలవాటు చేయాలి. పిల్లలకు వెన్నతీసిన పాలు, తక్కువ కొవ్వు ఉన్న పాలను ఇవ్వకూడదు.

**అనారోగ్యం నుంచి కోలుకున్నాక ఇవ్వాల్సిన ఆహారం :** తల్లిపాలతో పాటుగా త్వరగా అరిగే ఆహారాన్ని పెట్టాలి. పస్తు ఉంచరాదు. కొద్దికొద్దిగా ఆహారాన్ని ఇస్తూ ఉండాలి.

**పిల్లలకు తేలికగా ఇవ్వగలిగే ఇండియన్ ఆహారం**

**1. కిచిడి**: బియ్యం లేదా గోధుమలు 50 గ్రాములు, పప్పు 25 గ్రాములు (ముందే నానబెట్టుకోవాలి), పాలకూర 25 గ్రాములు, ఆయిల్ లేదా నెయ్యి 2 టీ స్పూన్లు కలిపి వండి పెట్టుకోవచ్చు.

**2. రైస్ మిల్క్ గంజి:** బియ్యం 25 గ్రాములు, బెల్లం 20 గ్రాములు, నీళ్లు, లేదా పాలు కలిపి ఉడకబెట్టుకొని పెట్టాలి.

**3. అరటి, వేరుశనగ మిశ్రమం:** పండిన అరటి పండు, వేరుశనగ పప్పు10 గ్రాములు, పాలుకలిపి మిక్స్ చేసిపెట్టుకోవచ్చు.

**4. రాగిమాల్ట్**

**5. పంజిరి:** గోధుమపిండి 50 గ్రాములు, బెల్లం 25 గ్రాములు, నీరు కలిపి గుజ్జుగా చేసుకొని బాగా ఉడికించి జావగా పెట్టుకోవచ్చు.

**6. ఎస్ఎటి మిశ్రమం:** బియ్యం పావు కేజీ, గోధుమ పావు కేజీ, బెల్లం అరకేజీ, మినుములు పావు కేజీ.. వీటిని వేయించి పౌడర్ చేసి ఉడకబెట్టి పెట్టుకోవచ్చు.

# ఆదర్శం.. బిసి రాయ్ జీవితం

## నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

**వైద్య వృత్తికి వన్నె తెచ్చిన మహనీయుడు.. పేదల వైద్యానికి నిలువెత్తు నిదర్శం బిసి.రాయ్. వైద్యుడి పేరు వింటే ఆయనే గుర్తుకు వస్తారు. ఆయన్ను స్మరించుకుంటూ ప్రతి ఏడాది జులై 1వ తేదీన వైద్య దినోత్సవాన్ని నిర్వహిస్తుంటారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన్ను స్మరించుకుంటూ ప్రజాశక్తి అందిస్తున్న ప్రత్యేక కథనం...**

**ప్రజాశక్తి-అనంతపురం**

ప్రతి ఏటా జులై ఒకటో తేదీన డాక్టర్స్ డే నిర్వహించుకుంటున్నాం. రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేసే నిరంతర సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది. అనుక్షణం ఆరోగ్యాన్ని. శారీరక, మానసిక స్థైర్యాన్ని అందించే డాక్టర్‌కు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం. ఆ ప్రాణదాతలు పోసే ఊపిరితో గుండెల నిండుగా కృతజ్ఞతలు నింపుకుని పదేపదే గుర్తు చేస్తూ ఉండేందుకు వారి కోసం ప్రపంచమంతా ఒక రోజు కేటాయించింది. అదే ప్రపంచ డాక్టర్స్‌డే.

### డాక్టర్స్‌డే చరిత్ర

జార్జియాలోని విండార్లో డాక్టర్ చార్లెస్ బి.తల్మండ్ గొప్ప వైద్యుడు. ఆయన రోగుల కోసం చేస్తున్న సేవను చూసి ఆయన భార్య బ్రౌన్‌తల్మండ్ ఆశ్చర్య పోయింది. డాక్టర్లు రోగుల కోసం తమ వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి నిరంతరం వారు పడుతున్న తపన, చేస్తున్న సేవలకు గుర్తుగా వారి గౌరవార్ధం సంవత్సరంలో ఒక రోజును కేటాయించింది. వారి సేవలను మననం చేసుకుంటూ కృతజ్ఞతగా శుభాకాంక్షలు చెప్పాలని భావించింది. విండార్లో 1933 మార్చి 30న తొలి డాక్టర్స్ డేను పాటించారు. ఆరోజున గ్రీటింగ్ కార్డులు పంపడం, అసువులు బాసిన డాక్టర్లకు పూలతో నివాళులర్పించటం ద్వారా తొలి డాక్టర్స్ డే నిర్వహించారు. యుఎస్‌లో 1958 మార్చి 30న డాక్టర్స్‌డే పాటిస్తూ ప్రతినిధుల సభ తీర్మానించింది. మార్చి 30వ తేదీని నేషనల్ డాక్టర్స్‌డేగా పాటించాల్సిందిగా 1990 అక్టోబర్ 30న జార్జిబుష్ చట్టం చేశారు. భారత దేశంలో ప్రతి ఏటా జులై 1న నేషనల్ డాక్టర్స్‌డే పాటిస్తున్నాం.

### 1న జాతీయ వైద్యుల దినోత్సవం

ప్రముఖ డాక్టర్ బిదన్‌చంద్ర రాయ్ గౌరవార్ధం జులై 1వ తేదీని జాతీయ వైద్యుల దినోత్సవంగా భారతదేశంలో నిర్ణయించారు. ఈయన 1882 జులై 1న బీహార్‌లోని పాట్నా జిల్లాలో ఉన్న బకింపూర్‌లో జన్మించారు. తండ్రి పేరు ప్రకాష్ చంద్ర. బిసి రాయ్ 14వ ఏటే తన తల్లిని కోల్పోయారు. అవివాహితుడైన డాక్టర్ బిసి రాయ్ తన ఆస్తులతో పాట్నాలో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవలకు దానిని అంకితం చేశారు. 1909-11 మధ్య ఇంగ్లాండ్‌లో వైద్యవిద్య పూర్తిచేసుకుని 1911లో భారతదేశానికి వచ్చి కలకత్తాలోని మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. జాదవ్‌పూర్ టిబి హాస్పటల్. ఆర్‌జి. బార్ వెడికల్ కాలేజ్ , కమలా నెహ్రూ హాస్పటల్, విక్టోరియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పటల్ మొదలగు వైద్య, ఆరోగ్య సంబంధిత సంస్థలను నెలకొల్పి వాటిద్వారా అపారమైన సేవలందించారు. 1926లో ప్రత్యేకంగా మహిళలు, పిల్లల కోసం చిత్తరంజన్ సేవాసదన్ పేరుతో వైద్యశాలను ఏర్పాటుచేసి మహిళల కోసం నర్సింగ్ శిక్షణ సంస్థను ఏర్పాటు చేశారు. 1929లో అఖిల భారత వైద్య సదస్సుకు అధ్యక్షులయ్యారు. 1942లో కోల్‌కతా విశ్వవిద్యాలయ ఉప కులపతిగా ఉన్నారు. 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా, 1957లో ఇండియన్ సైన్సు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1961లో భారతరత్న పురస్కారం అందుకున్నారు. 1962 జూలై 1న 80 ఏళ్ల వయస్సులో ఆయన భౌతికంగా మనకు దూరమయ్యారు.

### రాజకీయ రంగంలో డాక్టర్ బిసి రాయ్

బిసి.రాయ్ 1925లో రాజకీయ రంగప్రవేశం చేశారు. బారక్‌పూర్ అసెంబ్లీ నుంచి పోటీచేసి ప్రముఖుడైన "గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ బెంగాల్‌గా" పేరొందిన సురేంద్రనాథ్ బెనర్జీపై గెలుపొందారు. 1922-28 మధ్య కలకత్తా మెడికల్ జర్నల్‌కు సంపాదక బాధ్యతలు నిర్వర్తించారు. 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా, కలకత్తా మేయర్‌గా, 1942లో కోల్‌కత్తా విశ్వవిద్యాలయానికి వైస్‌ఛాన్సలర్‌గానూ 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ప్రెసిడెంట్‌గానూ ఎన్నికయ్యారు. విద్యావైద్య రంగాల్లో ఆయన సేవలకు గౌరవార్ధం 1944లో డాక్టరేట్ పొందారు. 1948 జనవరి13వ తేదీన పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్య మంత్రిగా పదవి చేపట్టారు. 1961 ఫిబ్రవరి 4న ఆయనకు భారతరత్న వరించింది. నేటి వైద్యులకు, వైద్య విద్యార్థులకు డాక్టర్ బిసి.రాయ్ ఆదర్శ ప్రాయులు. ఆ మహానుభావుని ఆదర్శాలను నేటి వైద్యులు ఆచరించాలని కోరుకుందాం.

# గుండెజబ్బులతో 30 శాతం మరణాలు

## ప్రముఖ జనరల్ ఫిజీషియన్, కార్డియాలజిస్ట్ డాక్టర్ నరేంద్ర కుమార్ జక్కా

**ప్రజాశక్తి-హిందూపురం**

నేటి ఆధునిక జీవన శైలి ప్రభావం... మితిమీరిన ఆహారపు అలవాట్లు.. నిద్రలేమి సమస్యలు.. సరైన వ్యాయామం, శారీరక శ్రమ లేవి వంటి కారణాలతో మనిషి గుండె జబ్బుల బారిన పడుతున్నాడు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ ఈ వ్యాధి బారిన పడేవారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుండటం ఆందోళన కల్గించే విషయం. ప్రపంచ వ్యాప్తంగా దేశంలో కూడా మరణాల్లో 30 శాతం గుండె సంబంధిత వ్యాధులతోననే గణాంకాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో గుండెకు ముప్పు ఎప్పుడు వస్తుందో తెలుసుకుంటే దాన్ని అడ్డుకోగల మార్గాలు తెలుస్తాయి. నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఫలితంగా అనేక సమర్థ పరికరాలు, ఆధునిక పద్ధతులు అందుబాటులో ఉన్నాయని ప్రముఖ జనరల్ ఫిజీషియన్, కార్డియాలజిస్ట్ డాక్టర్ నరేంద్ర కుమార్ జక్కా వివరించారు.

డాక్టర్స్‌డే సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ మానవుడి శరీరంలో అతి ముఖ్యమైన అవయవం గుండె. శరీరానికంతటికీ రక్తాన్ని సరఫరా చేయటంతో పాటు అనేక రకాల విధులను హృదయం (గుండె) నిర్వర్తిస్తుంది. అయితే దాని నిర్వహణ తీరుపైన ఒత్తిడి పెంచితే వ్యాధుల బారిన పడతాం. సరైన ఆహారపు అలవాట్లు, మెరుగైన జీవనశైలి, ప్రశాంతమైన వాతావరణంలో ఉండగలిగితే గుండె సంబంధిత వ్యాధులు దరిచేరబోవు. ప్రతి ఒక్కరిలోనూ తమ గుండె బలహీనపడిందని తెలియగానే భయం, బాధ, ఆందోళన వంటివి కలుగుతాయి. పై లక్షణాలు ఉంటే వ్యాధిని మరింత తీవ్రం చేస్తాయి. అలా కాకుండా తమకు వచ్చిన వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి.

### జబ్బు ముదరకుండా చూసుకోవాలి

గుండె జబ్బుల్లో అనేక రకాలున్నాయి. వాటిని సకాలంలో గుర్తించాలి. అప్పటికి జబ్బు స్థాయి ఏంటో తెలుసుకోగలగాలి. అప్పుడే సరైన చికిత్స అందించే అవకాశం ఉంటుంది. జబ్బు ముదిరిన కొద్దీ నిర్ధారణ తేలికైనా చికిత్స కష్టం. ఆ స్థితిలో కొన్ని చికిత్సలకు సరైన చికిత్స అందించటం కష్టమవుతుంది. రోగ నిర్ధారణ చేసి సరైన చికిత్సనిచ్చినా కొన్ని గుండె జబ్బులు తగ్గవు. ఆ జబ్బు ఎందుకు వచ్చిందో తెలుసుకుని కారణానికి చికిత్స చేయనంతకాలం కష్టం. ఏ రోగికైనా మాసివ్ హార్ట్‌ఎటాక్ వచ్చి, గుండె బాగా దెబ్బతిని పెద్దదైందనుకోండి.. అప్పుడు గుండెకు శస్త్ర చికిత్స చేసి కొంత కండరాన్ని తీసేస్తారు. గుండె పరిమాణాన్ని తగ్గిస్తే ఆ రోగికి మళ్లీ బాగా స్వస్థత చేకూరే అవకాశం ఉంది. ఇవేవీ పని చేయలేదనుకుంటే అప్పుడు గుండె మార్పిడి గురించి ఆలోచించాలి. 55 ఏళ్లలోపు వయస్సు వారు మిగతా అవయవాలన్నీ ఆరోగ్యంగా ఉంటే గుండె మార్పిడి శస్త్ర చికిత్సకు అర్హులు.

### 98 శాతం గుండె శస్త్ర చికిత్సలు విజయవంతం

గుండె రంధ్రాలను మూయటం, కవాటాలను (వాల్స్) మార్చడం, బైపాస్ సర్జరీ లాంటి శస్త్ర చికిత్సలు చాలా అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం గుండె శస్త్ర చికిత్సల్లో కొత్త పద్ధతులు రోగులకు ఎంతో మేలు చేకూరుస్తున్నాయి. హార్ట్‌లంగ్ మిషన్‌లో మత్తు ఉంచే పద్ధతులతో పాటుగా శస్త్ర చికిత్స చేసే నైపుణ్యాల్లో కూడా కొత్త యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. పెద్దవాళ్లలో మేజర్ కాంప్లికేషన్స్ ఉన్న వాళ్లలో కూడా 98 శాతం ఆపరేషన్లు విజయవంతం అమవుతున్నాయి. ఇంకా కొంతమంది రోగుల్లో గుండె, మూత్రపిండాలు దెబ్బతిన్న వారిలోనూ, రక్తప్రసరణ లోపాలున్న వాళ్లలో గుండె శస్త్ర చికిత్సల్లో కొంత రిస్క్ ఉంటుంది. గుండె ఆపినప్పుడు ఉపయోగించే ఆర్టిఫిషియల్ సర్క్యూట్‌తో రక్తస్రావం, పక్షవాతం రావొచ్చు. అలాగే బ్రస్ట్‌బోన్ మీద ఇచ్చే కోత మీద ఒక్కోసారి స్కాచ్ (మచ్చ) పెద్దదై (కిలాయిడ్) దురదలు పుట్టడంతో పాటు ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. శస్త్ర చికిత్స జరిగిన తర్వాత రోగి ఒక వారం నుంచి పది రోజుల వరకూ ఆసుపత్రిలో గతంలో ఉండాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ అవసరం లేకుండా పోయింది.

### గుండె ఆపకుండానే బైపాస్ సర్జరీ

గతంలో మాదిరిగా రక్తనాళాలను ఆర్ట్‌ఫిషియల్ హార్ట్‌లంగ్ మిషన్‌తో కలిపి గుండె శస్త్ర చికిత్సలు చేయకుండా గుండె కొట్టుకుంటునప్పుడే బైపాస్ సర్జరీ చేస్తున్నాం. పెద్ద కోతలు లేకుండా చిన్న రంధ్రాల్లో నుంచి పొట్టలో ల్యాప్రోస్కోపిప్ సర్జరీలను ఎలా చేస్తున్నారో, అలాగే కొన్ని గుండె శస్త్ర చికిత్సలను చేసే విధానాలు వచ్చాయి. ఇలా గుండెలో రంధ్రాలకు కొన్నిరకాల కవాటాలను మార్చటానికి మినిమల్లీ ఇన్ వేజ్ సర్జరీలు చేస్తున్నాం. తోరాకో స్కోపిక్ పద్ధతి ద్వారా రోబోట్స్‌ని ఉపయోగించి గుండె చికిత్సలు విజయవంతం చేయొచ్చు. ఇలా చేయటం వల్ల రోగ శస్త్ర చికిత్స అయిన రెండు, మూడు రోజుల్లోనే రోగి ఇంటికి వెళ్లొచ్చు. గుండె రక్తనాళాల్లో బ్లాక్ అయినప్పుడు అక్కడ కాల్షియం పేరుకుపోయి గట్టిగా అవుతుంది. దీన్నే క్రానిక్ టోటల్ ఆక్లూజన్ అంటారు. కాల్షియం పేరుకుపోతే ఎక్స్‌రే ద్వారా తెలుసుకోవచ్చు. ఇలాంటి బ్లాక్స్ దగ్గరకు గ్రైండిగ్ కేథటార్‌వైర్‌ని పంపుతాము. యాంజియో ప్లాస్టీలో టార్పస్ స్క్రూ కదలికలతో కాల్షియం గట్టిపొరను చీల్చుకుంటూ ముందుకు వెళ్లి రక్తనాళాల్లోని అడ్డంకులను తొలగించొచ్చు. గుండె కొట్టుకునే వేగం బాగా తగ్గిపోతున్నా, విఫలమయ్యే పరిస్థితి నెలకొన్నా, స్పృహ తప్పే పరిస్థితి ఎదురవుతున్నా పేస్ మేకర్లు అమర్చటం ద్వారా ఉపయోగం ఉంటుంది.

# ఉమ్మనీరుపై జాగ్రత్త అవసరం

## ప్రముఖ గైనకాలజిస్టు, డాక్టర్ నీరజ

**ప్రజాశక్తి-హిందూపురం**

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 13 మిలియన్ల మంది శిశువులు నెలల నిండక ముందే జన్మిస్తున్నారు. వారిలో 11 మిలియన్ల మంది శిశువులు కేవలం ఆఫ్రికా, ఆసియా ఖండాల్లోనే జన్మిస్తున్నారు. 2005లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం గర్భధారణలో 37 వారాల కంటే ముందుగుగా జన్మిస్తున్న శిశువులు పది శాతం ఉన్నారు. ప్రతి సంవత్సరం సుమారు నాలుగు మిలియన్ల మంది శిశువులు పుట్టగానే వివిధ కారణాలతో చనిపోతున్నారు. వారిలో 28 శాతం శిశువులు గర్భధారణలో 37 వారాల కంటే ముందుగా జన్మిస్తున్నారు. నెలలు నిండక ముందే శిశువులు జన్మించడానికి ప్రధాన కారణం అవుతున్నట్లు కెఎల్ రోడ్డులో శ్రీ వెంకటేశ్వర క్లినిక్ వైద్యులు, మడకశిరా ప్రభుత్వ ఎరియా అసుపత్రి వైద్యురాలు ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ నీరజ సమగ్రంగా వివరించారు.

ఉమ్మనీరు కారటం లేదా లీకవడం గర్భిణుల్లో అతిసాధారణ సమస్య. అయితే వీలైనంత త్వరగా చికిత్స అందించాలి. అందించకపోతే బిడ్డ, తల్లికి తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశముంది. గర్భస్థ మావి లేక పోషణావయవం, బొడ్డు తాడు, ఉమ్మనీరు గర్భంలోని శిశువుకు జీవనాధారం. ఉమ్మనీరు శిశువుని కాపాడుతూ కండరాలు, ఊపిరితిత్తులు, జీర్ణక్రియ తదితర అంగాలు ఏర్పడటానికి సహకరిస్తుంది. గర్భం ధరించిన 12 రోజుల్లో ఉమ్మనీరు సంచి నిర్మాణం జరిగి తద్వారా ఉమ్మనీరు విడుదల అవుతుంది. ఉమ్మనీరు గర్భస్థ శిశువుకు కదలికలకు, శ్వాస తీసుకోవడానికి దోహదపడుతుంది. 32 నుంచి 33 వారాలు వచ్చే సరికి ఉమ్మనీరు క్రమంగా పెరుగుతూ ఉంటుంది. సాధారణ ఉమ్మనీరు పరిమితి 800 మిల్లీలీటర్ల నుంచి 1000 మిల్లీ లీటర్లు. గర్భం దాల్చిన రెండు వారాల్లోపు ఉమ్మనీరు, సంచి క్రమంగా నీటితో నిండి ఉంటుంది. పది వారాల తర్వాత ఈ ద్రావణంలో ప్రోటీన్లు, కార్బొహైడ్రేట్‌లు, లిపిడ్స్, ఫాస్పలిపిడ్స్, యూరియా, ఎలక్ట్రోలైట్లు కలయికతో పిండం వృద్ధి చెందడం మొదలవుతుంది. 8 నుంచి 11 వారాల పిండం ఉమ్మనీరు మింగటం, మూత్ర విసర్జన చేయడం జరుగుతుంది. 34 వారాలు వచ్చేసరికి ఉమ్మనీరు శాతం పెరిగి సుమారు 800 మిల్లీ లీటర్లకు చేరుకుంటుంది. 40 వారాలు వచ్చేసరికి ఇది 600 మిల్లీ లీటర్లకు పడిపోతుంది. సాధారణంగా 40 వారాలు పూర్తి అయిన తర్వాత శిశువు జన్మిస్తుంది.

### గర్భంలో సమస్యలు

ఆరోగ్య సమస్యలు గర్భధారణ సమయంలో కీలకమైనవి. కొందరు స్త్రీలలో గర్భం దాల్చక మునుపే ఆరోగ్య సమస్యలుంటాయి. మరి కొందరిలో గర్భందాల్చిన తర్వాత మొదలవుతాయి. వీటిలో ఉమ్మనీరు కారటం లేదా లీకవడం ఒక ప్రధాన సమస్య. ఉమ్మసంచి అపరాయువు పగిలిపోవడం వల్ల శిశువు తలకి ఎదురుగా నీరు విడుదల అవుతుంది. ఇది నెలలు నిండిన తర్వాత జరిగే దానిని 'స్పాన్‌టేనియస్ రప్చర్ ఆఫ్ మెంబ్రేన్' అంటారు. నెలలు నిండక ముందు అంటే 37 నుంచి 38 నెలల కంటే ముందు జరిగితే 'ప్రీమెచ్యూర్ రప్చర్ ఆఫ్ మెంబ్రేన్' అంటారు.

### కారణాలు ఇవి..

బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ లేక గాయాలు లేదా ఉమ్మనీటి సంచి నిర్మాణంలో లోపాలు ఆమ్నియోసెంటిసిస్ టెస్టు కూడా ఒక కారణం. ఈ టెస్టు వల్ల సాధారణంగా పుట్టుకతో వచ్చే లోపాలు గుర్తించడానికి ఈ టెస్టు చేస్తారు. ఇందులో గర్భసంచిలోకి సూదిని గుచ్చి ఉమ్మనీటిని తీసి ల్యాబ్‌లో పరీక్షిస్తారు. సమస్య తీవ్రతను బట్టి కొన్నిసార్లు ద్రావకాలు అధికంగా విడుదల అవుతాయి. మరి కొన్ని సందర్భాల్లో చుక్కలుగా నీరు ఉబికి వస్తుంది. ఇది ఒక తీవ్రమైన సమస్య. దీన్ని వీలైనంత తర్వగా పరిష్కరించాలి. లేనిపక్షంలో ఉమ్మనీరు తగ్గ నెలలు నిండకు ముందే శిశువు జన్మించడానికి కారణం అవుతుంది. ఉమ్మసంచికి రంధ్ర పండి ఉమ్మనీరు కారటం ప్రారంభించిన 24 గంటల్లోనే పిండం ఇన్‌ఫెక్షన్‌కి గురయ్యే అవకాశముంది. గర్భం దాల్చిన తొలినాళ్లలోనే ఉమ్మసంచికి రంధ్రం పడితే పిండం వృద్ధికి అవరోధం ఏర్పడే అవకాశాలున్నాయి. కొన్నిసార్లు ఉమ్మ సంచికి రంధ్రం పడినప్పుడు దానంతట అదే నయం అవ్వొచ్చు.

### జాగ్రత్తలు ఇలా..

కొన్ని సందర్భాల్లో యూరిన్ లీకేజీని కూడా గర్భిణులు ఉమ్మనీరు లీకేజీగా భావించి ఆపోహపడతారు. దాదాపుగా 60 శాతం ఇలాంటి ఫిర్యాదులే ఉంటాయి. ఉమ్మనీరు లేకేజీని గుర్తించడానికి సరైన పద్ధతి లేని కారణంగా వెంటనే డాక్టర్ సంప్రదించడం ఉత్తమం. మందులు చికిత్స పూర్తిగా కారణాలను బట్టి ఉంటుంది. ఉమ్మనీరు పరీక్ష ఫలితం ఆధారంగా చికిత్స ఉంటుంది. ఈ పరీక్షను వైద్యులు చేస్తారు. సాధారణ స్థాయికంటే ఉమ్మనీరు తక్కువున్నప్పుడు ఎక్కువ నీళ్లు తీసుకోవాలి.

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు

### ANJAN KUAR ORTHO & NEURO CARE REHABILITATION CLINIC

Near Sreenivasa Talkies HINDUPUR
Cell: 9032775259

**Our Services:**
Joint pains, Cervical Spondylities, Lumber Spondylosis, Sciatica pain, joint Sprain, Joint Dislocation, paralysis, Bell's Palsy, Osteopathy Treatments are Available.
ఆర్థోపెడిక్ అండ్ ఫిజియో థెరపి సౌకర్యము కలదు

**Dr.P.Anjan Kumar**
M.P.T (Ortho), P.G.Dip in Emergency Care.
P.G.Dip in Osteopathy (Canada)
Diploma in Orthopedic Medicine (Europe)
Master of chiropractic (sweden)
( Ex Bone and Joint life Hospitals Chennai )

---

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

### విజయ హాస్పిటల్

( ప్రణవి హార్ట్ కేర్ సెంటర్)
టివిఎస్. షోరూమ్ వెనుక, శిల్ప హాస్పిటల్ దగ్గర, శ్రీ బాలాజీ నగర్, హిందూపురం-515 201.

**మా ప్రత్యేకతలు:**
గుండె జబ్బులు, బి.పి., షుగర్, కొలెస్ట్రాల్, స్థూలకాయం, జ్వరం, థైరాయిడ్, ఆస్తమా, జాండీస్, ఫిట్స్, పక్షవాతం తదితర అన్నిరకముల జబ్బులకు చికిత్స అందిచబడును.

**డా॥ నరేంద్రకుమార్ జక్కా**
M.B.B.S., (OSM) MRCP (U.K.)
జనరల్ ఫిజీషియన్ & కార్డియాలజిస్ట్

---

### సన్ చిన్న పిల్లల హాస్పిటల్
### SUN CHILDREN'S HOSPITAL

గురునాథ్ థియేటర్ వెనుక, రిలయన్స్ పెట్రోల్ బంక్ రోడ్, లక్ష్మీవిలాస్ హోటల్ ఎదురుగా
హిందూపురము, సెల్: 9701624365

ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి తమ కోరికలను, సంతోషాలను పణంగా పెట్టి డాక్టరు కావడమే ధ్యేయంగా పెట్టుకొని చదివి డాక్టర్ వృత్తి పూల బాట కాదని తెలుసుకొని విమర్శలను ఎదుర్కొంటూ అనునిత్యం రోగి సేవలో ఉండే నా తోటి వైద్యులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు....

Ex. రెసిడెంట్ లోటస్ హాస్పిటల్ హైదరాబాద్

**Dr. Naresh Samanthula**
M.B.B.S.,M.D.,(Pediatrics)ACPE,CPD,PGPN(Boston),PALS
(Fellowship in neonatology-UK)
Consultant pediatrician and neonatologist

---

### శ్రీ వియాన్ ఫిజియోథెరఫీ క్లీనిక్

గృహ సందర్శన అందుబాటులో ఉంది
సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు
టీవిఎస్ షోరూమ్ పక్కన, నవీన్ ఆర్థో హాస్పిటల్ ఎదురుగా, శిల్పా హాస్పిటల్ రోడ్, గురు స్కాన్ సెంటర్ దగ్గర, బాలాజి నగర్ హిందూపూర్ -515 201. ఎ. ఆర్ సెల్: 8712190141

**బాధ పడకండి**
మీ జీవిత నాణ్యతను ప్రభావితం చేయండి

**మేము చికిత్స చేసే పరిస్తితులు**

- భుజం నొప్పి
- మోచేతి నొప్పి
- మణికట్టు నొప్పి
- తుంటి నొప్పి
- మోకాలి నొప్పి
- చీలమండ నొప్పి
- గర్భాశయ స్పాండిలోసిస్
- గర్భాశయ స్పాండిలైటిస్
- థొరాసిక్ బ్యాక్ పెయిన్
- కటి స్పాండిలోసిస్
- డిస్క్ బల్జ్
- సయాటిక నొప్పి
- వెన్ను నొప్పి
- మెడ నొప్పి
- న్యూరో పరిస్థితులు
- పిడియాట్రిక్ పరిస్థితులు
- క్రీడలు గాయాలు
- వృద్ధాప్య పరిస్తితులు

"డాక్టర్స్ డే శుభాకాంక్షలు"

**డాక్టర్ శ్రీలక్ష్మి**
(కన్సల్టెంట్ ఫిజియోథెరపిస్ట్)

---

### Sri Venkateswara Clinic

K.L. Road, Hindupuram
డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ వైద్య సౌకర్యం ఋతుస్రావ సమస్యలకు వైద్యము, సంతానము లేని దంపతులకు కౌన్సిలింగ్ మరియు వైద్యము, వీర్యకణాల లోపానికి ఐ యు ఐ ద్వారా గర్భధారణ, కుటుంబ నియంత్ర సలహాలు మరియు ఆపరేషన్, బటన్ హోల్ ఆపరేషన్, స్కానింగ్ ద్వారా స్త్రీ సంబంధిత వ్యాధుల ఖచ్చితమైన నిర్ధారణ, స్త్రీ సంబంధిత క్యాన్సర్‌లు ప్రాథమిక దశలో గుర్తించు, గర్భసంచిలో గడ్డలకు, ఇన్ఫెక్షన్లకు ఆధునికమైన, హిస్టరోస్కోపి ఆపరేషన్ ద్వారా చికిత్స

**డాక్టర్ నీరజ,** ఎంబిబిస్, డిజిఓ,
స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు, సివిల్ అసిస్టెంట్ సర్జన్
ఏరియా ప్రభుత్వాసుపత్రి, మడకశిర.

---

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు.

### ప్రణయ్ చిన్న పిల్లల ఆసుపత్రి

పురిటి పిల్లల మరియు చిన్న పిల్లల ఎమెర్జెన్సీ కేర్ సెంటర్
చిన్న పిల్లల అలర్జీ, ఆస్థమా సెంటర్
శ్రీనివాస ట్యాకీస్, 2వ గేటు ఎదురుసందు, ఆర్‌పిజిటి రోడ్డు, హిందూపురం

ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి తమ కోరికలను సంతోషాలను పణంగా పెట్టి డాక్టర్ కావడమే ధ్యేయంగా పెట్టుకొని చదివి డాక్టర్ వృత్తి పూలబాట కాదని తెలుసుకొని విమర్శలను ఎదుర్కొంటూ అనునిత్యం రోగి సేవలో వుండే నా తోటి వైద్యులకు ప్రతి ఒక్కరికి పేరు పేరున డాక్టర్స్‌డే శుభాకాంక్షలు....

**డా.బి. వెంకటరమణ**
ఎం.బి.బి.ఎస్., డిసిహెచ్
చిన్నపిల్లల వైద్య నిపుణులు,
ప్రయణ్ చిన్నపిల్లల ఆస్పత్రి, హిందూపురం

**డా.బి.శ్రీక్రాంతి**
ఎం.బి.బి.ఎస్., డిసిహెచ్
సివిల్ అసిస్టెంట్ సర్జన్
ప్రభుత్వాసుపత్రి, హిందూపురం

---

**ప్రత్యేకతలు:**
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

1. కంప్యూటర్‌చే కంటి అద్దాల పరీక్ష
2. తలనొప్పి
3. చిన్న పిల్లల్లో కంటి సమస్యలు
4. షుగర్, బి.పి. గల వారికి ప్రత్యేక కంటి నరాల పరీక్ష
5. కంటి శుక్లాలు
8. మెల్లకన్ను
7. నీటి శుక్లాలు
6. రెటీనా పరీక్ష చేయబడును.

National Doctors' Day

### వీక్ష కంటి ఆసుపత్రి

Wake up with Better Vision

#7-2-28, వాసవి ధర్మశాల ఎదురుగా, లక్ష్మీ థియేటర్ వెనుక, డి.యల్.రోడ్, హిందూపూర్-515 201 సెల్: 6305396579

**డా॥ యస్.లక్ష్మి,** M.B.B.S.,DO,DNB
కంటి వైద్య నిపుణులు

9. కంటికి సంబంధించిన అన్ని ఆపరేషన్లు చేయబడును.

---

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో..

### గురు స్కానింగ్ సెంటర్

డోర్.నెం.26-4-851, ఆర్పీజీటి రోడ్డు, శ్రీనివాస టాకీస్ దగ్గర, హిందూపురం.
ఫోన్ - 9052252054

మా వద్ద అత్యాధునిక స్కానింగ్ సౌకర్యాలు,
ఎంఆర్ఐ స్కానింగ్
సీటీ స్కానింగ్, అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఎలస్టోగ్రఫీ,
3డీ, 4డీ కలర్ స్కానింగ్
తదితర సౌకర్యాలు లభించును.
రేడియాలజిస్ట్‌తో రిపోర్టులు ఇచ్చే సదుపాయం ఉన్న ఏకైక స్కానింగ్ సెంటర్. మా అభివృద్ధికి అన్ని విధాల చేయూతనందిస్తున్న వైద్యులందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

**డాక్టర్ నందిశేఖర్**
రేడియాలజిస్ట్, ఎండీ
గురు స్కానింగ్ సెంటర్,

---

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

### SAI KRISHNA NURSING HOME

Near RTC Bus Stand, GUNTAKAL - 515801.
Ph: 08552 - 222203, 08552-222020, Cell: 7997744558

ప్రతి శనివారం సెలవు

**డా॥ జి.ఎన్.వెంకటేష్**
M.B.B.S., DGO, DNB, (G.S) Delhi

**డా॥ పి.హిమబిందు** M.B.B.S.,
టిడిపి డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు , గుంతకల్లు

మీరు కొన్న మందులు సరియైన గడువు తేదీని చూసుకొని వాడవలెను.

NEW SRI BALAJI MEDICAL STORES
Near RTC Bus Stand Guntakal- 515801,
Cell: 9392322088

---

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో..

హిందూపురం పట్టణంలోని మొట్టమొదటి సారిగా అంతర్జాతీయప్రమాణాలతో నడపబడుతున్న ఏకైక వ్యాధి నిర్ధారణ సంస్థ

### శ్రేయ డయాగ్నస్టిక్స్

క్లీనికల్ ప్యాథాలజీ, బయో కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ మరియు ఇసీజీ.
# 7-7-80, లక్ష్మి టాకీస్ రోడ్డు, ప్రధాన పోస్టాఫీస్ కార్యాలయం ప్రక్కన రోడ్డు, హిందూపురం,
సెల్ :- 9440243269, ఫోన్ : 08556-223555

మా అభివృద్ధికి అన్ని విధాల చేయూతనందిస్తున్న వైద్యులందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు.....

రక్తపరీక్షలు నిర్వహిస్తున్న అనిల్‌కుమార్

మా డయాగ్నోస్టిక్స్ సెంటర్‌లో.. అత్యాధునిక ఆటోమెటిక్ యంత్రాలతో థైరాయిడ్, రక్తహీనత సమస్యలకు పూర్తి స్థాయి వ్యాధి నిర్ధారణ పరీక్షలను అందుబాటులో ఉంచామని చెప్పడానికి సంతోషిస్తున్నాము.

**జీ.టి.అనిల్‌కుమార్**
హిందూపురం

---

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

### SREENIVASA NURSING HOME

**శ్రీనివాస చెవి, ముక్కు, గొంతు మరియు అలర్జీ క్లీనిక్**
ఆర్.టి.సి. బస్టాండ్ ప్రక్కన, బజాజ్ షోరూం రోడ్డు, ఆర్‌పిజిటి కాలనీ, హిందూపురం - 515 201

**మా ప్రత్యేకతలు:** చెవి, ముక్కు, గొంతు, ఎండోస్కోపి, ఎండోస్కోపిక్ సైనస్, సర్జరి, చెవి మైక్రో సర్జరి, అలర్జీ చికిత్స వినికిడి పరీక్షలు, వినికిడి మిషన్లు తలనొప్పి తల తిరుగట క్యాన్సర్ పరీక్షత మరియు చికిత్స.
డా॥ జి.వి. భాస్కర్‌రెడ్డి, M.S., ENT చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు, సివిల్ అసిస్టెంట్ సర్జన్, గవర్నమెంట్ హాస్పిటల్ హిందూపురం, ఫోన్: 08558-225011, 226011, సెల్: 9849084504.

**శ్రీనివాస నర్సింగ్ హోం**
సంతాన సాఫల్య కేంద్రము
ఆర్.టి.సి. బస్టాండ్ ప్రక్కన, బజాజ్ షోరూం రోడ్డు, ఆర్‌పిజిటి కాలనీ, హిందూపురం - 515 201

**మా ప్రత్యేకతలు:** గర్భిణీ స్త్రీ పరీక్షలు, స్కానింగ్, సురక్షితమైన కాన్పులు, సిజేరియన్ ఆపరేషన్లు, గర్భకోశ వ్యాధులకు చికిత్స సంతానము లేమికి చికిత్స
డా॥ పి.అరుణకుమారి, M.B.B.S., DGO స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు ఫోన్: 08558-225011,

---

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

### Ta Ha CLINIC

(Dr. K.M.Noorulla Khan)
Dr. S.Mansoor Khan
BPT, MIAP
Certified Orthopedic Medicine Cyriax Practitioer
Regd.No.L-43094.642/19

DOCTOR'S DAY

Eidgah Buildings,
R.No.31, RPGT Road,
HINDUPUR - 515 201

Ph: 08556 225777
Cell: 91483 95056

Timings:
Mon to Sat: 10-00a.m. to 2-00p.m., & 5-00p.m to 9-00 p.m
Sunday 10:00 a.m. to 2-00 p.m.

---

### డాక్టర్స్ డే శుభాకాంక్షలు

సొంతవారే చెయ్యి అందించని వేల అన్ని
తామే అయ్యి వారి ప్రాణాలను సైతం
లెక్క చేయకుండా మనకోసం
అహర్నిశలు శ్రమిస్తున్న
వైద్యులందరికి
డాక్టర్స్ డే శుభాకాంక్షలు..

**డా॥ బత్తల హరిప్రసాద్**
వైసిపి బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు,
కదిరి నియోజకవర్గం, శ్రీ సత్యసాయి జిల్లా.

---

### డాక్టర్స్ డే శుభాకాంక్షలు

కణేకల్ మండల ప్రజలకు, అధికారులకు,
అనధికారులకు, డి.ఎమ్ & హెచ్.ఓ గారికి,
మండల వైద్యాదికారికి, తమ సేవలను అందిస్తూ ప్రజలకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు....

**మీ..శ్రేయోభిలాషి, కణేకల్**

# ఆస్తమాపై అపోహలొద్దు..

## అవగాహనతో నివారణ-శ్రీ అగస్త్య ఊపిరితిత్తుల హాస్పిటల్ డాక్టర్ తేజ్ స్వరూప్

**ప్రజాశక్తి-హిందూపురం**

ఆస్తమా అంటే వంశ పార్యంపరంగా సక్రమించే శరీరతత్వాలు, వాతావరణంలో మార్పులు కాలుష్యం, ఇంటిబూజు, దూళి, పొగ, మానసిక ఒత్తిడులు ద్వారా వస్తుంది. ఇది ఏ వయసు వారికైనా రావొచ్చు. ఈ వ్యాధిపై తీవ్ర అపోహలు పెట్టుకోవడం మంచిది కాదు. సరైన చికిత్సలు, అవగాహనతో దీని నుంచి ఉపశమనం పొంద వచ్చు. ఆస్తమా వ్యాధితో ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 100 మందిలో 10 బాధపడుతున్నారు. వాతావరణ కాలుష్య, పారిశ్రామికీకరణ కారణంగా ఆస్తమా వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతోందని చెప్పవచ్చు. హిందూపురం పట్టణంలోని ఆర్‌టిజిటి రోడ్డులో ఉన్న అగస్త్య ఊపిరితిత్తుల హాస్పిటల్ ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు తేజ్ స్వరూప్ ప్రజాశక్తితో పలు విషయాలను పంచుకున్నారు.

**ఆస్తమా అంటే..**

ఆస్తమా అనేది ఊరితిత్తుల్లోని శ్వాసనాళాలకు సంబంధించిన వ్యాధి. ఆస్తమా వ్యాధిగ్రస్తులు తరచూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుంటారు. అంతేకాక దగ్గు, గళ్ల పడడం శ్వాసలో ఈల ధ్వని రావడం మొదలైన లక్షణాలతో బాధపడుతుంటారు. లక్షణాలు కలగడానికి శ్వాస నాళాల్లో జరిగే ప్రధాన మార్పులే కారణం. 1.శ్వాసనాళాల కండరాలు బిగుసుకుపోవడం. 2.శ్వాసనాళాల్లోని కణాలు ఉబ్బడం. 3. శ్వాస లైనింగ్ నాళాల్లో అధికంగా పేరుకుపోవడం. వీటి వల్ల శ్వాస నాళాలు కుంచించుకు పోయిన వాటి ద్వారా గాలి పీల్చడం, వదలడంలో కలిగే ఇబ్బంది వల్ల ఆస్తమా వ్యాధి లక్షణాలు కలుగుతాయి.

**ప్రమాదకర ఆస్తమాను హెచ్చరించే సంకేతాలు**

1.అతి తక్కువగా గాలి పీల్చుకోగలగడం, 2.శ్వాసలో పిల్లికూతలు, నిద్ర భంగం 3. కాస్త వ్యాయామానికే ఆయసం రావడం. 4. ఎక్కువ సార్లు లివర్ మందులు వాడాల్సి రావడం. ఈ లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

**ఆస్తమా ఉంటే ఏమి చేయాలి..**

ఆస్తమా వచ్చిన వ్యక్తి ఎలాంటి ఆతృత పడరాదు. నిటారుగా కూర్చొని బిగుతుగా ఉన్న దుస్తులను వదులు చేసుకోవాలి. రిలివర్ మందును 3.4 సార్లు పీల్చాలి. తగ్గకపోతే వెంటనే డాక్టర్ వద్దకు వెళ్లాలి.

**పిల్లల్లో ఆస్తమా వస్తే ఎలా..**

ఆస్తమా చిన్న వయసులో వస్తే వయసు పెరిగే కొద్ది తగ్గే అవకాశం 70 శాతం ఉంటుంది. పిల్లలు పెరిగే కొద్ది ఆస్తమా నుంచి పూర్తిగా బయటపడతారు. ఒక క్రమ పద్ధతిలో వైద్యుని పర్యవేక్షణలో మందులు దీర్ఘకాలం వాడడం వల్ల ఆస్తమా పూర్తిగా నియంత్రించవచ్చు. ఇలా చేయడం వల్ల ఊపరితిత్తుల సామర్ధ్యం పెరగడమే కాక, ఆస్తమా లక్షణాలు తగ్గి నిద్ర, ఉద్యోగ భంగం కలగదు. ముందులను క్రమ పద్ధతిలో వాడడం చాలా ఉపయోగకరం.

**మందులు వాడే విధానం**

ఆస్తమా వ్యాధి చికిత్సలో ఉపయోగపడేవి. ఇన్ హెలర్స్. అంటే నోటి ద్వారా పీల్చే మందులు. జబ్బు ఉన్న చోటికి నేరుగా మందు వెళ్లడం వల్ల ఉపశమనం సెకన్లలో వచ్చే అవకాశం ఇన్‌హెలార్స్ ద్వారా మందు నేరుగా వెళ్లి మేలు చేస్తుంది. ఇన్‌హెలర్స్ రెండు రకాలుగా ఉంటాయి. డ్రై పౌడర్ ఇన్హిలర్ (డిపిఐ), మీటర్ డోస్ ఇన్ హిలర్ (ఎండిఐ) చిన్న పిల్లలు పీల్చుకోలేని వారికి ఇన్‌హిలర్ ముందు స్పేసర్ అమర్చడం ద్వారా మందు సులభంగా లోపలికి పీల్చగలుగుతారు. స్పేసర్‌కు బేబీ మాస్క్ ఆటాచ్ చేస్తే మరీ చిన్న పిల్లలు, పురిటి పిల్లలకు కూడా ఇన్‌హిలర్స్ పని చేస్తాయి.

**నెబులైజర్**

ఆస్తమా తీవ్రంగా ఉన్నప్పుడు విద్యుత్‌తో పని చేసే నెబులైజర్ ద్వారా మందును ఊపరితిత్తుల్లోకి పంపవచ్చు. ఎంత సివియర్ అటాక్ అయినా ఈ పరికరం ద్వారా ఆయసం తగ్గించే అవకాశం ఉంది.

**ఎవరికి ఆస్తమా వస్తుంది..**

ఆస్తమా అనేది వంశ పార్యపర్యంగా వచ్చేది. అంటువ్యాధి కాదు. ఆస్తమా వ్యాధి గ్రస్తులతో మాట్లాడినా వారితో కలిసి జీవించినా రాదు. తల్లిదండ్రులు ఇద్దరికి ఉంటే వారి పిల్లల్లో 20 నుంచి 40 శాతం వరకు వచ్చే అవకాశం ఉంది. ఆస్తమా ఏ వయస్సులో అయినా రావొచ్చు.

**దేని వల్ల వస్తుంది..**

ఆస్తమా వివిధ రకాల ప్రేరకాల వల్ల వస్తుంది. జలుబు శ్వాసకోశ వైరల్ ఇన్ఫెక్షన్, దుమ్ము, దూళి, పూల పొప్పొడి, పక్షి ఈకలు, బొద్దింకలు, అతి చల్లని, వేడి గాలుల వాతావరణంలో మార్పులు, పొగ తాగడం, పెంపుడు జంతువులు, బొచ్చు కుక్కలు, ఘాటైన వాసనలు, స్ప్రేలు, పెంయిట్స్ తదితర వాటి వల్ల ఆస్తమా వ్యాపించే అవకాశం ఉంది. ఆస్తమా వ్యాధి గ్రస్తులు దేని వల్ల ఇబ్బందికి గురి అవుతారో గుర్తించి వాటికి దూరంగా ఉంటే మంచిది.

**లక్షణాలు..**

దగ్గు వస్తే గళ్ల పడడం, ఆయాసం, జబ్బు తీవ్రతను బట్టి మాట్లాడడానికి ఇబ్బంది. గాలి పీల్చుకోవడంలో పడడం, ఇబ్బంది, నిద్రాభంగం, ఛాతి బిగుసుకుపోవడం, ఛాతీలో పిల్లికూతలు వంటివి ఉంటాయి. ఆస్తమా చలికాలంలో మాత్రమే రావాలని లేదు. అది ఏకాలంలో అయినా రావొచ్చు. సాధారణ చికిత్సలు జరక్కపోతే రానురాను ఆస్తమా వల్ల ఊపరితిత్తుల సామర్థ్యం తగ్గి రోజూ బాధపడే పరిస్థితి నెలకొంటుంది.

**వ్యాధి నిర్ధారణ**

ఆస్తమా వ్యాధిని వివిధ చికిత్సల ద్వారా నిర్ధారణ చేయొచ్చు. ఊపరితిత్తుల పనితీరు పరీక్షల ద్వారా ఆస్తమా వ్యాధిని నిర్ధారించవచ్చు. ఎక్సరే, రక్త పరీక్షలు, ఇన్ఫెక్షన్, మొదలైన పరీక్షలు చేసిన తరువాత వ్యాధి తీవ్రత పది శాతం ఎక్కువగా ఉంటే ఆస్తమా ఉన్నట్లే. ఆస్తమా అనగానే భయపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయొచ్చు.

# అత్యాధునిక వైద్యంతో కంటి పరీక్షలు

## సాయికృష్ణ కంటి అసుపత్రిలో ఎన్‌టిఆర్ వైద్యసేవలు
## ఎంప్లాయిూస్, వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం
## ప్రముఖ కంటి వైద్య నిపుణులు కృష్ణమోహన్

**ప్రజాశక్తి-హిందూపురం**

హిందూపురంలోని ఆర్‌పిజిటి రోడ్డులో ఉన్న సాయికృష్ణ నేత్రాలయ కంటి ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలతో కంటి వైద్యం, కంటి శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణమోహన్ అన్నారు. డాక్టర్స్‌డే సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో ఎన్‌టిఆర్ వైద్య సేవ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ పథకం క్యాస్ లెస్ సౌకర్యం ఉందన్నారు. దీంతోపాటు పాత్రికేయులకు జర్నలిస్టు హెల్త్ స్కీంతోపాటు పలు ప్రయివేట్ బీమా కంపెనీలకు చెందిన వారికి కూడా వైద్యసేవలు అందిస్తున్నట్లు వివరించారు. అంతేగాకుండా ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో పని చేసే వారికి రీయింబర్స్‌మెంట్ సౌకర్యం ఉందదన్నారు. చలికాలంలో ఎక్కువుగా కంటికి సంబంధించిన సమస్యలైన డ్రైనెస్, కంటి అలర్జీ ఇతర కంటి వ్యాధులకు వైద్య, శస్త్ర చికిత్సలను అందరికీ అందుబాటులో ఉండే విదంగా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

ముఖ్యంగా కంటిలో డ్రైనెస్ వచ్చినప్పుడు వాటి లక్షణాలు కళు మంటలు కావడం, దురదలు, ఫోరెన్ సెన్సేషన్, చూపు మసకరావడం, కంటిలో నీటి శాతం తగ్గుట మొదలైనవరి డైనస్ వ్యాధి లక్షణాలు ఉంటాయన్నారు. ఈ వ్యాధి సోకినప్పుడు కళ్లను చల్లనీటితో తరచూ శుభ్ర పరుచుకోవడం, కంటికి సురక్షితమైన గొగల్స్ వాడాలని, అంతే కాకుండా కళ్లను తరచూ ఆర్పుతూ ఉండాలని తెలిపారు. కళ్లకు విశ్రాంతి ఇస్తూ లూబ్రికేటింగ్ కంటి చుక్కలు వేసుకోవాలన్నారు. కంటిలో అలర్జీ ఏర్పడినప్పుడు కలిగే లక్షణాలు కళ్లు ఎర్రగా ఉండుట, నీరు కారుట, దురదలు ఉండుట, కనురెప్పలు వాపు రావడం జరుగుతుందని, ఈ వ్యాధి సోకినప్పుడు కళ్లను నలపరాదన్నారు. కంటికి సంబంధించిన కూలింగ్ అద్దాలు వాడాలని, కాంటాక్ట్ లెన్స్ వాడేవారు అలర్జీస్ ఉన్నప్పుడు వాడకూడదని, వెంటనే డాక్టరును సంప్రదించాలని సూచించారు. అలాగే చక్కెర వ్యాధి ఉన్న వారు.. ఐదేళ్లలోపు వారికి ప్రతి సంవత్సరం కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. చక్కెర వ్యాధి ఉన్నా.. 10ఏళ్లలోపు ఉన్న వారు అయితే ఆర్నెళ్ల కోసారి, 10 సంవత్సరాలపై బడిన వారికి ఉన్నట్లయితే మూడు నెలలకోసారి కంటిరెటీనా స్క్రీనింగ్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా 40ఏళ్ల పైబడిన గ్లుకోమా (నీటి కాసులు వ్యాధి నిర్ధారణ పరీక్షలు) ప్రతి ఏటా చేసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా బి.పి, థైరాయిడ్, కార్డియాక్, ఆస్తమా, టి.బి, 40 సంవత్సరాలలు పైబడిన ప్రతి ఏడాది కంటి రెటీనా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.

**ఆస్పత్రి ప్రత్యేకత**

కంటి శుక్లాల ఆపరేషన్లు, కుట్లు, ఇంజక్షన్, నొప్పి లేకుండా చుక్కలమందు ద్వారానే 1ఎంఎం అతి చిన్నగాటుతో కంటి శుక్లాల ఆపరేషన్‌ను అధునాతన పద్ధతి అయిన టాల్సినల్ ఫేకో (లేజర్) ద్వారా చేయనున్నట్లు తెలిపారు. ఎంఐసిఎస్ మైక్రో ఇన్సెస క్యాటరాక్ట్ సర్జరీలు చేయనున్నట్లు తెలిపారు. టాపికన్ 3డీ ఓసిటి మిషన్ ద్వారా అన్ని రకాలైన రెటీన, గ్లుకోమా, స్క్రీనింగ్ నిర్ధారణ, కార్నియాకు సంబంధించిన సమస్యలను స్కానింగ్ చేయనున్నట్లు తెలిపారు. అలాగే తమ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న వారికి ప్రభుత్వ రీయింబర్స్‌మెంట్, అన్ని ప్రయివేటు బీమా కంపెనీల వారికి చికిత్సలు నిర్వహించనున్నట్లు వివరించారు.

రోగులకు పరీక్షిస్తున్న వైద్యులు కృష్ణమోహన్

# ప్రమాద స్థాయిలో బ్రెయిన్ ఇంజురీస్

## నియంత్రణ మన చేతుల్లోనే.. : అనంతపురం సన్‌రే హాస్పిటల్ న్యూరో సర్జన్ డా॥రోహిత్‌రెడ్డి.ఎ

**ప్రజాశక్తి - అనంతపురం సిటీ**

తల గాయాలు లేదా ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజురీస్ (TBI) భారతదేశంలో మరణాల రేటు చాలా ఎక్కువగా ఉన్నాయి. ప్రతి సంవత్సరం 1.5 లక్షల మందికి పైగా ప్రాణాలు కోల్పోతుండగా, దాదాపు 5 లక్షల మంది గాయపడుతున్నారు. మొత్తం తల గాయాల్లో సుమారు 60 శాతం రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతుంటాయి. వీటిలో ఎక్కువ భాగం ద్విచక్ర వాహనాలు (టూ వీలర్లు) ఉంటాయి. రోడ్డు ప్రమాదాలు పెరుగడానికి ప్రధాన కారణం వాహనాల సంఖ్యలో పెరుగుదల. 1970లో ప్రతి కిలోమీటర్‌కు 1.14 వాహనాలుండగా, 2018 నాటికి ఇది 43 వాహనాలుగా మారింది. ఇలా వాహనాల సంఖ్య పెరగడం ప్రమాదాలకు ఒక రకమైన కారణంగా చెప్పవచ్చు.

గ్లాస్గో కోమా స్కేల్ ఆధారంగా తల గాయాల్లో 71 శాతం స్వల్పమైనవి, 15 శాతం మోస్తరు, 13 శాతం తీవ్రమైనవిగా ఉన్నాయి. ప్రధానంగా కనిపించే గాయాలు కంకషన్ (36శాతం), కంట్యూషన్ (32శాతం), కపాల విరుగుడు (12శాతం), మెదడు రక్తస్రావం (13శాతం). ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజురీస్ ఉన్నవారిలో 22 శాతం మందికి ఇతర శరీర భాగాల్లోనూ గాయాలు ఉంటాయి. ఈ గాయాలు ప్రధానంగా 20 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతలో అధికంగా ఉంటాయి. అత్యవసర చికిత్స సదుపాయాల్లో మంచి పురోగతితో ప్రాథమిక దశలో అనేక ప్రాణాలను రక్షించగలుగుతున్నాం. మెదడు పాడైపోవడం వల్ల అనేక మంది కోమా, వెజిటేటివ్ స్టేజ్ లేదా మినిమల్ కాన్షస్ స్టేజ్‌లోనే ఉంటున్నారు. స్పహకు వచ్చేవారిలో కూడా జ్ఞాపకశక్తి, ప్రవర్తన, దష్టి, మాట, మింగడం, స్పర్శ, చలనం లేదా మలమూత్ర నియంత్రణ వంటి లోపాలు కలిగే అవకాశం ఉంటుంది.

వైద్యుల పర్యవేక్షణలో సమగ్ర న్యూరోరెహాబిలిటేషన్ చికిత్సలు ప్రారంభ దశలో ప్రారంభిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. న్యూరోప్లాస్టిసిటీ అనే సూత్రంపై ఆధారపడిన ఈ చికిత్స ద్వారా మెదడు కొత్త పరిస్థితులకు స్పందించి పునర్ వ్యవస్థీకరణ అవుతుంది. గ్లాస్గో అవుట్‌కమ్ స్కోర్ ఆధారంగా ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే సమయానికి 5.5 శాతం మంది మరణించగా, 4 శాతం మంది స్థిరమైన వెజిటేటివ్ స్థితిలో ఉంటారు. 15 శాతం మందికి తీవ్రమైన, 37 శాతం మందికి మోస్తరైన వికలాంగత్వాలు ఉంటాయి. రోజువారీ పనులు, నడక, జ్ఞాపకశక్తి, సంభాషణ, సామాజిక పరస్పర చర్యలు, పని చేయగలగడం వంటి పనుల్లో లోపాలు 52 శాతం రోగుల్లో కనిపిస్తాయి.

అనంతపురంలోని సన్‌రే ఆసుపత్రి

**ప్రత్యక్షంగా తీసుకోవాల్సిన చర్యలు**

1.నివారణే ఉత్తమ చికిత్స అనే సిద్ధాంతంతో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలి.

2. హెల్మెట్ ధారణ, సీట్‌బెల్ట్ ధరించడం వంటి నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలి.

3.పాదచారులకు ప్రత్యేక పాదదారులు ఏర్పాటు చేయాలి.

4.అత్యవసర ట్రామా కేంద్రాలు, మెదడు గాయాల పునరాభివద్ధి ఆసుపత్రులు స్థాపించాలి.

5.ఇప్పటికే ఉన్న ఆసుపత్రుల్లో ఇన్‌పేషెంట్ / అవుట్‌పేషెంట్ న్యూరోరెహాబిలిటేషన్ ప్రోగ్రాంలు ఏర్పాటు చేయాలి.

6.రోగులను సామాజిక, కమ్యూనిటీ పున్ణసేకరణ కోసం అనుసంధాన పథకాలతో ముందుకు నడిపించాలి.

C M Y K

# కీళ్ల వ్యాధులను నిర్లక్ష్యం చేయొద్దు

## చలి కాలంలో మరింత జాగ్రత్తలు తప్పనిసరి
## ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూలో డాక్టర్ అంజన్ కుమార్

**చలి తీవ్రత పెరుగుతున్న కొద్దీ కీళ్ల వ్యాధులున్న వారికి కష్టకాలంగా ఉంటుంది. కీళ్ల వ్యాధులనే వైద్య పరిభాషలో ఆర్థరైటిస్ అంటారు. ఇది ఈనాటి వ్యాధి కాదు. ఎన్నో వేల ఏళ్ల నుంచే మనిషిపై ఇది ప్రభావం చూపిస్తోంది. శరీరంలోని కండరాలన్నీ చలికి బిగుసుకుపోయే సమయంలో కీళ్ల వ్యాధుల తీవ్రత ఏంటో వీటితో బాధపడే వారికి అనుభవంలోకి వస్తుంటుంది. ఇటీవలి కాలంలో ఆధునిక వైద్య విజ్ఞాన పరిశోధనల ఫలితంగా కీళ్లవ్యాధులు(ఆర్థరైటిస్) నుంచి గట్టెక్కొచ్చని రుజువైంది. కీళ్లకు వచ్చే వ్యాధులు ఏమిటి? వాటి లక్షణాలు, సమస్యలు, వాటి నుంచి బయటపడడానికి ఉన్న చికిత్స వివరాలు డాక్టర్ అంజన్ కుమార్ మాటల్లో తెలుసుకుందాం..**

**ప్రజాశక్తి-హిందూపురం**

జీవనశైలి వ్యాధుల్లో కీళ్ల వ్యాధులు కూడా భాగంగా మారాయి. మనిషి సౌకర్యంగా కదలడానికి, వివిధ రకాల పనులు చేయడానికి ఏర్పడిన శరీర భాగాలు ఎముకలు, కీళ్లు. కానీ కదలికలే తగ్గిపోయిన ఆధునిక జీవనశైలిలో బతుకుతున్న మనం కీళ్లని ఉపయోగించేది తక్కువే. తగినంత శారీరక్రశమ లేకపోవడం వల్ల కీళ్లకు పోషణ తక్కువ కావడం ఒకవైపు, అధిక బరువు, స్థూల కాయం వల్ల వాటిపై ఒత్తిడి పెరగడం మరోవైపు.. వెరసి కీళ్ల వ్యాధుల(ఆర్థరైటిస్) బాధితులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నారు. ఈ వ్యాధి వృద్ధాప్యంలో మాత్రమే బాధిస్తుందని చాలా మంది అనుకుంటుంటారు. 60ఏళ్లు దాటిన వాళ్లే ఎక్కువ ఉంటారు. కానీ 30 శాతం మంది కీళ్లవ్యాధుల బాధితులు మధ్య వయసు కంటే చిన్న వయసులో వాళ్లే. టీనేజ్‌లో కూడా ఆర్థరైటిస్ బాధితులుంటున్నారంటే ఈ సమస్య తీవ్రత ఏంటో తెలుసుకోవచ్చు.

**ఎలా వస్తాయి...?**

శరీరంలో రెండు ఎముకలను కలిపి ఉంచే భాగమే కీలు. ఎముకలు సులువు గా అటూ ఇటూ కదలడానికి కీలులో ఉండే కార్టిలేజ్ అనే పదార్థం దోహదపడుతుంది. ఇది అరిగిపోయినప్పుడు ఎముకలు రెండూ ఒరుసుకుపోయి, నొప్పి మొదలై, కీలు వాచిపోతుంది. ఇదే ఆర్థరైటిస్. కదలికలు ఎంతగా ఉంటే కీళ్లు అంత ఆరోగ్యంగా ఉంటాయి. సాధారణ నడక వల్ల కూడా కీళ్లు బలోపేతం అవుతాయి. కదలికల వల్ల కీళ్లను కప్పి ఉండే పొరల మధ్య సైనోవియల్ ద్రవం ఉత్పత్తవుతుంది. కీళ్లకు అవసరమైన పోషకాలను ఇది రవాణా చేస్తుంది. కదలికలు తగ్గిపోవడం వల్ల తగినంత సైనోవియల్ ద్రవం లేక కీళ్లు తొందరగా పాడవుతాయి. కీలులో ఉండే కార్టిలేజ్ అరిగిపోతుంది. శారీరక బరువు ఎక్కువైనప్పుడు శరీర బరువునంతా మోసే మోకాళ్లు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతాయి. ఫలితంగా మోకాలి కీలులో ఉండే కార్టిలేజ్ తొందరగా అరిగిపోతుంది. సాధారణంగా వయసు ప్రభావం వల్ల అన్ని శరీరభాగాల్లాగానే కీళ్లు కూడా బలహీనపడతాయి. దీనికితోడు ఆధునిక జీవనశైలి వల్ల ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోకపోవడం, తగినంత శారీరక శ్రమ చేయకపోవడం వల్ల కీళ్లపై ఒత్తిడి బాగా పెరిగి, చిన్న వయసులోనే ఆస్టియో ఆర్థరైటిస్ వంటి వ్యాధులకు గురవుతుంటారు.

**కీళ్ల నొప్పుల లక్షణాలు**

చేతులు, కాళ్ల జాయింట్లలో ఏర్పడే వాపు, తీవ్రమైన నొప్పినే ఆర్థరైటిస్ అంటారు. ఈ జాయింట్లలో నొప్పితో ప్రారంభమై కాళ్లు, చేతులు కదల్చలేని స్థితికి ఈ వ్యాధి దారితీస్తుంది. వయసు పైబడిన వారిలో కనిపించే సాధారణ సమస్య ఇది. ఈ మధ్య కాలంలో ఎక్కువ మందిలో కనిపిస్తున్న సమస్య కూడా ఇదే. ఒక్కసారి కీళ్ల నొప్పుల బారిన పడితే జీవితాంతం వేధిస్తూనే ఉంటాయి. ఆర్థరైటిస్ ముదిరితే మాత్రం తీవ్రమైన నొప్పి నిలువనీయదు. రాత్రి పూట నొప్పి వల్ల నిద్ర కరువవుతుంది. నడవలేని పరిస్థితి కూడా తలెత్తుతుంది. మొత్తంగా జీవన ప్రమాణాలు దెబ్బతింటాయి. ఇలాంటి పరిస్థితిలో అయితే క్రమం తప్పకుండా మందులు వేసుకుంటూ డాక్టర్ చెప్పిన సూచనలు పాటిస్తే కీళ్ల నొప్పులు ఉన్నా హాయిగా జీవనం సాగించవచ్చు.

**వంద రకాల కీళ్ల నొప్పులు**

మామూలుగా వ్యవహరించే కీళ్ల నొప్పుల్లో చాలా రకాలున్నాయి. ఇప్పటికే వంద రకాలు వీటిలో ఉన్నాయని గుర్తించారు. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఇందులో కొన్ని రకాల ఆర్థరైటిస్‌లు ఎక్కువగా కనిపిస్తుంటాయి.

**రుమటాయిడ్ ఆర్థరైటిస్ :** చేతులు, పాదాల జాయింట్లలో వచ్చే తీవ్రమైన నొప్పినే రుమటాయిడ్ ఆర్థరైటిస్ అంటారు. ఎముకలు, కండరాలు, లిగ్మెంట్లపై ఎక్కువగా ప్రభావం చూపిస్తుంది. నొప్పి, వాపు, నొప్పి ఉన్నచోట ఎర్రగా మారడం, కీళ్లు బిగుసుకుపోవడం, తదితర లక్షణాలు కనిపిస్తాయి. ఇది ఆటో ఇమ్యూన్ వ్యాధి. వంశపారం పర్యంగా, ఇతర ఇన్‌ఫెక్షన్ల మూలంగా, వ్యాధి నిరోధకశక్తి అతిగా స్పందించడం వల్ల ఈ రకం ఆర్థరైటిస్ వస్తుంది.

**ఆస్టియో ఆర్థరైటిస్ :** జాయింట్లలోని కార్టిలేజ్ దెబ్బతినడం వల్ల వచ్చే ఆర్థరైటిస్ ఇది. మధ్య వయస్కుల్లో సాధారణంగా కనిపిస్తుంది. ఎక్కువగా తుంటి, వెన్నెముక, పాదం, చేతులు, వేళ్లు, మోకాలి జాయింటుల్లో ప్రభావం చూపిస్తుంది. కీళ్లు బిగుసుకు పోవడం, మోకాళ్లపై ఒత్తిడి భరించలేకపోవడం, విపరీత మైన నొప్పి, వాపు, కదల్చలేకపోవడం, నడవలేకపోవడం వంటి లక్షణాలు ఉంటాయి.

**కీళ్లవాతం (గౌట్) :** శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగిపోవడం వల్ల కీళ్లవాతం (గౌట్ వ్యాధి) వస్తుంది. శరీర కణజాలాల్లో యూరిక్ యాసిడ్ పెరిగిపోవడంవల్ల తీవ్రమైన కీళ్లనొప్పులు ప్రారంభమవుతాయి. ముఖ్యంగా జాయింట్స్ దగ్గర చిన్న స్ఫటికాల మాదిరిగా యూరిక్ యాసిడ్ పేరుకుపోతుంది. ఎప్పుడైతే యూరిక్ యాసిడ్ పేరుకుపోతుందో జాయింట్‌లో నొప్పి, వాపు ప్రారంభమవుతుంది.

**అంక్యిలోజింగ్ స్పాండిలైటిస్ :** వెన్నులో తీవ్రమైన నొప్పి ఏర్పడుతుంది. దీర్ఘకాలం పాటు ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే వెన్ను దెబ్బతింటుంది. వెన్ను కదలలేని స్థితి ఏర్పడుతుంది.

**సిస్టమిక్ ల్యూపస్ ఎరిథెమటోసస్(ఎస్.ఎల్.ఇ) :** ఇది ఆటోఇమ్యూన్ వ్యాధి. శరీరంలో వివిధ రకాల కణాల మూలంగా నొప్పి ఏర్పడుతుంది. శరీరంలోని కణాలు రోగనిరోధక వ్యవస్థపై దాడి చేస్తాయి. ఈ వ్యాధి ప్రభావం చర్మం, గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, జాయింట్లపై కూడా ఉంటుంది.

**నిర్ధారణ-చికిత్స**

రక్తపరీక్షలు, ఎక్స్‌రే ద్వారా ఆర్థరైటిస్‌ను గుర్తించవచ్చు. ప్రస్తుతం ఆర్థరైటిస్‌కు మంచి చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి. కీళ్లవాపులు ప్రారంభదశలోనే ఉంటే కీలు మరింత దెబ్బ తినకుండా జాగ్రత్తపడవచ్చు. కార్టిలేజ్ మరింత అరిగిపోకుండా నివారించవచ్చు. మందులు, ఫిజియోథెరపీతో కీళ్లను బలోపేతం చేయవచ్చు. వాపును తగ్గించవచ్చు. కానీ తీవ్రమైతే అరిగిపోయిన కీలు స్థానంలో కొత్త కీలు అమర్చడం తప్ప మరో మార్గం లేదు. సాధారణంగా 40 శాతం మందికి ఆపరేషన్ అవసరం అవుతుంటుంది. ప్రారంభంలోనే చికిత్స తీసుకుంటూ, సరైన జాగ్రత్తలు పాటిస్తే కీళ్ల అరిగే ప్రక్రియను వాయిదా వేయవచ్చు. ఆర్థరైటిస్ 4 దశల్లో ఉంటుంది. నాలుగో దశలో మాత్రమే కీలుమార్పిడి అవసరం అవుతుంది.

# పిల్లల్లో వచ్చే వ్యాధులపై తస్మాత్ జాగ్రత్త

## ఐఎంఎ కార్యదర్శి, ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు సుప్రవీణ్

**ప్రజాశక్తి-హిందూపురం**

పిల్లల్లో వచ్చే వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని చిన్న పిల్లల వైద్య నిపుణులు హిందూపురం ఐఎంఎ కార్యదర్శి, ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు సుప్రవీణ్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా హ్యాపీ షైన్ ఆసుపత్రి నిర్వాహకులు సుప్రవీణ్ ప్రజాశక్తితో మాట్లాడారు. ముందుగా తోటి వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన అందిస్తున్న మరిన్ని సూచనలు...

**పసికందుల్లో పచ్చ కామెర్లు**

పుట్టినప్పుడు పసికందులో కనిపించే సాధారణ జబ్బు పచ్చ కామెర్లు. సుమారు మూడింట రెండు వంతుల మంది పిల్లలలో ఇది పెరిగే కొద్దీ తలభాగం నుంచి పాదాల వరకూ పసుపు పచ్చదనంతో కనబడుతుంది. పిల్లలను పరీక్ష చేసేటప్పుడు పగటి వెలుగులో చేయాలి. చర్మం కొద్దిగా ఒత్తి చూస్తే పసుపు రంగు బాగా కనబడుతుంది. రెండు వారాల వరకూ శిశువుల్లో చర్మం రంగు మారదు. కనుక ఈ పద్ధతి ద్వారా పిల్లల్లో ప్రతి రెండు రోజులకు ఓ సారి పచ్చ కామెర్లను పరీక్షించవచ్చు.

**ప్రమాదకరమైన కామెర్లు**

కేవలం 5 శాతం మంది పిల్లల్లో మాత్రమే రోగ పూరిత ప్రమాదకరమైన కామెర్ల వ్యాధి కనిపిస్తుంది. పొట్ట, కాళ్లు, పాదాలపై ఏ సమయంలో కామెర్లు వ్యాప్తి చెందాయో స్పష్టమైన కారణాలను పూర్తిగా అన్వేషించాలి. నెలలు నిండిన పిల్లల్లో 8 రోజుల తర్వాత కనబడే ఎలాంటి కామెర్లు అయినా రోగ పూరితమైనవే.

**ఏ పద్ధతుల్లో వైద్యం చేస్తారు?**

ఏ పద్ధతిలో వైద్యం చేసినా రక్తంలో బైలరూబెన్ శాతం తగ్గించి తద్వారా మెదడును రక్షించడమే ప్రధాన ఉద్దేశంగా ఉండాలి. వీటిలో నివారణ, వైద్య మార్గాలు అని రెండు రకాలు ఉంటాయి. ఊపిరి, ప్రాణవాయువు సరిగ్గా అందించాలి. శరీరంలో గ్లూకోజ్ శాతాన్ని సరిపడా అందివ్వాలి. పాలు ద్వారా ఆహారాన్ని ఇవ్వాలి...

**రక్తహీనత**

రక్తస్రావం, రక్త కణాల నాశనం, ఎర్రరక్త కణాల పుట్టుక తగ్గడం, వయసుతో భేదం లేకుండా రక్తహీనత ఏర్పడుతుంది. విటమిన్-ఇ లోపం వల్ల ఎర్రరక్త కణాలు నాశనమయ్యే అవకాశం ఉంది. రక్తస్రావం ఎక్కువగా, వేగంగా జరిగినప్పుడు రక్తం లేదా ఇతర ద్రవాల ద్వారా రక్త పరిమాణాన్ని దేహంలో సరి చేయడం, హిమట్రాక్ ఇట్ 40 శాతంపైన ఉండేటట్లు, హృదయ స్పందన 160 లోపు ఉండేటట్లు వివిధ అవయవ, జీవ రసాయనాల మానిటర్ల ద్వారా ప్రాణవాయువు సహాయంతో సరి చేయాల్సి ఉంటుంది.

**కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు**

పిల్లల్లో కడుపు నొప్పి రావడం సాధారణమైన జబ్బు. కడుపు నొప్పితో బాగా ఏడవడం, ఆహారం తీసుకోకపోవడం, కాళ్లు ముడుచుకొని పొట్టలోకి లాక్కోవడం, అసహనం, మనసు కేంద్రీకరించలేక పోవడం, అశాంతి, ఊపిరి కష్టంగా తీసుకోవడం, వంటి కారణాలు బయట పడతాయి. జీర్ణనాళం, తదితర కారణాలతో కడుపు నొప్పి వస్తుంది. ఎండోస్కోప్ లేదా బేరియం ఎక్సరేల ద్వారా గుర్తించి ఆహారపు అలవాట్లను మార్చడం, మానసిక ఒత్తిళ్లను తగ్గించడం, తదితర కారణాలను కనుగొని వైద్యం చేయాల్సి ఉంటుంది.

**పిల్లల్లో స్థూలకాయం**

పిల్లలు తీసుకునే ఆహారంలో పిండి పదార్థాలు, కొవ్వులు, మాంసకృత్తులు, విటమిన్లు వివిధ దాతువుల లోపంతో అనేక జబ్బులు బారిన పడతారు. సంబంధిత పదార్థాల వాడకం ఎక్కువైతే స్థూల కాయులు అవుతుంటారు. స్థూలకాయం ఉన్న వారిలో అనేక ఇబ్బందులు తలెత్తుతాయి. అధిక రక్తపోటు, గుండెపోటు కూడా వచ్చే అవకాశం ఉంది. అపార్ట్‌మెంట్ జీవితాలు, కమర్షియల్ కాన్వెంట్లు, రెసిడెన్షియల్ విద్యాలయాలు వంటివి స్థూలకాయం పెరగడానికి కారణాలుగా వైద్యులు చెబుతుం టారు. టీవీ, కంప్యూటర్, వీడియో గేమ్స్‌లను ఆశ్రయించడం వంటి అలవాటు కూడా స్థూలకాయం పెరిగేందుకు దోహదపడతాయి.

**ఏం చేయాలి...?**

తీపి పదార్థాలు, చాక్లెట్లు, కేకులు, ఐస్ క్రీములు ఎక్కువగా తినరాదు. ఎక్కువ సమయం టీవీ వీక్షించరాదు. మాంసాహారం, గుడ్లు పరిమితంగా తీసుకోవాలి. ఎక్కువ సమయం కూర్చుని చేసే వినోదానికి దూరంగా ఉండాలి. ఆకు, పీచు, కాయగూరలు ఎక్కువగా వాడడంతో స్థూలకాయం తగ్గుతుంది.

## 'పురం'లో ఎంఆర్ఐ, సిటీ స్కాన్, అల్ట్రాసౌండ్ స్కానింగ్ సేవలు

### గురుస్కాన్, డయాగ్నోస్టిక్స్ సెంటర్ వైద్య నిపుణులు డాక్టర్ నంది శేఖర్

**ప్రజాశక్తి-హిందూపురం**

హిందూపురం పట్టణంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల వారికి మెరుగైన సేవలు అందించాలన్న సంకల్పంతో గురు స్కాన్, డయాగ్నోస్టిక్స్ సెంటర్‌లో ఎంఆర్ఐ, సిటీ స్కాన్, అల్ట్రాసౌండ్ స్కానింగ్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు గురు స్కాన్ వైద్య నిపుణులు డాక్టర్ నందిశేఖర్ తెలిపారు. డాక్టర్స్ డే స్పెషల్ సందర్భంగా డాక్టర్ నంది శేఖర్‌తో ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూ.. ముందుగా ఆయన తమకు సహకరిస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. గురుస్కాన్ సెంటర్‌లో స్కాన్, ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కానింగ్, సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటివి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో సీటీ, ఎంఆర్ఐ స్కాన్‌ల కోసం ప్రజలు అనంతపురం, బెంగళూరు వెళ్లాల్సి వచ్చేదని, అక్కడ వేలాది రూపాయలు వెచ్చించాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం తమ గురుస్కాన్‌లో ఈ పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. దీంతో రోగులు ఇబ్బంది పడకుండా ఈ పరీక్షలను ఇక్కడే చేయించుకుంటున్నారని అన్నారు. 24 గంటలూ ఎప్పుడూ అందుబాటులో ఉండి అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

AMEER NURSING HOME
అమీర్ నర్సింగ్ హోమ్
Dr.N.T.R వైద్యసేవ

ఆర్థోపెడిక్ సర్జరీ (ORTHOPEDIC SURGERY & PROCEDURES)
ఇ.యన్.టీ సర్జరీ ENT SURGERY
పాలీ ట్రామా POLY TRAUMA
ఫిజియోథెరపీ PHYSIOTHERAPY
జనరల్ సర్జరీ GENERAL SURGERY
జనరల్ ఓపి GERNERAL OP

## జాతీయ వైద్యుల దినోత్సవం

నిత్యం ప్రజలకు వైద్యం ద్వారా సేవలందిస్తూ...
అందరికీ ఆరోగ్యం అందిస్తున్న డాక్టర్లకు, వైద్యసిబ్బందికి, ప్రజలకు
డాక్టర్ డే శుభాకాంక్షలతో...

గుర్రంపాటి జ్యోతి - సర్పంచ్
గుర్రంపాటి కృష్ణమూర్తి
పాముదుర్తి గ్రామం, బుక్కపట్నం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
గుర్రంపాటి లీనా సంజు M.B.B.S.

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు

సొంతవారే చేయి అందించని వేల అన్నీ తామే అయ్యి
వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మనకోసం
అహర్నిశలు శ్రమిస్తున్న వైద్యుల అందరికి
"డాక్టర్స్ డే శుభాకాంక్షలు"

-మీ అభిమాని
గుత్తి మండలం

## డాక్టర్ డే శుభాకాంక్షలతో...

గుంతకల్లు పట్టణ మరియు పరిసర
ప్రాంత ప్రజలకు మా తోటి వైద్యులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు

K.B.HOSPITAL
కె.బి.హాస్పిటల్

గుండె వ్యాధులు, షుగర్, బిపి, థైరాయిడ్, ఊపిరితిత్తుల వ్యాధులు, (టి.బి. ఆస్తమా), కిడ్నీ, పక్షవాతం, తలనొప్పి, వాయి (ఫిట్స్), గ్యాస్ ట్రబుల్, పచ్చకామర్లు, విష జ్వరాలు (మలేరియా, డెంగ్యూ)

అత్యవసర కేసులు :
పాముకాటు, తేలుకాటు, పాయిజన్ కేసులు మొదలగునవి చూడబడును.
ICU సౌకర్యం కలదు
ఫోన్ : 7702878767

డా॥ మంజూర్
M.B.B.S., M.D.
ఫిజిషియన్

## ప్రీతి నర్సింగ్ హోమ్

ఎస్.ఎల్.వి, టాకీస్ రోడ్, గుంతకల్-515801 ఫోన్: 08552227119

**ల్యాపరోస్కోపి సౌకర్యము కలదు**

కుట్లు, కోతలు లేని ల్యాప్రోస్కోపిక్ ఆపరేషన్లు
గర్భసంచి తీయుట, అపెండిక్స్, సంతానము కొరకు ఓవెరియన్ డ్రిల్లింగ్, సిస్ట్లు తీయుట గాల్‌బ్లడర్ మరియు లాపరోస్కోపి హెర్నియా సర్జరీస్

**విభాగములు**

- ప్రసూతి మరియు స్త్రీల గర్భకోశ వ్యాధుల విభాగము
- ఇన్‌ఫెర్టిలిటీ
- సాధారణ శస్త్ర చికిత్సలు
- ల్యాపరోస్కోపిక్ చికిత్సలు
- అల్ట్రాసౌండ్ విభాగము
- ఐ.సి.యు

డా॥ బి. సరోజమ్మ MBBS., DGO.,
డా॥ రాఘవేంద్ర రెడ్డి కె.పి MBBS., MD (Chandigarh) DNB., FNB (Critical Care)
డా॥ సి. దీపక్ MD General Medicine

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు

వైద్యం అంటే వృత్తిగా కాకుండా
మనుషులను బ్రతికించే
మహా శక్తిగా భావించి
ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులందరికి
"డాక్టర్స్ డే శుభాకాంక్షలు"

R.G.రఫియా సుల్తాన్
D.honur.phc. డాక్టర్

## శ్రీ జయవర్ధన్ హాస్పిటల్

60 Feet Road, Opp: Bus Stand Outgate, Guntakal-515801.

నిత్యం ప్రజలకు వైద్యం ద్వారా సేవలందిస్తూ...
అందరికీ ఆరోగ్యం అందిస్తున్న
డాక్టర్లకు, వైద్యసిబ్బందికి, ప్రజలకు
డాక్టర్ డే
శుభాకాంక్షలతో...

డా॥ జయవర్ధన్‌రెడ్డి, M.D. GM., F(Diab.) షుగర్ వ్యాధి నిపుణులు.

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు

"ఇతరుల ప్రాణాలను కాపాడటానికి ఎల్లప్పుడూ రెడీగా ఉండే వారే మన వైద్యులు అలాంటి వైద్యులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు."
హ్యాపీ నేషనల్ డాక్టర్స్ డే

డా॥కుమార్ రాజ్
పీహెచ్సీ శ్రీదుర్గట్ట బొమ్మనహల్ మండలం

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో......

## Aravinda diabetic and dental centre

# 17-4-34G, New Hasnabad Road,
HINDUPUR -515201, Anantapuramu Dist, A.P.
Ph : 08556 - 225253,Mob:9618895253

**ప్రత్యేకతలు :-**

* చక్కెర వ్యాధి పూర్తి నియంత్రణ.
* దీర్ఘకాలికంగా చక్కెర వ్యాధితో బాధ పడుచున్నవారికి ప్రత్యేక చికిత్స మరియు పూర్తి నియంత్రణ.
* చక్కెర వ్యాధి వచ్చే అవకాశము ఉన్నవారికి ప్రత్యేక చికిత్స విధానము. ద్వారా చక్కెర వ్యాధి రాకుండా లేక కొంత కాలము రాకుండా పొడిగించుట.
* ఆధునాతన సెమీ ఆటో అనలైసర్ ద్వారా చక్కెర వ్యాధి పరిక్షలు మరియు ఖచ్చితమయిన చక్కెర వ్యాధి రిపోర్ట్.
* ఆధునాతన సెమీ ఆటో అనలైసర్ ద్వారా చక్కెర వ్యాధి గ్రస్తులకు అవసరమైన అన్ని రకాల పరీక్షలు.
* దయాబెటిస్ న్యూరోపతితో బాధపడుచున్న వారికి (లక్షణాలు- కాళ్ళు, చేతులు మొద్దుబారడం అరికాళ్ళ మంటలు) Doppler, Biosthesometer వంటి పరీక్షలతో ప్రత్యేక చికిత్స

Dr. C.Ashok Reddy
M.D.Physician,
F.A.D.C, F.Diab (AIMS)
P.G.D.H.Sc. Diabetology,
Member R.S.S.D.L
Lipidolgist (ACCF(USA))

**అందుబాటులో ఉన్న ముఖ్య చికిత్సలు :-**

ఫ్లోరైడ్ ద్వారా రంగుమారిన పళ్లకు ZINCONIA, FIXED దంతాలు, ఎత్తు పళ్లకు క్లిప్పులు ద్వారా సరిచేయుట, రూట్‌కెనాల్ చికిత్స,CERAMIC FIXED దంతాలు మరియు 150కి పైగా దంత వైద్యచికిత్సలు.

Dr. A.Swathi
B.D.S., M.D.S.Endodontist
Speciallst in Root
Canal Treatment &
Cosmetic Dentistry

National DOCTORS DAY

## Hussain Hospital
## హుస్సేన్ హాస్పిటల్

9121744074

అత్యవసర కేసులు అన్నివేళలా చూడబడును.
మా హాస్పిటల్ నందు ఎండోస్కోపీ సౌకర్యం కలదు -
కోత, కుట్లు లేకుండా లాప్రోస్కోపీ ద్వారా ఆపరేషన్ చేయబడును.

మా హాస్పిటల్ నందు అందించు సేవలు, కడుపు నొప్పి, అపెండిక్స్, హెర్నియా (వరిబీజము), థైరాయిడ్, గర్భసంచి ఆపరేషన్లు, గ్యాస్ ట్రబుల్, షుగర్ పుండ్లు, పైల్స్ (మొలలు), ఫిస్టులా, ఫిషర్, కిడ్నీలో రాళ్ళు, నరాల వాపు, మలములో రక్తము పడుట, కాలికి గాయములు, చీము నెత్తురు గడ్డలు, కొవ్వు గడ్డలు, రొమ్ములో గడ్డలు, సున్తీ (ఒడుగులు) మలబద్ధకం, ట్యూబెక్టమి, వేసక్టమి ఆపరేషన్లు, మొదలగు అన్ని రకాల కేసులు చూడబడును.

# గర్భిణులు - జాగ్రత్తలు- వైద్య పరీక్షలు-ఆహారం

**గర్భధారణ అనగానే ఆ మహిళ ఆనందానికి అవధులుండవు. అంతేకాదు. ఇంట్లో ప్రతి ఒక్కరూ ఆనందంలో పొంగిపోతారు. అయితే గర్భధారణ విషయంలో ఎన్నో ప్రశ్నలు వస్తుంటాయి. పూర్వ కాలంలో ఇంటిలో పెద్దవారు ఉంటారు. కాబట్టి గర్భధారణ అని తెలియగానే జాగ్రత్తలు చెబుతుంటారు. ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరూ చిన్న కుటుంబాలకే పరిమితమవు తున్నారు. ఇటువంటి సమయంలో ఇంట్లో పెద్దవారు, ముఖ్యంగా అమ్మమ్మలు, బామ్మలు ఉండే పరిస్థితి చాలా మందికి లేదు. అయితే తొలిసారిగా గర్భం ధరించిన వారికి అనేక సందేహాలు వస్తుంటాయి. డాక్టర్ దగ్గరకు ఎప్పుడు వెళ్లాలి. ఎటువంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ముఖ్యంగా ఎటువంటి ఆహారం తీసుకోవాలి అని సందేహాలు వస్తుంటాయి. అందుకే గర్భధారణ విషయంలో ప్రతి మహిళ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తొలి నుంచే జాగ్రత్తలు అవసరం.. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్‌పిజిటి రోడ్డులో ఫారియా మెటర్నటీ అసుపత్రి ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ షర్మిళబేగం వివరించారు.**

## డాక్టర్ షర్మిళ బేగం, గైనకాలజిస్టు

**ప్రజాశక్తి-హిందూపురం**

గర్భం ధరించినట్లు తెలియగానే తొలిరోజు నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి. సమయానికి నెలసరి రాకపోతే పది రోజులు దాటగానే డాక్టర్‌ను కలిసి చెకప్ చేయించు కుంటే గర్భం దాల్చినది తెలుస్తుంది. మొదటి మూడు నెలల్లోనే శిశువులో అవయవాలు తయారవుతాయి. గర్భం ధరించిన సమయంలో శరీరంలో మార్పులు జరుగుతుంటాయి. మూత్ర పరీక్ష ద్వారా గర్భం ధరించినదీ లేనిదీ తెలుస్తుంది. కొన్ని సార్లు సరిగా రాకపోవచ్చు. రక్త పరీక్ష సీరం బీటా హెచ్‌సిజీ పరీక్ష ద్వారా లేదా అవసరమైనపుడు అల్ట్రాసౌండ్ స్కానింగ్ కూడా చేస్తారు. స్కానింగ్ చేయడం వల్ల పిండం గర్భ సంచిలోనే ఉందా లేదా బయట ఎక్కడైనా ఉందా అనేది తెలుస్తుంది.

**వైద్య పరీక్షలు అవసరం...**

ప్రధానంగా శరీరంలో జరిగే జీవక్రియల ఆనవాళ్లన్నీ రక్తం, మూత్రంలో కనిపిస్తాయి. కాబట్టి సాధారణ రక్త, మూత్ర పరీక్షలు చేయించుకోవాలి. ప్రధానంగా గర్భధారణ జరిగినట్లుగా తెలియగానే హిమోగ్లోబిన్ పరీక్ష చేయాలి. తరువాత 5, 8, 9 నెలల్లోనూ చేయాల్సి ఉంటుంది. సాధారణంగా గర్భిణులకు హిమోగ్లోబిన్ 11 గ్రాములు ఉండాలి.

**థైరాయిడ్ పరీక్ష :** బిడ్డ మెదడు ఎదుగుదలకు థైరాయిడ్ హార్మోన్ చాలా ముఖ్యం. తొలి 12 వారాల్లో ఇది ఉత్పత్తి కాదు. తల్లి నుంచే అందాలి కాబట్టి గర్భధారణ మొదలవగానే థైరాయిడ్ పరీక్ష చేయాలి. ఒకవేళ థైరాయిడ్ పరీక్షలో హార్మోన్ తక్కువగా ఉన్నట్లయితే తగిన మందులు వాడాలి. ఇన్ఫెక్షన్ పరీక్షలు కూడా చేయించాలి. హైపటైటిస్-బి, హెచ్ఐవి, సుఖవ్యాధులు నిర్ధారించే పరీక్షలు కూడా చేయించుకోవాలి.

**యాంటీబాడీ పరీక్షలు :** కొన్నిసార్లు తల్లి రక్తంలో యాంటీబాడీలు, ఆటో యాంటీ బాడీలు ఉండవచ్చు. ఇవి బిడ్డ ఎదుగుదలను దెబ్బతీసే అవకాశం ఉంది. కాబట్టి యాంటీబాడీ పరీక్షలను కూడా చేయించుకోవాలి. కాలేయ సామర్థ్యం, కొలెస్ట్రాల్ పరీక్షలతో పాటు మూత్రంలో ప్రొటీన్, గ్లూకోజ్, బిలిరూబిన్ తెలిపే పరీక్షలు చేయాల్సి ఉంటుంది.

**ప్రతి నెలా వైద్యులను సంప్రదించాలి..**

గర్భం ధరించిన తరువాత ఒకసారి చూపించుకున్నాక స్కానింగ్ తీయించుకున్న తరువాత ఇక డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని అనుకోవద్దు. గర్భధారణకు ముందు, గర్భం ధరించిన తరువాత క్రమం తప్పకుండా ప్రతి నెలా డాక్టర్‌ను సంప్రదించి చెకప్ చేయించుకోవాలి. 7వ నెల వరకూ ప్రతి నెలా ఆసుపత్రికి వెళ్లాల్సి. ఆ తరువాత ప్రతి 15హేను రోజులకు ఓ సారి కాన్పు అయ్యే వరకూ వైద్యులను సంప్రదించాలి. వీటితో పాటు ఎర్లీటిఫా స్కానింగ్, లేట్ టిఫా స్కానింగ్, గ్రోత్ స్కానింగ్ కూడా చేయించుకుని ఎప్పటికపుడు జాగ్రత్తలు తీసుకోవాలి.

**ఆహారంలో జాగ్రత్తలు తీసుకోవాలి..**

గర్భిణిగా ఉన్నపుడు తల్లి, బిడ్డ యెక్క మెటబాలిజంకి, బిడ్డ ఎదుగుదలకు, ప్లెసెంటా ఫార్మ్ అవడానికి ఏమ్నియాటిక్ ఫ్లూయిడ్ పెరగడానికి మెటర్నల్ టిష్యూ అవడానికి పోషకాహారం ఎంతో అవసరం. 9 నెలల కాలంలో తల్లి పది నుండి పన్నెండు కిలోల బరువు పెరగానికి, బిడ్డ సుమారు 3 కిలోలు బరువుతో పుట్టడానికి క్యాలరీలు, సమయంలోనూ కొన్ని కాంప్లికేషన్స్ న్యూట్రియెంట్స్ ఎక్కువగా కావాలి. ఈ పోషకాహార అవసరాలు తీరకపోతే గర్భం ధరించినప్పుడు, ప్రసవ సమయంలో కొన్ని కాంప్లికేషన్స్ ఏర్పడవచ్చు. బిడ్డకు పాలిస్తున్నపుడు గర్భిగా ఉన్నప్పటి కంటే ఎక్కువగా న్యూట్రిషనల్ రిక్వైర్‌మెంట్ ఉంటా యి. బిడ్డ పుట్టిన 4 నెలల నుంచి 6 వారాల్లో పుట్టినప్పటి కంటే బరువు పెరుగుతారు. కాబట్టి ప్రెగ్నెన్సీ సమయంలో మంచి పోషకాహారం తీసుకోవాలి. సమతుల్య ఆహారం తీసుకోవడం తో పాటు సమయానికి సరైన విటమిన్, మినరల్ సప్లిమెంట్స్ తీసుకోవడం, రెగ్యులర్‌గా ఎక్సర్ సైజులను గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా చేయాలి. తీసుకునే ఆహారంలో బ్రేక్‌ఫాస్టు మిడ్ మార్నింగ్ స్నాక్స్, లంచ్, ఈవె నింగ్ స్నాక్స్, డిన్నర్, రాత్రి నిద్రకు ముందు. ఇలా ఆహారం బ్యాలెన్స్‌గా ఉండేలా చూసుకో వాలి. ముఖ్యంగా తాజా పండ్లు, కూరగాయలు తీసుకోవచ్చు. ఆకు కూరలతో చేసిన కూరలు తీసుకోవడం వల్ల మంచి విటమిన్స్ లభిస్తాయి. పాలు, పాల పదార్థాలు తీసుకోవచ్చు. ఆకుకూరలు, పప్పులు, డ్రై ఫ్రూట్స్, నట్స్, సీడ్స్, ఎగ్ యోక్‌లో ఐరన్ లభిస్తుంది.

**చివరగా సూచనలు..**

రెగ్యులర్ ఎక్సర్‌సైజ్ చేయాలి. ఫిజికల్ యాక్టివ్‌గా ఉండాలి. దీని వల్ల మీరు ఆరోగ్యంగా ఉండటంతో పాటు ఒత్తిడి కూడా కంట్రోల్ అవుతుంది. వాకింగ్ చేయవచ్చు. డాక్టర్ సూచించిన మేరకు హెల్త్ చెకప్స్ చేయించుకోవాలి. డాక్టర్‌ను సంప్రదించకుండా ఎటువంటి మెడిసిన్స్ తీసుకోవద్దు.

---

## మహిళల కోసం 'పురం'లో

# ప్రత్యేక ఫిజియోథెరపీ కేంద్రం

**డాక్టర్ శ్రీలక్ష్మి, స్పెషలైజ్డ్ ఇన్ మాన్యువల్ థెరపీ**

**ప్రజాశక్తి-హిందూపురం**

జిల్లాలో హిందూపురం అతి పెద్ద పట్టణం. ఈ ప్రాంతంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఫిజియోథెరపీ కేంద్రం లేక పోవడం గుర్తించి మహిళ సౌకర్యార్థం శ్రీ వియాన్ ఫిజియోథెరఫీ క్లీనిక్‌ను ఏర్పాటు చేసినట్లు స్పెషలైజ్డ్ ఇన్ మాన్యువల్ థెరపీ డాక్టర్ శ్రీలక్ష్మి పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆమె ప్రజాశక్తితో ముచ్చటించారు. మహిళా ఫిజియోథెరపీ సేవలు అన్ని జీవిత దశలలో మహిళల ప్రత్యేక ఆరోగ్య అవసరాలను తీరుస్తాయి. గర్భధారణ, ప్రసవానంతర సంరక్షణ నుంచి కంటి ఆరోగ్యం, రుతువిరతి సంబంధిత సమస్యలు, స్త్రీ-నిర్దిష్ట మస్క్యులో స్కెలెటల్ పరిస్థితుల వరకు సౌకర్యవంతమైన సేవలను అందిస్తున్నాం. ఆర్థోపెడిక్ మెడ నొప్పి, భుజం నొప్పి, మోచేయి నొప్పి, నడుము నొప్పి, మోకాలు నొప్పి, డిస్క్ సమస్యలు, నడుము నొప్పి, కండరాల నొప్పులు, కీళ్ల మార్పిడి అనంతరం ఫిజియో నిలబడుట, నడవలేక పోవుట, కీళ్లవాతం, శారీరక విధుల గురించి వ్యాయామాలు, యూరిన్ సమస్యలు, నిలబడ లేకపోవడం, నడవలేక పోవటం, న్యూరాలజీ కింద భాదపడే వారి కోసం పక్షవాతం, మూతి వంకర, సయాటికా, ఫుట్ డ్రాప్, పార్కిన్ సోనిజం, నరాల బలహీనత, పీడియాట్రిక్స్, సెరిబ్రల్ పాల్సీ, చిన్న పిల్లలలో వచ్చే ఎదుగుదల లోపాలు, అరటిజం, మస్కులర్ డిస్ట్రోఫీ, పుట్టుకతో వచ్చే లోపాలు, గైనకాలజీ ప్రసవాంతరం వచ్చినప్పులు, సమస్యలు, నడుము బలహీనత, టెల్విక్, కండరాలు బిగువుకు పొత్తికడుపు తగ్గుటకు అధిక బరువు తగ్గుటకు వ్యాయామాలు నేర్పుతున్నామన్నారు. క్రీడకారులు ఆటలాడడం వల్ల కలిగూ గాయాలకు, టెన్సిస్, ఎల్బో, స్పోర్ట్స్, ఫిట్నెస్ ట్రైనింగ్, ఆర్తో న్యూరో రిహాబిటేషన్ ప్రత్యేక ఫిజియోథెరపి సేవలను అందిస్తున్నామన్నారు. తమ క్లీనిక్‌కు రావాడానికి సాధ్యం కాని వారి కోసం వారి ఇంటి వద్దకే వెళ్లి సేవలను అందిస్తున్నామన్నారు. పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల మహిళలు తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

---

# మెడికల్ ఎమర్జెన్సీ - ఫస్ట్ ఎయిడ్..!

## డాక్టర్ వెంకటరమణనాయక్, జనరల్ ఫిజీషియన్

**ప్రజాశక్తి-హిందూపురం**

ఆపద చెప్పిరాదు... దానిని ఎదుర్కొనేం దుకు మనమే సంసిద్ధులై ఉండాలి. రోడ్డు ప్రమాదం, ఒళ్లు కాలడం, కాన్పు కష్టం, గుండె పోటు, పక్షవాతం, హై బిపి తదితర రూపాల్లో ఏ రూపంలో మంచుకొచ్చినా ఆఘ మేఘాల మీద వైద్యం అందిస్తే ప్రాణాలు దక్కుతాయి. ఈ మేరకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జతిన్ హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్ వైద్యులు డాక్టర్ వెంకటరమణ నాయక్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ఆపద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు.

**ప్రశ్న : ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగిని వైద్య సహాయం అందేలోపు అక్కడ ఉన్న వారు ఏమి చేస్తే మంచిది..?**

**డాక్టర్ :** ముందు క్షణం ఆలస్యంచేయకుండా 108కు ఫోన్ చేయాలి. బేసిక్ లైఫ్ సపోర్టు చేయాలి. నాడీ లేకపోతే ఛాతి మీద రెండు చేతులు లాక్ చేసిచెస్ట్‌కు ప్రెషన్స్ ఇవ్వాలి. 30 సార్లు చెస్ట్ కంప్రెషన్స్ రెండు సార్లు గాలి ఇవ్వాలి.

**ప్రశ్న : పాము కరచినపుడు ప్రథమ చికిత్స ఏమి చేయాలి.?**

**డాక్టర్ :** పాము కరిస్తే ముందు ధైర్యం చెప్పడం చాలా అవసరం. ఒక తాడుగాని టేపుగాని తీసుకుని కరచిన ప్రదేశం నుంచి 5 సెంటీమీటర్ల పైన ఒక వేలు దూరేవిధంగా ఆతాడును కట్టాలి. నోటి ద్వారా ఏమి తాగించకూడదు. నడవనీయకూడదు. పసర్లు తాగించకూడదు. మంత్రాలు వేయడం, కంట్లో కలింగం పెట్టడం చేయకూడదు. హాస్పటల్‌కు తీసుకువెళితే పాము కాటుకు విరుగుడు ఇంజక్షన్ చేస్తారు.

**ప్రశ్న : ఫిట్స్ వస్తే ప్రథమ చికిత్స ఎలాచేయాలి.?**

**డాక్టర్ :** ఫిట్స్ వస్తే తాళాలు పెట్టడం, చాలా ప్రమాదకరం. మనిషిని ముందు సేఫ్ ప్లేస్‌లో పడుకోపెట్టాలి. తలను ఎడమ పక్కకు తిప్పి ఉండాలి. లేకపోతే వాంతి అయితే ఊపిరితిత్తులలోకి వెళ్లే అవకాశం ఉంది. నోటి ద్వారా ఏమి ఇవ్వకూడదు. నోట్ల గుడ్డ పెడితే నాలుక కోరుక్కోకుండా ఉంటారు. చేతులు కాళ్లు గట్టిగా పట్టుకోకూడదు. వీలైనంత త్వరగా హాస్పటల్‌కు తీసుకువెళ్లాలి.

**ప్రశ్న : ఛాతీ నొప్పి వచ్చినపుడు ఏమిచేయాలి..?**

**డాక్టర్ :** ఛాతి నొప్పిని గ్యాస్ నొప్పిగా పరిగణించి చాలా మంది నిర్లక్ష్యం చేస్తుంటారు. అది గుండె నొప్పి అయి ఉండవచ్చు. చెమటలు పట్టడం, గాలి పీల్చడం కష్టంగా ఉండటం, ఛాతీలో నొప్పి లేక బరువుగా ఉండటం, చెయ్యిలాగడం, వాంతి అవ్వడం, ఈ లక్షణాలు కనుక ఉంటే వెంటనే ఇసిజి. తీయించుకుని డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది.

**ప్రశ్న : కుక్క కరచినపుడు ప్రమథ చికిత్స ఎలాచేయాలి..?**

**డాక్టర్ :** కుక్క కరచిన వెంటనే పుండు కడగడం చాలా ముఖ్యం. కరచిన లేక గీరినా గాయం ద్వారానే రాబిస్ వైరస్ శరీరంలోకి ప్రవేశిస్తుంది. కాబట్టి అక్కడ నుంచి కుక్కకు సంబంధించిన లాలాజలం తాలుకా అంతా పోయేలా శుభ్రంగా కడుక్కోవడం ముఖ్యం. కరచిన వెంటనే లేక ఎప్పుడు గుర్తిస్తే అపుడు గాయాన్ని కనీసం 10 లేక 15 నిముషాలు పాటు దారగా పడుతున్న స్వచ్ఛమైన నీటితో సబ్బుతో కడగాలి. గాయాన్ని నేరుగా మన చేతులతో డెటాల్, శావలాన్, వంటి యాంటి సెప్టిక్ లోషన్‌లు రాసి వదిలివేయాలి. ధనుర్వాతం రాకుండా టిటి ఇంజక్షన్ కుక్క కాటు యాంటి రాబిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలి.

**ప్రశ్న : బి.పి. ఉంటే ఎటువంటిజాగ్రత్తలు తీసుకోవాలి.?**

**డాక్టర్ :** బిపి ఎక్కువగా ఉండే గుండెకు నష్టం జరుగుతుంది. హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి. మెదడుపై ప్రభావం చూపి పక్షవాతం రావచ్చు. మూత్రపిండాలు విఫలమయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. కంటిచూపు దెబ్బతింటుంది. మానసిక ఒత్తిడిని తగ్గించుకుని కొవ్వు పదార్థాలు తినకుండా ఉండాలి. బిపి టాబ్లెట్ అవసమైనపుడు వాడుకోవాలి. నిర్లక్ష్యం చేస్తు ప్రాణానికే హానికరం.

**ప్రశ్న : లో షుగర్ (హై పోగ్లసీమియా ) లక్షణాలు ఎలా ఉంటాయి.?**

**డాక్టర్ :** తల తిరగడం, చెమట పట్టడం, ఆకలి, గుండె వేగంగా కొట్టుకోవడం, కళ్లు మసక లేదా రెండుగా కనపడటం, తలనొప్పి, ఒనుకుడు, మనస్సు వింతగా మారడం ఈపై లక్షణాలు కనిపిస్తే మూడు చెంచాలు చక్కెర లేదా స్వీటు చాక్లెట్‌ను గానీ తీసుకోవాలి. 10 నిమిషాలైనా తగ్గకపోతే డాక్టర్‌ను సంప్రదించాలి.

**ప్రశ్న : పాయిజన్ తీసుకున్నపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..?**

**డాక్టర్ :** ఆవేశంలో పురుగు, ఎలుకల మందులు, స్లీపింగ్ పిల్స్ ఇతరత్రా ట్యాబ్లెట్స్ వేసుకున్నపుడు నీళ్లు తాగించి వాంతి చేయించవచ్చు. అది కాకుండా పెట్రోలు, డీజిల్, కిరోసిన్ లేదా యాసిడ్ ఇలాంటివి తాగినపుడు వాంతి చేయించకుండా డాక్టర్‌ను సంప్రదించాలి.

**ప్రశ్న : ఎమర్జెన్సీ మెడికల్ ఐడెంటీ కార్డు ఉండాలి.!**

**డాక్టర్ :** ఎమర్జెన్సీ మెడికల్ ఐడెంటిటీ కార్డు మనజేబులో ఉంటే ఏదైనా ప్రమాదం జరిగినపుడు ఉపయోగ పడుతుంది. అందులో మన పేరు మయసు అడ్రసు, బ్లడ్ గ్రూపు, ఇంటి ఫోన్ నెంబర్, మన ఫ్యామిలీ డాక్టర్ పేరు, మనకు బిపి షుగర్ ఉన్నాయా లేదా అని ఉండేలా చూసుకోవాలి. ప్రతి ఇంటిలోనూ, ఆఫీసులోనూ ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉంచుకోవడం మంచిది.

# RK Nursing Home



Dr.Abdul Raheman Memorial Hospital, Parigi Road, Hindupur

- అదునాతన వైద్యసేవలు
- క్లీనికల్ ల్యాబోరేటరి
- మెడికల్ స్టోర్
- విష్ణాతులైన గైనకాలజిస్ట్ పర్యవేక్షణలో స్త్రీ సమస్యలకు ఆధునిక చికిత్స అందుబాటులో కలదు
- కలర్ ఆల్ట్రా సౌండ్ స్కానింగ్
- అన్ని సౌకర్యాలతో కూడిన ఆపరేషన్ ది యేటర్
- ప్రత్యేక గదులు

డాక్టర్ అమీనా సుల్తానా,
M.B.B.S., F.C.G.P.,
ఫ్యామిలీ ఫిజీషియన్ .,
కెఎంఎసీ నెం.85386

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు

కనిపించని ఆ దేవుడు ఊపిరి పోస్తాడు.. కనిపించే ఈ దేవుడు మనకి పునర్జన్మని ప్రసాదిస్తాడు.. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా

వైద్యులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు

శ్రావణ్ కుమార్
బొమ్మనహల్ పీహెచ్సీ డాక్టర్

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు

తాడిమర్రి మండల ప్రభుత్వ ఆసుపత్రి

నిత్యం ప్రజలకు వైద్యం ద్వారా సేవలందిస్తూ... అందరికీ ఆరోగ్యం అందిస్తున్న డాక్టర్లకు, వైద్యసిబ్బందికి, ప్రజలకు డాక్టర్ డే శుభాకాంక్షలతో...

డా॥ గోవర్ధన్ నాయుడు

డా॥ హరిత

# వాసుకి సంతాన సాఫల్య కేంద్రం

VASUKI IVF & FERTILITY CENTER
Parenthood Made Possible

సంతానం లేని దంపతులకు శుభవార్త!
పిల్లల్లేని దంపతులు చింతించాల్సిన పనిలేదు!
సంతాన సాఫల్య వైద్య విధానంలో వచ్చిన ఆధునిక పరికరాలతో

ఫర్టిలిటీ సెంటర్

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

- వివాహమైన సంవత్సర కాలం వరకు సంతానం లేని వారికి నిర్ధారణ-చికిత్స,
- దీర్ఘకాలంగా సంతానం పొందనివారికి నిర్ధారణ-చికిత్స
- తరచుగా గర్భస్రావం అయ్యేవారికి నిర్ధారణ-చికిత్స
- పురుషులలో వీర్య కణాల లోపం ఉన్నవారికి నిర్ధారణ-చికిత్స
- ట్యూబ్స్ మూసుకుపోయినవారికి నిర్ధారణ-చికిత్స
- కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకొని మరల గర్భం కొరకు పయత్నించువారికి నిర్ధారణ-చికిత్స
- స్త్రీలలో గర్భాశయం, అండాశయం, అండవాహికలలో లోపాల నిర్ధారణ-చికిత్స
- పురుషుల్లో సంతానప్రాప్తి లోపాలు, వివిధ సమస్యల నిర్ధారణ-చికిత్స

IUI IVF ICSI LAPAROSCOPY HYSTEROSCOPY

డా. నందిత అట్లూరు
MBBS, DGO-FRM-FAMS
Infertility Specialist, Laparoscopic Surgeon
Diploma in Advanced Reproductive Medicine(Germany)

+911 70963 84296, 08556-357585 |
info.vasukifertility@gmail.com
1st Floor, D.No. 4-5-680/6-14F, Chaithanya Ngar HINDUPUR - 515 201.

# DR.SAMATHA'S CLINIC
## GENERAL & GASTRO CARE

ఇప్పుడు మన "హిందూపురం" లో సూపర్ స్పెషాలిటీ గ్యాస్ట్రోఎంటరాలజీ

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

దీర్ఘకాలిక గ్యాస్ట్రిక్ సమస్యలకు చికిత్స పొందండి..! కడుపులో క్యాన్సర్ వంటి సమస్యలను నివారించండి..!

మా ప్రత్యేకతలు:

- కడుపులో మంట
- కడుపులో గ్యాస్
- ఛాతిలో మంట
- అజీర్తి కడుపు ఉబ్బరం
- పుల్లటి తేన్పులు
- ఆకలి మందగించడం
- ఆకలి మందగించడం
- ఆహారం మింగడానికి ఇబ్బంది
- మలబద్ధకం
- పేగు పూత
- కామెర్లు

లివర్, పాంక్రియాస్, గాల్ బ్లాడర్ & కిడ్ని సమస్యల కొరకు సంప్రదించండి.

8185061993

Dr.S.SAMATHA REDDY,
MBBS., (KIMS), MCIM.,
Consultant Internal Medicine,
FICC, Cardiology, FIGE, Gastroenterology

Beside SBI Bank, D.B.Colony, Main Road, HINDUPUR

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు

వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఒక మహోత్కృష్ట ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులకు "డాక్టర్స్ డే శుభాకాంక్షలు"

మీ శ్రేయోభిలాషి
గుంతకల్లు

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు

DIABETES RISK PROFILER TESTS AND INTERPRETS:

- Central Arterial Blood Pressure
- Endothelial Function
- Peripheral Arterial Disease
- Overall Arterial Health
- Augmentation Index
- Peripheral Nervius System
- Carotid Femoral PWV of PW
- Stmpathetic Nervous Ststem
- Parasympathetic Nervous Ststem
- Lungs Funtion

శుశృత్ డయాగ్నోస్టిక్స్-నానెప్ప నగర్, హిందూపురం.

నారాయణాంబ క్లీనిక్-వక్కల బజార్, హిందూపురం.

Dr.D.R.Sai Swaroop
AMC.No.78844, M.B.B.S., D.F.M., (RCGP-UK), P.D.D.M.,
Family Physician & Diabetologist

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు

# NARAYANA HRUDHAYAM
## CARDIAC CARDIAC & DIABETIC CARE CLINIC

Lane Beside Honda Show Room, RPGT/RTC Colony, HINDUPUR, Cell: 9652031203.

Dr. G.L.Narasimha Reddy
Noninterventional Cardiologist
MBBS, PGDCC (Cardiology)
PGDHSc sc in Diabetology
CCEBDM (Diabetology)
Certificate course in (Heart Attack) from American College of Cardiology Certificate ourse in Hypertension From American College of Cardiology

- హార్ట్‌ఎటాక్, గుండె సంబంధిత అన్ని వ్యాధులు.
- బిపి, మధుమేహం, కొలస్ట్రాల్ సంబంధిత వ్యాధులు చూడబడును.
- అన్ని రకముల నరాలకు సంబంధించిన వ్యాధులు చూడబడును.
- ఎమెర్జెన్సీ కేసులు అన్ని వేళల చూడబడును.

# ఆబిద్ స్కాన్ సెంటర్

ఆరెంట్ గ్రాండ్ హోటల్ ఎదురుగా, 60 అడుగుల రోడ్డు, గుంతకల్లు.

కడుపునొప్పి స్కాన్, గర్భిణీ స్కాన్, గొంతు స్కాన్, వరబీజం స్కాన్, వ్యారికోస్ వేన్స్ స్కాన్ మరియు అన్ని రకముల స్కానింగ్ చేయబడును.

సమయం : ఉ॥ 9 గం॥ నుండి రాత్రి 8.30 గం॥ల వరకు

Ph : 9121825986

డా॥అర్షద్ పర్వేజ్
M.D. RADIO DIAGNOSIS
APMC/ FMR/81700

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

# PRASANTHI MULTI SPECIALITY HOSPITALS

Behind Hond Show Room, Hindupuram-515201, Anantapur Dist (A.P.)
24 Hours Emergency Services, Ph: 08556-223230.

**మా ప్రత్యేకతలు:** ల్యాప్రోస్కోపిక్ మరియు ఎండోస్కోపి చేయబడును, గ్యాస్ట్రో ఎంటరాలజీ: గ్యాస్ట్రబుల్, తేపులు, వాంతులు, కడుపులో గడ్డలు, కడుపునొప్పి, ప్రేగు, లివర్, ఆల్కహాల్, ఫాంక్రియాజ్ సంబంధితత వ్యాధులు, మలబద్ధకము, విరేచనాలు.

**జనరల్ సర్జరీ:** జ్వరము, థైరాయిడ్, రొమ్ముగడ్డలు, డయాబెటిక్ ఫట్ (ఫూట్), అల్సర్, హెర్నియా, హైడ్రోసిల్, ఫిజర్స్, ఫిస్టులా, మొలలు వారికోస్ వేన్స్ సున్తీ ఆపరేషన్, కాలిన గాయాలు, కేన్సర్‌గడ్డలు మరియు అన్నిరకాల గడ్డలకు చికిత్స చేయబడును. గాయాలకు కుట్లు లేకుండా గమ్ముద్వారా అతికించడం.

**ల్యాప్రోస్కోపిక్ ద్వారా:** (కుట్లు పడకుండా) డయాగ్నస్టిక్ ల్యాప్రోస్కోపిక్, అపెండిక్టమి, కొలెక్టమీ, (24 గంటల ఆపరేషన్, పిత్తాశయంలోరాళ్లు తీయడం, ఫ్యామిలీ ప్లానింగ్) హెర్నియా, హిస్టరెక్టమీ మొదలగు శస్త్రచికిత్స సేవలు లభించును. సాధారణ కాన్పులు సిజేరియన్, హిస్టరెక్టమీ, అల్ట్రాసౌండ్ స్కానింగ్ ప్రేగులో గర్భం నిలవడం ఆపరేషను, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ, ఓవరియాన్, పెయిన్‌లెస్ లేబర్.

Dr. M.Chandana Deepthi
M.B.B.S., DGO, DNB
SVMC (Tirupathi)
Ex. Resident (Baptist-Bangalore)

Dr.Sowdin Reddy
M.B.B.S., M.S., Surgeon
Surgical Gastro (Fellowship)
SVIMS, Tirupathi.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో..

# హ్యాపీ షైన్ చిన్న పిల్లల ఆసుపత్రి

వాసవి ధర్మశాల రోడ్డు, హిందూపురం

పురిటి పిల్లల మరియు చిన్నపిల్లల ఎమెర్జెన్సీ కేర్ సెంటర్
చిన్న పిల్లల అలర్జీ, ఆస్థమా సెంటర్

అవాంతరాలను లెక్కచేయక ఆత్మవిశ్వాసమే ఆయుధంగా ప్రజారోగ్యాన్ని సంరక్షిసున్న డాక్టర్ మిత్రులకు 'డాక్టర్స్ డే' శుభాకాంక్షలతో...

డా॥ సుప్రవీణ్ మాకం
ఎం.బి.బిఎస్, డి.సి.హెచ్.,
చిన్నపిల్లల, మరియు పురిటి పిల్లల వైద్యనిపుణులు

డా॥హరీష్‌రెడ్డి
ఎం.బి.బి.ఎస్.,డి.ఎన్.బి., పిఎఇడి
చిన్నపిల్లల, మరియు పురిటి పిల్లల వైద్యనిపుణులు

డా॥ఎన్.రష్మి
ఎం.బి.బి.ఎస్.,ఎమ్.ఎస్.
చిన్నపిల్లల, మరియు పురిటి పిల్లల మరియు శస్త్ర చికిత్స వైద్యనిపుణులు

## డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

- గర్భిణి స్త్రీలకు చికిత్స
- స్త్రీలకు సంతానలేమి
- సిజేరియన్
- తెల్లబట్ట
- ఋతుక్రమం సమస్యలు
- కడుపునొప్పి
- గర్భసంచి గడ్డలు
- క్యాన్సర్లు
- అండాశయ్యగడ్డలు
- క్యాన్సర్లు
- రక్తహీనత
- పిల్లలు కాకుండ ఆపరేషన్లు (కుటుంబ నియంత్రణ)

స్త్రీలకు సంబంధించిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును

Dr. Kathi Kalyan Chakravarthi, MBBS
Civil Assistant Surgeon,
Kottalapalli Village,
Vidapanakallu Mandal

Dr. T.Sujatha, MBBS
DGO (Osmania)
Consultant GYNAEGOLOGIST

# శ్రీ వేద హాస్పిటల్

60 FEET ROAD, GUNTAKAL